# ది క్రైమ్ న్యూస్

Crime News

తెలుగు దినపత్రిక

ఆదివారం, సెప్టెంబర్ 29, 2024 | సంపుటి - 20 | సంచిక 08 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


# వేర్పాటువాదం.. రక్తపాతానికి చోటులేదు

బిజెపి పాలన కోరుకుంటున్న కాశ్మీర్‌లో ప్రజలు

మూడో విడత ప్రచారాంలో ప్రధాని మోడీ



జమ్మూ :

తొలి రెండు విడతల పోలింగ్ అనంతరం జమ్మూకశ్మీర్లో తొలిసారి పూర్తి మెజారిటీతో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయ మైందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. అక్టోబర్ 1న తుది విడత పోలింగ్ నేపథ్యంలో శనివారం నాడిక్కడ జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ పాల్గొన్నారు. ఉగ్రవాదం, అవినీతి అంశాలకు సంబంధించి కాంగ్రెస్, దాని భాగస్వామ్య పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్, మెహబూబా ముఫ్తీ సారథ్యంలోని పీడీపీపై విమర్శలు గుప్పించారు. మొదటి రెండు విడతల పోలింగ్ సరళితో బీజేపీ తొలిసారి జమ్మూకశ్మీర్‌లో పూర్తి మెజారిటీ సాధించడం ఖాయమైంది. 2లో

## యాదాద్రి విమానగోపురానికి బంగారు తాపడం

కమిటీని వేసి అనుమతులు ఇచ్చిన ప్రభుత్వం

భద్రచలం ఆయన విస్తరణకు భూసేకరణకు నిర్ణయం

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవస్థానాన్ని దేదీప్యమానంగా తీర్చిదిద్దేందుకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సారథ్యంలో జరిగిన సమావేశాల్లో పలు నిర్ణయాలు తీసుకున్నారు.



మిగతాది 2లో

## జవహర్‌నగర్ డంపింగ్‌యార్డ్ ఫుల్

మరిన్ని యార్డుల కోసం జిహెచ్ఎంసి అన్వేషణ

నగరం చుట్టుపక్కల పలు భూముల గుర్తింపు

హైదరాబాద్ : హైదరాబాద్ ప్రజలు ఊడ్చి పడేసిన చెత్తతో జవహర్ నగర్ డంపింగ్ యార్డు నిండిపోయింది. ఇప్పటికే కిలోమీర్ల పరిధిలో కంపు కొడుతోంది. ఈ క్రమంలో మరిన్ని డంపింగ్ యార్డుల అవసరం ఏర్పడింది. దీంతో మహానగరం చుట్టూ 2లో



# న్యాయవ్యవస్థలోనూ కృత్రిమమేధ అమలు

## నల్సార్ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముర్ము

పేదలకు న్యాయం దక్కేలా చూడండి

నల్సార్ విద్యార్థులకు డిగ్రీలు, బంగారు పతకాలు ప్రదానం



హైదరాబాద్ :

నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 21వ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పీహెచ్‌డీ, ఎల్ఎల్ఎంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారు పతకాలు అందించారు. రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము, స్నాతకోత్సవ ప్రసంగంలో చట్టంలోని వివిధ రంగాలలో నల్సార్ కృషిని ప్రశంసించారు. ప్రధానంగా నల్సార్ జంతు సంరక్షణ చటాల గురించి చేస్తున్న కృషిని ప్రస్తావించారు. ఒరిస్సా ప్రభుత్వంలో తాము మత్స్యశాఖ, జంతు వనరుల అభివృద్ధి మంత్రిగా ఆమె గతంలో పనిచేసిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ, జంతువుల రక్షణ, సంక్షేమం గురించి ప్రజలను చైతన్యం చేయడంలో ఈ జంతు సంరక్షణ చట్టాల అవగహన అత్యవసరం అని అన్నారు. భారతదేశంలోని ప్రాచీన భారత పరిపాలన, న్యాయ సంప్రదాయాలను గురించి మాట్లాడారు. కౌటిల్యుని అర్థశాస్త్రములో, ప్రాచీన భారత్ దేశంలో చట్టపరమైన పరిపాలనా వివరణ ఉన్నది అని తెలిపారు . దక్కన్ ప్రాంతంలో రచించబడిన అపస్తంభ ధర్మసూత్రాలను ఆమె ప్రస్తావించింది. దేశం ఉన్నత న్యాయ సంప్రదాయాన్ని పట్ట భద్రులు గుర్తుఉంచుకోవాలని ఆమె ఉద్బోధించారు .మహాత్మా గాంధీ ,డా. బి.ఆర్ అంబేద్కర్ లనుప్రస్తావిస్తూ,కరుణ 2లో

ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం సాంకేతికంగా ఎన్నో మార్పులు వస్తున్నాయని, న్యాయ వ్యవస్థ కూడా కృత్రిమమేధను మరింత ఉపయోగించుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము అన్నారు. కృత్రిమ మేధ పేదలకు అందుబాటులోకి రావాలని, వారికి అండగా నిలవాలని ఆకాంక్షించారు. ధనికులతో పోలిస్తే పేదలు న్యాయం పొందలేక పోతున్నారని.. మెరుగైన సమాజం కోసం ఈ విధానంలో మార్పు రావాలని రాష్ట్రపతి అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ న్యాయబద్ధంగా సత్యాగ్రహ దీక్ష చేసి ఆదర్శంగా నిలిచారని ముర్ము అన్నారు. నిబద్ధత, పారదర్శకంగా పనిచేస్తే న్యాయవాద వృత్తిలో ఎంతో ఎత్తుకు ఎదగొచ్చని తెలిపారు.

## వక్రబుద్ధిని వీడని పాక్ ప్రధాని



ఐక్యరాజ్య సమితిలో కాశ్మీర్ ప్రస్తావన

370 ఆర్టికల్‌పైనా ప్రేలాపనలు

గట్టిగా తిప్పికొట్టిన భారత్ ప్రతినిధి భవిక మంగళానందన్

న్యూఢిల్లీ : భారత్ చేతిలో ఎన్నిసార్లు భంగపడినా.. దాయాది దేశం పాకిస్థాన్ మాత్రం తన వక్రబుద్ధిని మార్చుకోవడం లేదు. ఐక్యరాజ్య సమితివేదికగా భారత్‌పై పాకిస్థాన్ మరోసారి అక్కసు వెళ్లగక్కగా.. 2లో

## అన్ని సేవలు కలిపి డిజిటల్ కార్డులు


రేషన్ కార్డు వివరాల ఆధారంగా రూపకల్పన

మహిళల పేరుతో జారీకి సిఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్ : ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డుల స్థానంలో అన్ని సేవలనూ కలిపి ఒకే ఫ్యామిలీ డిజిటల్ కార్డు కిందకు తీసుకురావాలని ప్రభు త్వం నిర్ణయించింది. దీనిపై సిఎం రేవంత్ సమీక్షించి పథకాన్ని ముందుకు తీసుకుని వెళ్లాలని సూచిచారు. ఈ క్రమంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ, విధి విధానాలపై సీఎం రేవంత్ రెడ్డి శనివారం సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. మిగతా 2లో







ది క్రైమ్ న్యూస్

19 Sep 2024 - Page 3

మాట ఇచ్చావు యాదిలో ఉన్నామా...అన్నా

- అసెంబ్లీ ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

# ది క్రైమ్ న్యూస్ వార్త కథనానికి స్పందన

## - కదిలిన రెవెన్యూ యంత్రాంగం

- ప్రభుత్వం హైడ్రా రూపంలో అక్రమాలపై కొరడా
- అదికారులు తూ.. తూ మంత్రంగా సర్వేలు ?
- చట్టపరంగా అక్రమాదారులపై చర్యలు శూన్యం

మిగతాది 2లో

ధర్మారం, సెప్టెంబర్ 28 (ది క్రైమ్ న్యూస్) :

మాట ఇచ్చావు యాదిలో ఉన్నామా...అన్నా ది క్రైమ్ న్యూస్ వార్త కథనానికి కదిలిన రెవెన్యూ యంత్రాంగం ధర్మారం మండలంలోని కిలవనపర్తి గ్రామంలో భూ సర్వే నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశాల మేరకు ధర్మారం మండలంలోని కిలవనపర్తి గ్రామంలో తాసిల్దార్ ఎం.డి అరిఫ్ ఉద్దీన్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ప్రభుత్వ భూములపై సర్వే నిర్వహించినట్టు తెలిపారు. మండలంలో జరుగుతున్న ప్రభుత్వ భూ అక్రమాలపై గత కొన్ని సంవత్సరాలుగా భూమిలేని నిరుపేద రైతులు అలుపెరుగని రాస్తారోకోలు ధర్నాలు చేశారు

## కల్తీ నెయ్యిపై విచారణ

తిరుపతి చేరుకున్న సిట్ బృందం



2లో

తిరుపతి : తిరుమల లడ్డూ ప్రసాదానికి వినియోగించే నెయ్యి కల్తీ విచారణ కోసం ఏర్పడిన ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ తిరుపతికి చేరుకుంది.

## కాంగ్రెస్ కొరివితో తల గోక్కుంటోంది

హైడ్రా కూల్చివేతల్లో అంతా హిందూ బాధితులే

కేంద్రమంత్రి బండి సంజ్ సంచలన వ్యాఖ్యలు



2లో

తాజాగా హైడ్రా కూల్చివేతలపై కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. హైడ్రా తీరుపై కేంద్ర మంత్రి స్వయంగా పాట పాడి వినిపించారు.

## హైడ్రా అంటే భద్రత.. భరోసా

హైడ్రాను బూచిగా చూపి తప్పుడు ప్రచారం

ప్రభుత్వ స్థలాలు, చెరువులు రక్షించుకోవాల్సిందే

హైడ్రాలాంటి వ్యవస్థ దేశంలో ఎక్కడా లేదు

కబ్జాల వెనక ఎందరో పెద్దలు ఉన్నారు

హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ



ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించే బాధ్యత హైడ్రాకు ఉందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి ఇళ్లు, విల్లాలు కట్టుకునే హక్కు ఎవరికీ లేదన్నారు. పరిశుభ్రమైన వాతావారణం ఉండాలంటే చెరువులను రక్షించుకోవాల్సి ఉందన్నారు. ఎండి దానకిశోర్‌తో కలసి శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు.

హైదరాబాద్ :

కొన్ని కట్టడాలు కూల్చితే హైడ్రా బాగా పనిచేస్తోందని కితాబు ఇచ్చారు. ఇప్పుడేమో సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అక్రమకట్టడాలను మాత్రమే కూల్చివేశాం. అమీన్ పూర్‌లో ప్రభుత్వ భూములు పెద్ద ఎత్తున అన్యాక్రాంతం అయ్యాయి. అమీన్‌పూర్‌లో ఒక ఆసుపత్రిపై అధికారులు గతంలో చర్యలు తీసుకున్నా మళ్లీ నిర్మించారు. ఆ ఆసుపత్రిని కూల్చిన సమయంలో అందులో రోగులెవరూ లేరు. వీడియోకూడా రికార్డు చేశాం. ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేశాం.. దాని పక్కన ఉన్న గుడిసెలను కూల్చలేదు. ప్రజలు నివసిస్తున్న భవనాలను ఎక్కడా కూల్చలేదని వివరించారు. 2లో

# సిఎం సహాయనిధికి రిలయన్స్ 20కోట్ల విరాళం

అక్కడ సీఎంను కలిసి ఆయనకు రూ.20 కోట్ల చెక్కును అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు పలు ప్రాంతాల్లో వరద సంభవించిన విషయం తెలిసిందే. ముఖ్యంగా ఖమ్మం జిల్లా పూర్తిగా నీట మునిగింది. అనేక మంది ఇళ్లను కోల్పోయారు. ఈ నేపథ్యంలో వరద బాధితులను ఆదుకునేందుకు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు, వ్యాపారవేత్తలు ముందుకు వస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ సీఎం రిలీఫ్ ఫండ్‌కు చిరంజీవి, బాలకృష్ణ, ఎన్టీఆర్, మహేశ్ బాబు, సాయిధరమ్‌తేజ్, విశ్వక్‌సేన్ సహా పలువురు విరాళాలు అందించారు.

# మంత్రి పొంగులేటి నివాసాలపై ఈడీ దాడులు

ఢిల్లీ జోనల్ అధికారులు తనిఖీలు చేపట్టారని తెలిసింది. నారాయణ పేట-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును రాఘవ కన్ స్ట్రక్షన్ కంపెనీ దక్కించుకుంది. దీనికి సంబంధం లేదని తెలుస్తోంది. గత ఎన్నికలకు ముందు కూడా పొంగులేటి ఇళ్లు, కార్యాలయాలపై దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఇప్పుడు జరుగుతున్న రైడ్స్ దానికి కొనసాగింపు అని తెలుస్తోంది. పొంగులేటి శ్రీనివాస రెడ్డి కుమారుడు హర్ష రెడ్డి చిన్న వయస్సులోనే బిలియనీర్‌గా మారారు. రాఘవ కన్ స్ట్రక్షన్స్ వ్యవహారాలను ఆయనే పర్యవేక్షిస్తున్నారు. హర్ష రెడ్డి పేరుతో రూ.1300 కోట్ల ఆస్తులు ఉన్నాయి. ఇది చర్చానీయాంశం అవుతుంది. ఆ క్రమంలో వరసగా ఈడీ రైడ్స్ జరగడం చర్చకు దారితీస్తోంది.

# ఎనుముల కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా నంగునూరులో రైతులు నిర్వహించిన ధర్నాలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు రైతులు ఏ విధంగా ఉండే.. కాంగ్రెస్ పాలనలో రైతుల పరిస్థితి ఎలా ఉంది అనేది అందరికీ అర్థమైందన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి కాకముందు రైతుల పరిస్థితి ఎలా ఉండే. రైతులకు ఎరువు బస్తా కావాలంటే పొద్దున ఐదు గంటలకు చెప్పులు లైన్లో పెడితే ఒక్క ఎరువు బస్తా దొరికేది. రైతులను ఎరువు బస్తాల కోసం లైన్ల నిలబెట్టింది కాంగ్రెస్. కానీ కేసీఆర్ ప్రతి ఊరికి ఎరువులను లారీల్లో పంపి రైతులకు అందించారు. కేసీఆర్ రాకముందు కాలిపోయే మోటర్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు. కేసీఆర్ వచ్చినంక 24 గంటల కరెంటు ఇచ్చిండు. ట్రాన్స్‌ఫార్మర్లు కాలకుండా కడుపునిండా రైతులకు కరెంటు ఇచ్చిండు. కాంగ్రెస్ పాలనలో దొంగ రాత్రి కరెంట్ వచ్చేది. కేసీఆర్ 24 గంటలు కరెంట్ అందించాడు. మళ్ళీ కాంగ్రెస్ పాలనలో కాలిపోయే మోటర్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు. కాంగ్రెస్ ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి ఏదో మీటింగ్‌లో అంటున్నారు కేసీఆర్ ఉన్నప్పుడు 24 గంటలు కరెంటు ఎట్లా వచ్చింది ఇప్పుడు ఎందుకు వస్తలేదని కరెంట్ అధికారులను ఆమె అడిగారని హరీశ్‌రావు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమైంది? కరోనా లేదు అయినా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు ఇవ్వడం లేదని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేసీఆర్ ఉండగా నాట్లు పడే వరకు రైతుల ఫోన్లలో టింగు టింగ్ అని రైతుబంధు పడేది. ఇప్పుడు నాట్లు అయి, కలుపై, పంటకు మందు కొట్టుడు కూడా అయిపోయింది. పంట కోతకు ఉన్నా, దసరా పండుగ దగ్గరకు వస్తున్నా ఇంకా రైతుబంధు పడలేదు. మాటలు మాత్రం కోటలు దాటుతాయి. అన్ని వంకర మాటలే కానీ రైతులకు మాత్రం రైతుబంధు వేస్తలేడు రేవంత్ రెడ్డి. రైతుబంధుకు కేసీఆర్ ఉండంగా ఎకరానికి రూ.4,000 ఇచ్చిండు. మళ్లీ గెలిస్తే రూ.5,000 ఇస్తానని ఇచ్చిండు. మళ్లీ గెలిస్తే రూ. 8,000 చేస్తా అన్నాడు గెలిస్తే చేస్తుండే. కాంగ్రెస్ గెలిచి రూ. 7,500 రైతుబంధు ఇస్తా అన్నారు. పోయిన యాసంగికి రూ. 5,000 ఇచ్చింద్రు. ఈ పంటకు మొత్తానికి ఎగబెట్టారని హరీశ్‌రావు మండిపడ్డారు. ల్గ÷తులను అప్పుల పాలు చేస్తున్నడు రేవంత్ రెడ్డి. పంట పెట్టుబడి కోసం రైతులు అప్పులు చేసే పరిస్థితి ఏర్పడింది. అబద్దాలు చెప్పి కుంటి సాకులు చెప్పి ఇప్పటిదాకా రైతులకు రైతుబంధు పైసలు ఇవ్వలేదు. రాష్ట్రంలో రైతులను ఆగం చేయడం కాదా? కేసీఆర్ ఒక్కసారి కాదు 11 సార్లు రైతుబంధు ఇచ్చిండు. ఊరు ఊరుకి కొనుగోలు కేంద్రాలు పెట్టి టైమ్‌కు వడ్లు కొనుడు అయినా, వడ్లను కొన్న పైసలు కూడా మూడు రోజులనే రైతులకు అందించిండు కేసీఆర్ అని హరీశ్‌రావు తెలిపారు. రేవంత్ రెడ్డి కాళేశ్వరం కూలిపోయింది అంటున్నాడు. వచ్చి రంగనాయక సాగర్, మల్లన్న సాగర్ చూడు రేవంత్ రెడ్డి. కాళేశ్వరం కూలిపోతే నీళ్లు ఎట్లా వచ్చినాయో చూడు మరి. రేవంత్ రెడ్డికి కూలగొట్టుడు తప్ప కట్టుడు తెలవదు. కాళేశ్వరంలో 100 భాగాలు ఉంటాయి. ఒక్క భాగంలో 160 పిల్లర్లలో రెండు పిల్లర్లకి చిన్న పగుళ్లు వచ్చినాయి దానికి కాళేశ్వరం మొత్తం కూలిపోయిందని అబద్ధ ప్రచారం చేస్తున్నాడు. ఎన్నడైనా ఏదైనా కట్టిన ముఖం అయితే రేవంత్ రెడ్డికి తెలిసేది. కాళేశ్వరంలో మూడు బ్యారేజీలు, 19 పంప్ హౌస్‌లు, 18 రిజర్వాయర్లు, సొరంగాలు, కాలువలు, పైపులైన్లు. ఇండ్ల రెండు పిల్లర్లకు మాత్రమే పగుళ్లు వచ్చాయని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

# పేదల కన్నీళ్లతో ఆడుకుంటే పతనం తప్పదు

ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. మాజీ ఆర్థిక మంత్రిగా చెబుతున్నాను... రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయింది. అప్పుల ఊబిలో రాష్ట్రం కురుకుపోయిందని అన్నారు. పేదల కన్నీళ్లతో ఆడుకుంటే రేవంత్ ప్రభుత్వానికి పతనం తప్పదని ఎంపీ ఈటల రాజేందర్ వార్నింగ్ ఇచ్చారు. హైడ్రాను నియమించిన రోజే ఇది డ్రామా అని చెప్పానని అన్నారు. హైడ్రా అధికారులు చెబుతున్న లెక్కల ప్రకారం చెరువులు, కుంటలు చుట్టూ ఉంది.. ప్రభుత్వ భూమి కాదని స్పష్టం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న పేదల ఇళ్లను కూల్చవద్దని ఎంపీ ఈటల రాజేందర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. చైతన్యపురి డివిజన్ న్యూ మారుతి నగర్ మూసీ పరిసర ప్రాంతాల్లో ఈటల రాజేందర్ శుక్రవారం పర్యటించి బాధితులకు అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ... పేదలపై కనికరం లేకుండా రేవంత్ ప్రభుత్వ చర్యలు ఉన్నాయని ధ్వజమెత్తారు. జొన్నల బండ వద్ద మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చారని వాటిని కూడా కూల్చేందుకు రేవంత్ ప్రభుత్వం పనులు చేస్తోందని ఈటల రాజేందర్ అన్నారు. మూసీని సుందరీకరణ చేస్తే తమకు ఇబ్బంది లేదు... కానీ ఎన్నడో భూమి కొన్న వారు ఇప్పటికీ ఈఎంఐలు కడుతున్నారని తెలిపారు. లక్షలు పెట్టి కొన్న ఇళ్లకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామనడ భావ్యంకాదని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఈ ప్రాంతాల్లోకి ఏనాడూ మూసీ నుంచి వరద నీరు రాలేదని తెలిపారు. హైడ్రా పేరుతో రేవంత్ ప్రభుత్వం బస్తీ ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోందని ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ మాటలు నమ్మినందుకు ప్రజలకు ప్రశాంతత లేకుండా చేస్తున్నారని ఎంపీ ఈటల రాజేందర్ మండిపడ్డారు. ఖబడ్దార్ రేవంత్.. ప్రజలను ఇబ్బంది పెట్టే పనులు మానుకోవాలని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వానికి ఈ అంశంపై నివేదిక ఇస్తామని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. చట్టాలు, జడ్జీల మీద నమ్మకం లేకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పని చేస్తున్నారని ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. తెలంగాణ రేవంత్ జాగిర్ కాదని... ప్రజలు ఓట్లు వేస్తే సీఎం అయ్యారన్న విషయం గుర్తుపెట్టుకుని మసలుకోవాలని ఈటల సూచించారు. ప్రజల మీద దౌర్జన్యం చేయడం సరికాదని అన్నారు. అవసరమైతే లక్షలాది మందితో రేవంత్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని వార్నింగ్ ఇచ్చారు. హైడ్రా విషయంలో హైకోర్టుకు వెళ్తామని.. తాము చూస్తూ కూర్చోమని ఎంపీ ఈటల రాజేందర్ హెచ్చరించారు. బాధితులకు న్యాయం జరిగేలా రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకోవాలని కోరారు.

# శరవేగంగా ఆపరేషన్ మూసీ

ఆశ్రంనగర్, గోల్కొండ, ఇబ్రహీంబాగ్, కిషన్‌బాగ్, శంకర్‌నగర్, మూసారాంబాగ్, చాదర్‌ఘాట్, చైతన్యపురి, తదితర ప్రాంతాల్లో రెవెన్యూ అధికారులు ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ మేరకు నిర్వాసితుల నుంచి ఆధార్‌కార్డు, కరెంట్ బిల్లు, నల్లా బిల్లులను సేకరించారు. ఇదే సమయంలో ప్రతి ఇంటిగోడకు ఆర్‌బీ-ఎక్స్ అంటే రివర్‌బెడ్‌లో ఇల్లు ఉందని సూచిస్తూ ముద్రవేశారు. నిర్వాసితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయిస్తామని భరోసా కల్పించాలని సూచించింది. కాగా, గతంలో చేపట్టిన సర్వే ప్రకారం.. మూసీ పరివాహకం 55 కిలోమీటర్ల పరిధిలో దాదాపు 12,184పైగా అక్రమ కట్టడాలున్నట్లు రెవెన్యూ, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, పోలీసు, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగ అధికారులు తేల్చారు. నదీగర్భంలో 1,595 నిర్మాణాలను గుర్తించారు. ఇందులో 288 భారీ నిర్మాణాలు ఉన్నట్లు తేల్చారు. అలాగే నది సరిహద్దు నుంచి రెండు వైపులా 50 మీటర్ల వరకు ఉన్న నిర్మాణాలను బఫర్‌జోన్ కింద గుర్తించారు. ఇందులో మొత్తం 7,851 అక్రమ నిర్మాణాలు, 1,032 భారీ నిర్మాణాలున్నట్లు గుర్తించారు. ఇదిలా ఉండగా, ఎఫ్‌టీఎల్ పరిధిలో 3,004 అక్రమ కట్టడాలున్నట్లు తేల్చారు. నదీగర్భంలో ఇళ్లు కట్టుకున్న వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయిస్తున్న మాదిరిగానే.. బఫర్‌జోన్‌లోని ప్రభుత్వ స్థలంలో ఉన్న నిర్వాసితులకు కూడా రెండు పడకల ఇంటిని ఇవ్వనున్నారు. బఫర్‌జోన్‌లోని ప్రైవేట్ స్థలాల్లో చేపట్టిన భారీ నిర్మాణాలు, అపార్ట్‌మెంట్లు, ఇళ్లకు మాత్రం 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారంతోపాటు ఇంటి వ్యయాన్ని చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ప్రధానంగా చెరువుల బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలో కొనుగోలు చేసిన వారు హైరానా పడుతున్నారు. ఇదిలా ఉండగా, నదీ సరిహద్దు నుంచి రెండు వైపులా 50 మీటర్ల బఫర్‌జోన్‌లో ప్రభుత్వ, ప్రైవేట్ స్థలాల్లో ఇళ్లు, భారీ నిర్మాణాలు చేపట్టిన వారు ఆందోళనకు గురవుతున్నారు. ప్రధానంగా రూ. లక్షలు, కోట్లు వెచ్చించి అపార్ట్‌మెంట్లు కొనుగోలు చేసిన ఉద్యోగులు, ఇతరులు ఆందోళన చెందుతున్నారు. ఏ సమయంలో తమను ఇక్కడి నుంచి పంపిస్తారోనని టెన్షన్‌కు లోనవుతున్నారు. మూసీ ప్రక్షాళనలో భాగంగా గండిపేట మండలంలో అధికారుల బృందం సర్వే చేపట్టింది. తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బృందం సభ్యులు బైరాగిగూడ, హైదర్షాకోట్ ప్రాంతంలో ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లలో ఉన్న ఇళ్లను గుర్తించి వాటికి మార్కింగ్ చేశారు. అధికారులు నిర్వహిస్తున్న ఈ సర్వేకు పోలీస్ బందోబస్తును కూడా కల్పించారు.

# ఔటర్‌ను రూ.7,380 కోట్లకు అమ్ముకున్నారు

పాతబస్తీలో మెట్రోరైలు నిర్మాణాన్ని అడ్డుకున్నారని విమర్శించారు. 'మూసీ' నిర్వాసితులకు అన్యాయం చేస్తున్నారన్న ప్రతిపక్షం ఆరోపణలను మంత్రి ఖండించారు. మూసీ బఫర్ జోన్, ఎఫ్టీఎల్‌ను ఎక్కడ ముట్టుకోలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మూసీ ప్రజలకు 10వేల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మాజీ మంత్రి కేటీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రకటించారని గుర్తుచేశారు. శుక్రవారం సచివాలయం మీడియా పాయింట్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... అధికారంలో ఉంటే ఒకలా.. అధికారం కోల్పోతే మరోలా తాము మాట్లాడమని మంత్రి పొన్నం ప్రభాకర్ తేల్చిచెప్పారు. మూసీ రివర్ బెడ్ నివాసాల సర్వే జరుగుతుందని.. అక్రమ కట్టడాలు అయినా.. ఇళ్లను కోల్పోయిన వారికి పునరావాసం కల్పిస్తామని చెప్పారు. ఎన్నికలకు ముందు రింగ్ రోడ్డును రూ. 7వేల కోట్లకు అమ్ముకుంది గత బీఆర్ఎస్ పార్టీ కాదా! అని ప్రశ్నించారు. హైదరాబాద్‌కు బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కృష్ణా, గోదావరి నీళ్లు ఒక్క టీఎంసీ అయినా తెచ్చారా? అని మంత్రి పొన్నం ప్రభాకర్ నిలదీశారు. గత పదేళ్ల కేసీఆర్ పాలనలో చేసింది ఏంటి అంటే శూన్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను డిస్టర్బ్ చేయలేదని అన్నారు. గతంలో హైదరాబాద్‌లో భారీ వర్షాలు వస్తే రూ. 10వేలు బీఆర్ఎస్ కార్యకర్తలు పంచుకొని చేతులు దులుపుకున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ప్రజలపై మాజీ మంత్రి కేటీఆర్‌కు ప్రేమ ఉంటే నన్ను కలిసి మీ అభిప్రాయం పంచుకోండి. రాబోయే రోజుల్లో రూ. 5500 కోట్లతో మూసీకి గోదావరి నీరు తెచ్చే ఆలోచన చేస్తున్నాం. ఒళు ,, నాలుక దగ్గర పెట్టుకుని వాస్తవ విమర్శ చేయాలి..లేదంటే పర్యవసానం తప్పదు! బీజేపీ - బీఆర్ఎస్ పార్టీలు తాన అంటే తందాన అని అంటుఅన్నాయి. సోషల్ మీడియాలో వ్యక్తిగత విమర్శలు చేస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయి. హైదరాబాద్‌లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా బీజేపీ - బీఆర్ఎస్ పార్టీల నేతలు వ్యాఖ్యలు చేస్తున్నారు' అని మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మాది నిర్మాణం.. మీది విధ్వంసం

గోల్నాక, చాదర్‌ఘాట్, మూసారంబాగ్.. మూసి ఆక్రమణల కూల్చివేతలకు రంగం సిద్ధమైంది. ఈ క్రమంలో 1,350 మందికి హైడ్రా నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లో ఇళ్లను హైడ్రా మార్క్ చేసింది. అయితే హైడ్రా కూల్చివేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. హైడ్రా టార్గెగా మాజీ మంత్రి విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ విష ప్రచారాలు అబద్దాలు అనడానికి మరో సాక్ష్యం ఇదే అంటూ పేర్కొన్నారు. మేము నిర్మిస్తే - మీరు కూల్చేస్తున్నారు.. మాది నిర్మాణం - మీది విధ్వంసం.. లక్షల నిర్మాణాలు మావి - లక్షల కూల్చివేతలు మీవి. మూసి నది సాక్షిగా ఇదిగిదిగో మహానగరంలో కేసీఆర్ లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు. కాంగ్రెస్ విష ప్రచారాలు అబద్దాలు అనడానికి మరో సాక్ష్యం ఇదే. కట్టలేదన్నారు - ప్రజలను మభ్యపెట్టాం అన్నారు - మరి లక్ష ఇండ్లు రాత్రికి రాత్రికి ఎక్కడ నుంచి పుట్టుకొచ్చాయి చిట్టి.. మీ పాలనలో మీ అధికారులే మీ టేబుల్ ముందు పెట్టిన డబుల్ లెక్కలు చూసి మతిపోతుందా.. కేసీఆర్ నిజం, అయన హామీలు నిజం ఆయన మాట నిజం అని తెలిసి మింగుడుపడటం లేదా. మీ జూటా మాటలు, మీ కుట్రలకు, మీ దిమాక్ తక్కువ పనుల డ్యామేజ్ కంట్రోల్‌కు ఇవ్వాళా కేసీఆర్ నిర్మాణాలే దిక్కయ్యాయి. కేసీఆర్ లక్ష డబుల్ నిర్మాణాలు నిజం - కేటాయింపులు నిజం. మీ నాలుకలు తాటి మట్టాలు కాకుంటే ఇంకోసారి అబద్దాలు మాట్లాడకండి' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# వంటింట్లో నూనెల మంట

లీటర్ సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్ ఏకంగా 130 రూపాయలకు చేరింది. రిటైల్‌గా వెల్లుల్లి 450 కిలో అమ్ముతున్నారు. ఉల్లి 70పైనే అమ్ముతున్నారు. ఇలా ఒక్కటేమిటి..అన్ని నిత్యావసర ధరలు భారీగా పెరిగాయి. వీటికి తోడు నిత్యం వాడే నూనె ధరలు పెరగడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వ అధికారిక గణాంకాల ప్రకారం, ఈ నెల రోజుల్లో ఆవనూనె ధరలు 9.10 శాతం, పామాయిల్ ధరలు 14.16 శాతం పెరిగాయి. నెల రోజుల్లో, ఆవనూనె ధర ఇటు రిటైల్ మార్కెట్‌లో అటు ఆన్‌లైన్ కిరాణా కంపెనీల పోర్టల్స్‌లో 26 శాతం పెరిగింది. నెల రోజుల క్రితం ఆన్‌లైన్ కిరాణా పోర్టల్‌లో లీటరు ఆవనూనె రూ.139 కి లభించగా, ఇప్పుడు దీని ధర లీటరుకు రూ.176 కి చేరుకుంది. అంటే గత నెలలో ధరలు 26.61 శాతం పెరిగాయి. మస్టర్డ్ ఆయిల్‌ను ఉత్తర భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో వంటనూనెగా ఉపయోగిస్తారు. ప్రభుత్వ లెక్కలు కూడా ఎడిబుల్ ఆయిల్ ధరల పెరుగుదల నిజమేనని చెబుతున్నాయి. కేంద్ర వినియోగదార్ల వ్యవహారాల శాఖకు చెందిన ధరల పర్యవేక్షణ విభాగం వెల్లడించిన వివరాల ప్రకారం.. నెల క్రితం, 25 ఆగస్టు 2024న లీటరు ఆవాల నూనె రూ.139.19 కి లభించగా, ఇప్పుడు రూ.151.85 కి అందుబాటులో ఉంది. లీటరు ఆవనూనె దిల్లీలో రూ.165, ముంబయిలో రూ.183, కోల్‌కతాలో రూ.181, చెన్నైలో రూ.167 పలుకుతోంది.సాధారణంగా, దక్షిణ భారతదేశంలో వంటనూనెలుగా ఉపయోగించే పొద్దుతిరుగుడు పువ్వుల నూనె, పామాయిల్, సోయా ఆయిల్ రేట్లు కూడా పెరిగాయి. నెల రోజుల క్రితం, సన్‌ఫ్లవర్ ఆయిల్ లీటరు రేటు రూ.119.38 గా ఉండగా, ప్రస్తుతం లీటరు రూ.129.88 కి లభిస్తోంది. నెల క్రితం లీటరు రూ.98.28 గా ఉన్న పామాయిల్ ఇప్పుడు లీటరుకు రూ.112.2 కి చేరింది. సోయా ఆయిల్ ధరలు కూడా నెల రోజుల్లో లీటరుకు రూ.117.45 నుంచి రూ.127.62 కి పెరిగింది. వెజిటబుల్ ఆయిల్ ధర లీటరుకు రూ.122.04 నుంచి రూ.129.04 కి ఎగబాకింది.డిబుల్ ఆయిల్‌ల దిగుమతి సుంకాన్ని పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది. దీనివల్లే వంటనూనెల దిగుమతులు ఖరీదయ్యాయి. క్రూడ్ సోయాబీన్ ఆయిల్, క్రూడ్ పామాయిల్, క్రూడ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌పై దిగుమతి సుంకాన్ని 0 నుంచి 20 శాతానికి; ర్గి÷న్డ్ ఎడిబుల్ ఆయిల్స్ దిగుమతిపై సుంకాన్ని 12.5 శాతం నుంచి 32.5 శాతానికి పెంచింది. ప్రభుత్వ నిర్ణయం వల్ల పామాయిల్ నుంచి సోయా వరకు అన్ని రకాల వంటనూనెల ఖరీదయ్యాయి. దేశీయ రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు దిగుమతి సుంకాన్ని పెంచినట్లు కేంద్ర ప్రభుత్వం చెప్పినప్పటికీ, రేట్ల పెంపు ప్రభావం నేరుగా సామాన్య జనంపై పడింది. నూనెలను ఎక్కువగా వినియోగించే పండుగ సీజన్‌లో, సరైన టైమ్ చూసి సర్కారు దెబ్బకొట్టింది.

# పర్యాటక ప్రాంతాలుగా చారిత్రక భవనాలు

ప్రత్యేక టెక్నాలజీతో ఆ భవనాన్ని నిర్మించారని, భవిష్యత్తులో దాన్ని పరిరక్షించాల్సిన అవసరముందని సీఎం అభిప్రాయపడ్డారు. జూబ్లీహాల్ ను దత్తత తీసుకొని పరిరక్షించాలని ఆయన సీఐఐకి సూచించారు. ఉస్మానియా ఆస్పత్రి భవనాన్ని పరిరక్షిస్తామని, ఇందుకోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉస్మానియా ఆస్పత్రిని గోషామహల్ స్టేడియానికి తరలిస్తున్నట్లు సీఎం వివరించారు. హైకోర్టు భవనాన్ని కూడా రక్షించాల్సిన అవసరముందని సీఎం అన్నారు. రాజేంద్రనగర్ లో హైకోర్టు నూతన భవనం నిర్మాణం కోసం 100 ఎకరాల స్థలాన్ని కేటాయించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. హైదరాబాద్ సిటీ కాలేజ్ భవనంతో పాటు పురానాపూల్ బ్రిడ్జి వంటి చారిత్రక కట్టడాలను పరిరక్షించు కోవాల్సిన అవసరముందన్నారు. ఇప్పటికే చార్మినార్ పరిరక్షణ ప్రాజెక్ట్ కొనసాగుతోందన్నారు. నగరంలో పురాతన మెట్ల బావులను పునరుద్ధరించి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దడానికి పలువురు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారు ఒప్పంద పత్రాలు అందజేశారు. ఉస్మానియా యూనివర్సిటీలోని మహాలఖా మెట్ల బావి పునరుద్దరణకు ఇన్ఫోసిస్ సంస్థ ఒప్పందం చేసుకుంది. సాయి లైఫ్ సంస్థ మంచిరేవుల మెట్ల బావిని దత్తత తీసుకుంది. భారత్ బయోటెక్ సంస్థ సాలార్ జంగ్, అమ్మపల్లి బావులను పునరుద్దరించనున్నది. అడిక్‌మెట్ మెట్ల బావిని దొడ్ల డైరీ, ఫలక్ నుమా మెట్ల బావిని టీజీ ఆర్టీసీ, రెసిడెన్సీ మెట్ల బావిని కోఠి ఉమెన్స్ కాలేజీ పునరుద్దరించనున్నది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉచితంగా రాష్ట్రంలో పర్యాటక, చారిత్రక ప్రాంతాలను సందర్శించే అవకాశం కల్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందుకోసం తెలంగాణ దర్శిని కార్యక్రమాన్ని తీసుకువచ్చామని, దానికి సంబంధించిన జీవోను ఇప్పటికే జారీ చేశామన్నారు. చారిత్రక, పర్యాటక ప్రాంతాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం తెలంగాణ దర్శిని తీసుకుని వచ్చినట్లు సీఎం వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం ప్రిన్సిపల్ సెక్రటరీ వాణీప్రసాద్, సీఐఐ తెలంగాణ ఛైర్మన్ సాయి ప్రసాద్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఆర్‌పి పట్నాయక్ కుమారుడిపై దాడి

## రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్నాయక్

హైదరాబాద్ : తన కుమారుడు వైష్ణవ్‌పై కళాశాలలో సీనియర్ విద్యార్థి దాడి చేయడంపై ప్రముఖ సంగీత, సినీ దర్శకుడు, నటుడు ఆర్పీ పట్నాయక్ గురువారం రాత్రి రాయదుర్గం పోలీసులను ఆశ్రయించారు. సీనియర్ విద్యార్థులు తరచూ ర్యాగింగ్ చేస్తూ దాడి చేస్తున్నారంటూ ఆయన ఫిర్యాదు చేశారు. ఓ ప్రైవేటు కళాశాలలో వైష్ణవ్ ఎంబీఏ చదువుతున్నాడని, కళాశాల బస్సులో ఇంటికి వస్తున్న సమయంలో సీనియర్ విద్యార్థి శ్యామ్ దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడని పోలీసులకు ఆర్పీ తెలిపారు. తీవ్రంగా కొట్టి చెవి కొరికినట్లు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఘటనను కళాశాల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం శూన్యమని పట్నాయక్ చెప్పారు. అందుకే పోలీసులను ఆశ్రయించినట్లు వెల్లడించారు. దాడి జరగడంతో వైష్ణవ్ ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నట్లు ఆయన తెలిపారు. ఆర్పీ పట్నాయక్ ఫిర్యాదు స్వీకరించిన రాయదుర్గం పోలీసులు.. నిందితుడు శ్యామ్‌పై కేసు నమోదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు.

# డిప్యూటి సిఎం భట్టి ఇంట్లో చోరీ



ఆయన ఇంట్లోంచి భారీగా నగదు, బంగారు ఆభరణాలు దోచుకెళ్లినట్లు సమాచారం. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 14లోని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంట్లో చోరీ జరిగింది. ఈ దొంగతనంపై పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుల ఆచూకీ కోసం గాలించగా.. వారంతా పశ్చిమబెంగాల్‌లో ఉన్నట్లు గుర్తించారు. నిందితులను ఖరగ్‌పూర్ రైల్వే స్టేషన్‌లో బెంగాల్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులు బీహార్‌కు చెందిన రోషన్ కుమార్ మండల్, ఉదయ్ కుమార్ ఠాకూర్‌గా గుర్తించారు. వీరి వద్ద నుంచి రూ. 2.2 లక్షల నగదు, 100 గ్రాముల బంగారం, విదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. బెంగాల్ పోలీసులు నిందితులను అరెస్ట్ చేయడంతో.. వారిని అదుపులోకి తీసుకునేందుకు బంజారాహిల్స్ పోలీసులు బెంగాల్‌కు వెళ్లారు. ఇటీవల టాలీవుడ్ సీనియర్ నటుడు మంచు మోహన్ బాబు ఇంట్లోనూ చోరీ జరిగింది. ఇంట్లో పని చేసే వ్యక్తే ఈ చోరీకి పాల్పడ్డాడు. ఏకంగా రూ. 10 లక్షలు ఎత్తుకెళ్లాడు. మోహన్ బాబు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు ఆ దొంగను పట్టుకున్నారు. తిరుపతిలో నిందితుడిని గుర్తించిన పోలీసులు.. అతను దోచుకున్న సొమ్మును రికవరీ చేశారు. ఇప్పుడు భట్టి విక్రమార్క ఇంట్లో చోరీ జరగడం సంచలనంగా మారింది. నమ్మి తీసుకొచ్చి.. ఇంట్లో పని కల్పించి.. ఆశ్రయమిస్తే కొందరు కేటుగాళ్లు ఇలా విశ్వాస ఘాతుకానికి పాల్పడుతున్నారు. అన్నం పెట్టిన ఇంటికే కన్నం పెడుతున్నారు. దీంతో పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రముఖుల ఇళ్లలోనే ఇలా జరిగితే.. సామాన్యుల ఇళ్ల పరిస్థితి ఏంటోనని ఆందోళన చెందుతున్నారు. కొత్త వారిని పనిలో పెట్టుకోవాలంటేనే జంకుతున్నారు. గతంలోనూ ఇలాంటి ఘటనలు చాలా జరిగాయి. పని పేరుతో ఇళ్లలో చేరిపోయి.. దోపిడీలకు పాల్పడిన ఘటనలు నగరంలో చాలా వెలుగుచూశాయి.

తిరుమలలో సంప్రదాయాలు పాటించాల్సిందే

# హైందవేతరులు డిక్లరేషన్ సమర్పించాల్సిందే

**గత ఐదేళ్లో కొండపై ఎన్నో పాప కార్యాలు నడిచాయి**

**సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి**

తిరుపతి : తిరుమల శ్రీవారిని దర్శించుకోవాలంటే ఎవరైనా సంప్రదాయాలు పాటించాలని సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి స్వామిజీ అన్నారు. తిరుపతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ ఏనాడైనా ఆయన సతీమణిని శ్రీవారి దర్శనానికి తీసుకొచ్చారా? మన ఇంట్లో పూజ చేస్తేనే పక్కన భార్య ఉండేట్లు చూసుకుంటాం. హిందువుల మనోభావాలు, విశ్వాసాలను ఆయన ఏనాడూ గౌరవించలేదని అన్నారు. గతం గతః.. ఇప్పుడు డిక్లరేషన్ ఇవ్వడం ద్వారా ముందుకు సాగాలన్నారు. హిందుత్వానికి కష్టమొచ్చింది.. అందరం ఒక్కటై కాపాడు కోవాలి. తిరుమల క్షేత్ర ప్రాశస్త్యాన్ని వైకాపా ప్రభుత్వం ఎప్పుడూ కాపాడలేదు. గత ఐదేళ్లలో ఎన్నో పాపాలు జరిగాయి.. ప్రక్షాళన జరగాల్సిందే. ఏనాడైనా డిక్లరేషన్‌పై జగన్ సంతకం చేశారా? ఆలయాలు, పూజారులపై దాడులు జరిగినా ఏనాడూ స్పందించలేదు. ఐదేళ్లలో అనేక అఘాయిత్యాలు జరిగాయి. భయానక వాతావరణం సృష్టించారు. ఇలాంటి వాళ్లు తిరుమల క్షేత్రానికి వస్తున్నారంటే జాగ్రత్తగా ఉండాల్సిందే. సనాతన పరిరక్షణ బోర్డు ఏర్పాటు కావాలి. దీనికి రాజకీయ పక్షాలన్నీ సహకరించాలి. జగన్, వైకాపాపై మాకు వ్యక్తిగత ద్వేషం లేదు. ఆలయాల సంప్రదాయాలను గౌరవించకపోవడాన్ని తప్పు పడుతున్నాం. డిక్లరేషన్ ఇచ్చేందుకు అభ్యంతరమేంటని ప్రశ్నించారు. తిరుమల పర్యటనలో కోడికత్తి నాటకాలాడతారని అనుమానాలున్నాయి. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేందుకు యత్నిస్తారనే అనుమానం కలుగుతోంది. గత ఐదేళ్లలో తిరుమలను వ్యాపార కేంద్రంగా మార్చారు. తమ కుటుంబ సభ్యులను పాలకమండలిలో నియమించుకుని అక్రమాలు చేశారు. తిరుమలను శాంతియాగం, ప్రోక్షణతో పవిత్రం చేశారు. జగన్ పర్యటనతో మళ్లీ అపవిత్రమవుతుంది. ఇక్కడికి వచ్చి మరింత క్షోభకు గురిచేయవద్ద అని శ్రీనివాసానంద సరస్వతి వ్యాఖ్యానించారు. ఇకపోతే టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి వ్యాఖ్యలపై స్వామిజీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ సీఎం వైఎస్ జగన్ డిక్లరేషన్ ఇవ్వకపోతే దర్శనానికి అనుమతి లేదని చెప్పే హక్కు లేదని భూమన చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టారు. తిరుమల శ్రీవారిని దర్శించుకోవాలంటే డిక్లరేషన్ ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. డిక్లరేషన్ ఇవ్వకపోతే అలిపిరి వద్ద జగన్‌ను అడ్డుకుంటామని హెచ్చరించారు. తిరుపతిలో సేవ్ తిరుమల.. సేవ్ టీటీడీ సమావేశం శుక్రవారం నాడు జరిగింది. ఈ సందర్భంగా సనాతన ధర్మ పరిరక్షణ బోర్డుకు స్వామిజీలు డిమాండ్ చేశారు. గత ఐదేళ్లలో తిరుమల పవిత్రతను కాపాడలేదని విమర్శించారు. తిరుమల శ్రీవారిని దర్శించుకోవాలంటే ఎవరైనా సంప్రదాయాలు పాటించాలని సాధుపరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి స్వామిజీ అన్నారు. జగన్ ఏనాడైనా ఆయన సతీమణిని శ్రీవారి దర్శనానికి తీసుకొచ్చారా అని ప్రశ్నించారు. మన ఇంట్లో పూజ చేస్తేనే పక్కన భార్య ఉండేట్లు చూసుకుంటామని అన్నారు. హిందువుల మనోభావాలు, విశ్వాసాలను జగన్ ఏనాడూ గౌరవించలేదని విమర్శించారు.

# రేబీస్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - కుక్కకాటును నిర్లక్ష్యం చేయకూడదు
## - జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శంకర్

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కుక్కకాటును తేలికగా తీసుకోకూడదని అది ప్రాణాంతకం అయ్యే ప్రమాదం పొంచి ఉంటుందని జిల్లా పశువైద్య, సంవర్ధక శాఖాధికారి శంకర్ అన్నారు. 18వ అంతర్జాతీయ రేబీస్ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని శ్రీసరస్వతి శిశు మందిరంలో విద్యార్థులకు అవగాహన సదస్సు చేపట్టారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ, కుక్కకాటు వేయగానే ముందుగా గాయాన్ని చల్లటి నీటితో శుభ్రంగా కడగాలని, అనంతరం వైద్యులను సంప్రదించి తగిన చికిత్స పొందాలని సూచించారు. తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా రేబీస్ వ్యాధి నుండి సులభంగా బయట పడవచ్చునని తెలిపారు. రేబీస్ వ్యాధి ప్రమాదకరమైనదిగా పేర్కొన్న ఆయన పెంపుడు కుక్కలకు విధిగా యాంటీరేబీస్ టీకాలు వేయించాలని యజమానులను కోరారు. రెబీస్ వ్యాది నివారణకు బ్రేకింగ్ ది రెబీస్ బౌండరీస్ అనే నినాధంతో అవగాహన కార్యక్రమాలు, వ్యాధి నిర్మూలన కార్యక్రమాలు చేపడుతోందన్నారు. గ్రామీణ, అటవీ ప్రాంత ప్రజలు నక్కలు, తోడేళ్ళు, అడవి కుక్కలు, గబ్బిలాలకు దూరంగా ఉండాలని తెలిపారు. వీధి కుక్కల సంతానవృద్ధి నిరోధించడానికి జంతు సంరక్షణ సంఘాల సహకారంతో కేంద్రాలు ఏర్పాటు చేయడము జరుగుతుందన్నారు.



అంతకుముందు ప్రాంతీయ పశువైద్యశాలలో పెంపుడు కుక్కలకు యాంటిరేబీస్ టీకాలు ఉచితంగా వేశారు. ఈ అవగాహన సదస్సులో జిల్లా ఆరోగ్యశాఖ అధికారి ప్రమోద్ కుమార్, సహాయ సంచాలకులు వేణుగోపాలరావు, పశువైద్యులు కుమార్, రవి, పశువైద్య సహాయకులు వేముల సంపత్ కుమార్, ప్రవంతి, సిబ్బంది ఖాలిద్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఒక రోజు ధర్మదీక్ష తిరుమల లడ్డు వివాదం..

## దోషులను కఠినంగా శిక్షించాలి

**సుల్తానాబాద్, సెప్టెంబర్ 28 ( ది క్రైమ్ న్యూస్):** హిందువులను ఐక్యత పెరగాలి అప్పుడే మన దేవాలయాలు కాపాడుకుంటాము పెద్దపెల్లి జిల్లా పురోహిత సంఘం అధ్యక్షులు కొండపాక శ్రీనివాస్ చారి శనివారం సుల్తానాబాద్‌లో సాక్షాత్తు కలియుగ దైవమైన తిరుమల వెంకటేశ్వర స్వామి లడ్డు అపవిత్రము చేసిన వారిని శిక్షించాలని ఒక రోజు ధర్మదీక్ష కార్యక్రమం పట్టణంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి పురోహితులు శ్రీనివాసచారి. శ్రావణ్ శర్మ. రమేష్ శర్మ. శంకరా శర్మ. పురహితులు హాజరై దీక్షను ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందువులలో ఐక్యత పెరిగితే దేవాలయాల్లో ఎలాంటి మోసాలు జరగవని అందుకనే మనమందరం ఐక్యతగా ఉండాలని ఈరోజు తిరుమల లడ్డు అపవిత్రంపై తెలంగాణలోనే మొట్టమొదట సారిగా సుల్తానాబాద్ పట్టణంలో సామాజిక కార్యకర్త తుమ్మ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ ఒకరోజు ధర్మదీక్ష కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషకరమని అన్నారు. అలాగే హిందూ దేవాలయాలపై ప్రభుత్వాల పెత్తనం ఉండవద్దని సనాతన హిందూ ధర్మ రక్షణ బోర్డును ఏర్పాటు చేయాలని అందులో హిందూ ధర్మం కోసం పాటుపడే వాళ్ళు అలాగే సామాజిక కార్యకర్తలను ఎంచుకోవాలని అన్నారు. తిరుమల లడ్డును అపవిత్రం చేసినవారు ఎంతటి వారైన దోషులను తక్షణమే కఠినంగా శిక్షించాలని,



ఇలాంటివి పునారావృతం కాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ సార్ డైరెక్టర్ ముత్యాల రాధా రవీందర్. హిందూ సంఘాల నాయకులు కూకట్ల నాగరాజు. గోశాల అధక్షులు బండారి సూర్య,గుండ రవీందర్ గాలపల్లి కుమార్. రాచూరి ప్రవీణ్. ఎనగందుల సతీష్, సందీప్ శివరాత్రి ప్రసాద్ గోలి శ్రీనివాస్ ఆగండ్ల శంకర్. శెట్టి శ్రీనివాస్, జనార్ధన్. ఆరెపల్లి సర్వేశ్ సిరిపురం రమేష్ ఆడెపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్వింట్రీలో రంగుల హరివిల్లు ఇంద్రధనస్సు వేడుకలు






**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్28(ది క్రైమ్ న్యూస్):** వాసుదేవ కాలనీ, ఆర్విన్ ట్రీ పాఠశాలలో ఇంద్రధనస్సు వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. రెయిన్ బో డే అనేది ప్రీ ప్రైమరీ చిన్నారుల లో రంగులపై ఆసక్తిని పెంపొందించడానికి, వారిలో ఉండే సృజనాత్మకతను ప్రోత్సహించడానికి ఒక అద్భుతమైన అవకాశం. ఊదా, ఇండిగో, నీలం, ఆకు పచ్చ, పసుపు, నారింజ, ఎరుపు రంగుల దుస్తులను ధరించి చిన్నారులు అందరినీ ఎంతో ఆకర్షించారు. పాఠశాల ఆవరణం అంతా సప్తవర్ణాల శోభాయమానంతో కళకళ లాడింది.చిన్నారులందరు రంగుల ప్రపంచంలో మునిగి తేలుతూ,రంగు రంగుల క్రేయాన్స్‌తో పెన్సిల్స్ తో ఇంద్రధనస్సు గీసి, ఎంతో సంతోషించారు. పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ జాయిస్ గారు మాట్లాడుతూ చిన్నారులకు వివిధ రంగుల పట్ల అవగాహనను కల్పించడానికి రంగుల పేర్లు వాటి లక్షణాలు మరియు ఇంద్రధనస్సు గురించి తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని పేర్కొన్నారు.ఈ వేడుకల్లో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్, కో ఆర్డినేటర్స్, ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయులు, వ్యాయామ శిక్షకులు, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# గ్రామాలలో పారిశుద్ధ్యం లోపించవద్దు

## - మంథని డీఎల్పీఓ సతీష్



**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** గ్రామాలలో పారిశుద్ధ్యం లోపించవద్దని మంథని డివిజనల్ పంచాయతీ అధికారి(డిఎల్పీఓ) కొమ్మెర. సతీష్ అన్నారు. రామగిరి మండలం ముస్త్యాల గ్రామ పంచాయతీలో శనివారం ఆయన ఆకస్మికంగా పర్యటించారు. గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శికి తగు సూచనలు జారీ చేశారు. నిరంతరం ఇంటింటా చెత్త సేకరణ జరగాలని, ఎస్.డబ్ల్యూ. ఎం షెడ్ లో సెగ్రిగేషను ప్రక్రియ జరిగి, వర్మీ కంపోస్ట్ తయారు చేయాలన్నారు. ప్లాస్టిక్ లేదా డ్రైవ్ వేస్ట్ ను అమ్మి అట్టి రొక్కమును గ్రామపంచాయతీ ఖాతా యందు జమ చేయవలన్నారు. ఇంటి పన్ను వసూలు అక్టోబర్ 15 లోపు 100% పూర్తిచేసి గ్రామపంచాయతీ ఖాతాలో జమ చేయవలసినదిగా ఆదేశించినారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి పారిశుధ్య కార్యక్రమాలు అయిన ఫాగింగ్ చేయించడం, బ్లీచింగ్ చల్లించడం, క్లోరినేషన్ చేయించడం తదితర పనులను నిరంతరం జరగాలని ఆదేశించినారు. ఇట్టి ఆదేశాల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించినచో తగు చర్యలు గైకొనబడునని ఆదేశించారు. ఈయన వెంట పంచాయతీ కార్యదర్శి ఆయేషా ఉన్నారు.

# జిల్లా పరిషత్‌లోని కారుణ్య నియామకాలను వెంటనే భర్తీ చేయండి

## - కారుణ్య ఖాళీలను భర్తీకి ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డికు బాధితుల వినతి



**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 28(ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రం వస్తే కొత్తగా నియామకాలు చేపట్టి నిరుద్యోగ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ఎన్నో ఆశలతో ప్రత్యేక రాష్ట్రం కోసం కొట్లాడి తెచ్చుకుంటే తెలంగాణలో కొత్త నియామకాలు చేపట్టకపోగా న్యాయ బద్దంగా రావాల్సిన కారుణ్య నియామకాలను కూడా గత టి.ఆర్.ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేయకపోవడం బాధాకరమని బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి అన్నారు. వివిధ కారణాలతో మృతి చెందిన జిల్లా పరిషత్ లోని ఉద్యోగుల కుటుంబాలలో ఒకరికి రావాల్సిన ఉద్యోగాలు 2014 సంవత్సరం నుండి 743 మంది కారుణ్య నియామకాలను భర్తీ చేయకుండా గత టి.ఆర్.ఎస్ ప్రభుత్వం, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేసారని ఈ ప్రధాన సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి కారుణ్య నియామకాలను వెంటనే భర్తీ చేసేలా ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని కారుణ్య నియామకాల కోసం ఎదురు చూస్తున్న బాధితుల పక్షాన బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి కామారెడ్డి కి వెళ్లి బీజేపీ ఎమ్మెల్యే కాటిపెల్లి వెంకటరమణ రెడ్డిని కామారెడ్డి లోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో కలిసి వినతి పత్రం ఇచ్చి తమ గోడును వెలిబుచ్చారు. బాధితుల ముందే ఎమ్మెల్యే కాటిపెల్లి వెంకటరమణ రెడ్డి వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫోన్ చేసి సమస్యను వివరించడంతో ముఖ్యమంత్రి వారం రోజుల్లోపు జిల్లా పరిషత్ లోని కారుణ్య నియామకాలను భర్తీ చేస్తానని ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డికి హామీ ఇవ్వడంతో సమస్య పరిష్కారం అవుతుందనే ఆశతో బాధితులు ఎదురుచూస్తున్నారని బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. ఒకవేళ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కారుణ్య నియామకాలను భర్తీ చేయకపోతే ప్రభుత్వం పై నియామకాలు చేపట్టేదాకా తనే పోరాడుతానని బాధితులకు ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి భరోసా ఇచ్చారని బేతి మహేందర్ రెడ్డి తెలిపారు.

# క్రాంతి జూనియర్ కళాశాలలో రేబిస్ పై అవగాహన సదస్సు..



**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** ఖమ్మం జిల్లా వైరా క్రాంతి జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ మరియు పశుసంవర్ధక శాఖ వైరా ఆధ్వర్యంలో కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, అధ్యక్షతన అవగాహన సదస్సుని నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి డాక్టర్ మానుకొండ రాకేష్ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ వరల్డ్ రేబీస్ డే సెప్టెంబర్ 30న ప్రముఖ శాస్త్రవేత్త లూయి పాచ్చర్ మరణించిన రోజున ఆయన సేవలకు గాను 2007 సెప్టెంబర్ 30న ప్రతిసంవత్సరం ప్రపంచ రేబిస్ దినోత్సవంగా నీర్వహించు కుంటునామని, ప్రతిసంవత్సరం 56,000మంది ప్రజలు దీనివలన మరణిస్తున్నారని, 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా రేబేస్ అంతం చేయాలని సంకల్పంతో ఈకార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ర్యాబిస్ వ్యాధి వ్యాప్తి, నివారణ, కుక్క కరిచిన సందర్భంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు ప్రభుత్వ పరంగా తీసుకుంటున్న చర్యల గురించి విద్యార్థులు వారి తల్లిదండ్రులకు తెలియజేయడం కోసం ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగత, ఎన్. ఎస్.ఎస్.పిఓ లింగారావు, ప్రిన్సిపాల్ కృష్ణారావు, మరియు వైద్య సిబ్బంది రవీందర్, రాకేష్, పాల్గొన్నారు.

# వీరశైవ లింగాయత్ వివాహ పరిచయ వేదిక

## - వీరశైవ లింగాయతులు సద్వినియోగం చేసుకోవాలి
## - వీరశైవ లింగాయత్ రాష్ట్ర నాయకులు రామిశెట్టి



**రేగోడు, ( ది క్రైమ్ న్యూస్):** ఈనెల 29న ఆదివారం సంగారెడ్డిలోనీ పిఎస్ ఆర్ గార్డెన్ లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు నిర్వహించే వీరశైవ లింగాయత్ వివాహ పరిచయ వేదికను వీరశైలింగాతులందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వీరశైవ లింగాయత్ రాష్ట్ర నాయకులు రామ్ శెట్టి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివాహ సంబంధాల కోసం ప్రయత్నం చేస్తున్నటువంటి వారు ఈ యొక్క వివాహ పరిచయ వేదికకు హాజరై సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# షాహిద్ భగత్ సింగ్ జీవితాన్ని విద్యార్థులు యువకులు స్ఫూర్తిగా తీసుకోవాలి

## - ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో స్వాతంత్ర ఉద్యమకారుడు షాహిద్ భగత్ సింగ్ గారి 117 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ పూలమాలవేసి నివాళులర్పించారు.ఆనంతరం ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ భారతదేశంలో సోషలిస్ట్ వ్యవస్థ రావాలని సమ సమాజం ఏర్పడాలని భారతదేశానికి స్వాతంత్రం రావాలని ఆనాడు మన దేశాన్ని పరిపాలిస్తున్న బ్రిటిష్ తెల్లదొరలకు వ్యతిరేకంగా పోరాడిన ఒక మహోన్నతమైన వీరోచిత పోరాటయోధుడు భగత్ సింగ్ అన్నారు. 23 ఏళ్ల వయసులోనే ఉరి కంబాన్ని సైతం ఎగతాళి చేసి ఉరితాడును ముద్దాడి ఉయ్యాలలూగిన భారతదేశ నిప్పు కనుక భగత్ సింగ్ అని, విద్యార్థులు యువకులు ప్రతి ఒక్కరు కూడా భగత్‌సింగ్ జీవితాన్ని స్ఫూర్తిదాయకంగా తీసుకుని ఆయన యొక్క ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం కోసం ఈ దేశంలో జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను ఎండగాడుతూ ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకుని విద్యా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అభిలాష్, సాగర్, అనిల్, అనిరుద్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# ఓదెల మల్లన్న దేవస్థానం చైర్మన్ యాదవులకే ఇవ్వాలి

## - ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావుకు వినతి పత్రం



అందజేసిన అఖిల భారత యాదవ మహాసభ నాయకులు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలోని ప్రసిద్ధి చెందిన ఓదెల మల్లిఖార్జున స్వామి ఛైర్మన్ పదవి తిరిగి యాదవులకే ఇవ్వాలని అఖిలభారత యాదవ మహాసభ నాయకులు కోరారు. ఈమేరకు మల్లన్న సన్నిధిలో ఆలయ చైర్మన్ మేకల మల్లేషంతో కలిసి అఖిల భారత యాదవ మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేన రాజేందర్ యాదవ ఆద్వర్యంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు శనివారం వినతిపత్రం అందజేశారు. పెద్దపల్లి జిల్లాలో అత్యధిక జనాభా కలిగిన యాదవులకు శ్రీ భ్రమరాంబిక సహిత మల్లికార్జున మహాస్వామి దేవాలయం ప్రస్థానం మొదలైనప్పటి నుండి ఒకేసారి 2022 సంవత్సరంలో అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్ చైర్మన్, నలుగురికి డైరెక్టర్ పదవుల అవకాశం రావడం జరిగిందన్నారు. చైర్మన్ పదవి చేపట్టిన అనతి కాలంలోనే పాలకవర్గ సహకారంతో వీరభద్ర స్వామి గుడి, బంగారు పోచమ్మ గుడి, మదన పోచమ్మ గుడి, స్వామి వారి కోనేరులను నిర్మాణం చేసి ప్రారంభించుకోవడం మల్లేశం ఆధ్వర్యంలో జరిగిందాని తెలిపారు. తిరిగి మరోమారు యాదవులకు ఛైర్మన్ అవకాశం కల్పించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మారం తిరుపతి యాదవ్, ప్రధాన కార్యదర్శి గొడుగు రాజ్ కుమార్ యాదవ్, గొర్రెల పెంపకందారుల యూనియన్ మాజీ చైర్మన్ తమ్మడబోయిన ఓదెలు యాదవ్, కాల్వ శ్రీరాంపూర్ మండల యాదవ సంఘం అధ్యక్షులు గాజనవేణి సదయ్య యాదవ్, తాత రాజు యాదవ్, అసరి రమేష్ యాదవ్, విద్యార్థి సంఘ నాయకుడు కూకట్ల నవీన్ యాదవ్, డైరెక్టర్ మల్లేష్ యాదవ్, రామచంద్ర యాదవ్, సంపత్ యాదవ్, గట్టయ్య యాదవ్, గట్టు యాదవ్, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుని మృతి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రామగిరి మండలం రత్నాపూర్ యూపిఎస్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు రాదండి.సదయ్య శనివారం మృతి చెందాడు. ఎస్.జి.టి ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న సదయ్య, గత జూలైలో మంథని మండలం పోతారం పాఠశాల నుండి రత్నాపూర్ పాఠశాలకు బదిలీపై వచ్చారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురైన ఇతను చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఇతని అంత్యక్రియలు గోదావరిఖనిలో జరిగగా, స్థానిక హెచ్.ఎం బుర్రి శ్యామ్ అంత్యక్రియలలో పాల్గొన్నారు. ఉపాధ్యాయుని మృతికి తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ–పీవీరావు, మాజీ ఉపసర్పంచ్ దుబ్బాక సత్యరెడ్డి, మాజీ ఎంపీటీసీ ధర్మల.రాజసంపాత్, మాజీ పాఠశాల చైర్మన్ నగునూరి శ్రీనివాస్ గౌడ్ సంతాపం వెలబుచ్చారు.

# సంపాదకీయం

## హైడ్రా దూకుడు.. విపక్షాల విమర్శలు !

హైడ్రా దాడులతో విపక్ష బిఆర్ఎస్, బిజెపిలు లోలోపల ఆనందంగా ఉన్నాయి. హైడ్రా ఎంతగా దూకుడు ప్రదర్శిస్తే ప్రభుత్వంపై అంతగా వ్యతిరేకత వస్తుందన్న భావనలో ఈ రెండు పార్టీలు ఉన్నాయి. అందుకే పేదలకు మద్దతుగా మాట్లాడుతున్నాయి. అగ్గి రాజేసేలా మాట్లాడుతున్నాయి. ఎక్కడ లేని మొసలి కన్నీరు కారుస్తున్నాయి. ప్రజలు తిరుగుబాటు చేయాలని కోరుకుంటున్నాయి. ఈ క్రమంలో ఇప్పుడు గతంలో ఆక్రమణలపై కెసిఆర్ సిఎంగా ఉండగా మాట్లాడిన వీడియోలు కూడా వైరల్ అవుతున్నాయి. ఆక్రమణలు కూల్చాల్సిందే అని ఆనాడు కెసిఆర్ గట్టిగానే అన్నారు. దీనికి సమాధానం చెప్పాలని మరోవైపు కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. మొత్తంగా ఎవరికి వారు రాజకీయ కోణంలో తమకు లాభమా కాదా అనన ధోరణిలో మాట్లాడుతున్నారు. హైదరాబాద్‌లో దశాబ్దాలు గా మూసీ ఆక్రమణలు జరిగాయి. ఓ నది కాస్తా.. చిన్న మురికి కాలువగా మారిపోయింది. ఇప్పుడు అది మొత్తం క్లియర్ చేయబోతున్నారు. అక్కడి నిర్వాసితులకు నష్టపరిహారం...పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించారు. అయినా అక్కడ కూల్చివేతల వల్ల జరిగే నెగెటివ్ ప్రచారం అంతా ఇంతా కాదు. అయినప్పటికీ రేవంత్ రెడ్డి ఏ మాత్రం ఆలోచించడం లేదు. అయితే అందరికన్నా బిఆర్ఎస రాజకీయ లబ్ది పొందేలా చూస్తున్నది. వివిధ అంశాలపై ఎదురుదాడి చేయడం ద్వారా తమపై వచ్చిన అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోంది. హైడ్రాతో రేవంత్‌రెడ్డికి చెడ్డపేరు వస్తుందని, అది తమకు కలసి వస్తుందని భావిస్తోంది. అందుకే రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఇప్పుడు విపక్ష బీఆర్ఎస్ ఏకపక్ష దాడి చేస్తోంది. కూల్చివేతల కారణంగా ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే స్థాయికి వచ్చారని అంటున్నారు. అయితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ విషయంలో ఏ మాత్రం తగ్గడం లేదు. తదుపరి మూసీ పరివాహక ప్రాంతాన్ని టార్గెట్ గా పెట్టుకుంది. కూల్చివేతలకు ముహూర్తం ఖరారు చేసు కుంది. మూసీలో ఆక్రమణలపై మార్కింగ్ చేసేస్తున్నారు. అయితే చాలా కాలంగా మూసీని ఆక్రమించుకుని ఉంటున్నారు కాబట్టి ఉన్న పళంగా వారిని తరిమేయకుండా.. పేదకు ఇళ్లు ఇస్తున్నారు. ఇప్పటికే నిర్మితమైన పదిహేను వేల డబుల్ బెడ్ రూం ఇళ్లు వారికి కేటాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఇకపోతే ఇప్పుడు సోషల్ మీడియా లో కూల్చివేతలకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారం అంతా ఇంతా కాదు. అంతా నేరుగా రేవంత్ రెడ్డినే విమర్శిస్తున్నారు. ఆయనే మా ఇళ్లను కూలగొడు తున్నారని చెబుతున్నారు. మూసీ ఆక్రమణదారుల్లో కొంత మంది అలాగే చెబతున్నారు. ఇదే అదనుగా ఇక ప్రజలు తిరగబడటమే మిగిలిందన్నట్లు బీఆర్ఎస్ నేతల ప్రచారం ఉంటోంది. అయితే సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని సీఎం రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదు. తాను తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న కార్యక్రమాల వల్ల ఉపయోగం ఏమిటో ప్రజలకు ఖచ్చితంగా తెలుసని ధీమాగా ఉన్నారు. అందుకే ఆయన తనకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారాన్ని లెక్క చేయకుండా పని చేసుకుంటూ పోతున్నారు. ఏదైనా పని ప్రారంభించి నప్పుడు సాఫీగా సాగిపోతే ఆ పనికి లేదా ఆ పని ద్వారా వచ్చే విజయానికి పెద్దగా గుర్తింపు ఉండదు. ఎంతో పోరాటం ద్వారా సాధించే విజయమే గుర్తుండిపోతుంది. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా హైదరాబాద్ ను తాను అనుకున్నట్లుగా తీర్చిదిద్దడానికి మొదట్లో వ్యతిరేకత కనిపించినా.. తరవాత ప్రజలు అర్థం చేసుకుంటారని గట్టిగా నమ్ముతుతున్నారు. నిజంగా మూసీ పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసి.. అనుకున్న విధంగా ప్రాజెక్టును పట్టాలెక్కిస్తే.. రివర్ సిటీగా హైదరాబాద్ మారిపోతుంది. బ్యూటిఫుల్ లుక్ వస్తుంది. చెరువులు, నాలాల ఆక్రమణలు లేకపోతే.. ఎంత వర్షం పడినా ముంపు ఉండదు. మళ్లీ ప్రజా తీర్పునకు వెళ్లే సరికి ఈ ఫలితాలు కనిపిస్తాయని ప్రజలు ఆశీర్వదిస్తారని రేవంత్ రెడ్డి నమ్ముతున్నట్లుగా ఉంది. నాలుగేళ్ల కిందట హైదరాబాద్‌లో అతి భారీ వర్షం కురిసింది. ఎంత అంటే.. ఎప్పుడూ నీళ్లు చూడని రోడ్లు కూడా నదుల్లా పారాయి. పదుల సంఖ్యలో జనం కొట్టుకుపోయారు. హైదరాబాద్‌లోని సగం ఇళ్లు నీట మునిగాయి. అంత వరద వందేళ్లలో రాలేదని అప్పటి ప్రభుత్వం చెప్పింది. నాలాలు కబ్జాకు గురయ్యాయని.. చెరువుల్ని కబ్జా చేశారని అన్నింటినీ క్లియర్ చేసి..మరోసారి అలాంటి పరిస్థితి రాకుండా చూస్తామని ప్రకటించారు. కానీ ఇప్పుడు అదే బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షంలో కూల్చివేతల్ని వ్యతిరేకిస్తోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పు చేస్తోందని అంటోంది. హైడ్రా బాధితులకు అండగా ఉంటామని చెబుతోంది. ఇది ద్వంద్వ నీతి కాక మరోటి కాదు. కేవలం రాజకీయ లబ్ది కోసమే ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారు. హైడ్రా ఇప్పటికీ నివాసం ఉన్న ప్రాంతాలను కూలగొట్టడం లేదని.. వారికి సమయం ఇస్తామని చెబుతోంది. కొత్తగా నిర్మాణంలో ఉన్నవాటిని మాత్రం వదిలి పెట్టేది లేదని చెబుతోంది. గత పదేళ్ల కాలంలో చెరువులు, ప్రభుత్వ భూములు విపరీతంగా కబ్జా అయ్యాయి. ఇటీవల కిష్టారెడ్డిపేటలో కూల్చివేసిన ఇళ్లు ఉన్నది ప్రభుత్వ భూమే. అలా వదిలేస్తే కబ్జా దారులకు వదిలేసినట్లవుతుంది. ఆ ధైర్యంతో వారు మరిన్ని కబ్జాలు చేస్తారు. ప్రభుత్వ భూములని తెలిసి కూడా చాలా మంది కొనుగోలు చేశారని ... మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తే తమ జోలికి రారన్నది వారి ధైర్యమని అనుకుంటున్నారు. కానీ ప్రభుత్వం మారడంతో మొత్తం సీన్ మారిపోయింది. మొన్నటి వరదల కారణంగా ఖమ్మం, విజయవాడ ప్రజలు ఎంతగా నష్టపోయారో చూశాం. అలాంటి పరిస్థితి హైదరాబాద్‌కు రాకుండా చూసుకోవాలి. ఖచ్చితంగా చెరువుల్ని.. నాలాల్ని.. కాపాడుకోవాలని ప్రజలు అంటున్నారు. దీని వల్ల ప్రభుత్వానికి మద్దతు లభిస్తోంది. మూసీ విషయంలో నిరుపేదలకు ప్రత్యామ్నాయం చూపించేందుకు రేవంత్ సర్కార్ రెడీ అయింది కాబట్టి.. అక్కడా వ్యతిరేకత రాదని.. వచ్చినా మిగతా ప్రజల మద్దతు ఎక్కువ ఉంటుందని భావిస్తున్నారు. కానీ దీనిని రాజకీయంగ ఆరాజేయాలని బిఆర్ఎస్, బిజెపిలు చూస్తున్నాయి.

# నరక కూపంగా సంక్షేమ హాస్టళ్ల తీరు



### కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి ప్రకటనే నిదర్శనం
### పదేళ్లుగా పట్టించుకోని బిఆర్ఎస్ ప్రభుత్వం
### ఇప్పడే సమస్యలు వచ్చాయన్న తీరుగా విమర్శలు

హైదరాబాద్ : జ్వరాల భయంతో హాస్టళ్లు వణికి పోతున్నాయి. రల్తీ ఆహారం కూడా కలవర పెడుతోంది. ఇకపోతే హాస్టళ్లలో ఉండేలా పరిస్థితులు లేవని కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి తాజాగా చేసిన ప్రకటన దారుణ పరిస్థితులను కళ్లకు అద్దం పడుతున్నాయి. పదేళ్ల పాటు హాస్టళ్లను సంస్కరించామని చెప్పుకుంటున్న బిఆర్ఎస్ నేతలు దీనిపై కళ్లు తెరవాలి. ఇప్పుడే హాస్ళ్లలో సమస్యలు లేవు. అయితే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ తరవాత వీటిని సంస్కరించలేదు. వాటి మానాన వాటిని వదిలేశారు. ఆర్భాటపు ప్రకటనలతో ప్రజలను మభ్య పెట్టారు. సన్న బియ్యం సరపరా పేరుతో కొన్ని రోజులు ఆరా÷–భాటం చేశారు. అయితే సమస్యలన్నింటికి ..ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కారణమంటూ చేస్తున్న విమర్శలు వారి కుసంస్కారానికి నిదర్శనంగా చూడాలి. అన్ఇన రంగాలను విస్మరించినట్లుగానే వసతి గృహాలను కూడా పదేళ్లుగా పక్కన పెట్టేశారు. హాస్టళ్లలో వసతులు, పరిస్థితులు బాగులేక విద్యార్థులు ఇంటిబాట పడుతున్నారు. ఇటీవలకాలంలో హాస్టళ్లలో విద్యార్థులు మృతి చెందడం అధికారులు, ప్రజాప్రతినిధులను కలవరానికి గురిచేస్తోంది. సీజనల్‌వ్యాధుల ముప్పును తప్పించుకునేందుకు పలుచోట్ల వైద్యశాఖ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నప్పటికీ పూర్తిస్థాయిలో అదుపులోకి రావడంలేదు. హాస్టళ్లలో కొన్నిచోట్ల మురుగునీరు పారుతోంది. మరికొన్ని చోట్ల దంప్‌యార్డులు, పారిశుధ్య సమస్య, ఇతర ఇబ్బందులుంటున్నాయి. ఇటీవల వర్షాలతో ఒక్కసారిగా దోమలు, ఈగలు ప్రబలడంతో జ్వరాల మోత మోగుతోంది. తలనొప్పి, కడుపునొప్పి, జ్వరం, జలుబు, దగ్గు, బాడీ పెయిన్స్, అలసట తదితరసమస్యలతోనే విద్యార్థులు బాధపడుతున్నారు. గిరిజన, సాంఘిక సంక్షేమ, మైనార్టీ, ఎంజేపీ, కస్తూర్బా, ఆదర్శ, జూనియర్, డిగ్రీ కళాశాలలతోపాటు ఇతర అన్ని గురుకులాల్లో అనేక ఇబ్బందులు ఉన్నాయనే ఆరోపణలున్నాయి. ఈ విద్యాసంస్థల్లో వేలాది మంది విద్యార్థులు చదువుకుం టున్నారు. వీరిలో అనేకమంది సీజనల్‌వ్యాధులబారిన పడుతున్నా యంత్రాంగం ఆశించిన స్థాయిలో చర్యలు తీసుకోవడం లేదు. హాస్టళ్లలో సిబ్బంది విద్యార్థులకు మెనూప్రకారం భోజనం పెట్టకపోవడం శాపంగా మారుతోంది. కొన్నిచోట్ల కలుషిత ఆహారం వల్ల విద్యార్థులు అనారోగ్యం పాలవుతున్నారు. కుళ్లిపోయిన కోడిగుడ్లు, నాణ్యతలేని ఆహారం అందిస్తూ అందిన కాడికి దోచుకుంటున్నారు. సంబంధిత ఆహార సరఫరా కాంట్రాక్టర్లు, సిబ్బంది మిలాఖత్ కావడం అధికారులు పట్టించుకోకపోవడంతో ఇష్టారాజ్యంగా తయారైంది. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు కాచి చల్లార్చిన నీరు తాగాలని వైద్యులు సూచించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వల్ల వివిధ రకాల సీజన ల్ వ్యాధులు ప్రబలే అవకాశం అధికంగా ఉందన్నారు. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# జగన్ తిరుమల రాకుండా అడ్డుకోలేరు

### డిక్లరేషన్ కోరే హక్కు టిటిడికి లేదు
### టిటిడి మాజీ ఛైర్మన్ భూమన మండిపాటు



తిరుపతి : జగన్‌ను అడ్డుకునే హక్కు ఎవరికీ లేదని టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. డిక్లరేషన్ అడిగితే ఈ ప్రభుత్వ పతనం ఖాయమనిహెచ్చరించారు. జగన్ డిక్లరేషన్ ఇవ్వకపోతే దర్శనానికి అనుమతి లేదనే హక్కు టీటీడీకి లేదని స్పష్టం చేశారు. ఎవరైనా శ్రీవారిని దర్శించుకోవచ్చని సనాతన ధర్మం చెబుతోందని తెలిపారు. అలాంటిది ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పట్టు వస్త్రాలు సమర్పించిన జగన్‌ను డిక్లరేషన్ అడగడం దారుణమని విమర్శించారు. జగన్ డిక్లరేషన్‌పై ఇంత రాద్ధాంతం జరిగినా చంద్రబాబు మాట్లాడటం లేదని భూమన కరుణాకర్ రెడ్డి విమర్శించారు. డిక్లరేషన్ వెనుక రాజకీయ కుట్ర ఉందని తెలిపారు. ప్రభుత్వం ఎంత నిర్బంధిస్తే అంత పైకి లేస్తామని హెచ్చరిం చారు. చంద్రబాబు పాశవిక విధానాలను వ్యతిరేకిస్తూనే ఉంటామని భూమన తెలిపారు. చంద్రబాబు వెయ్యి నాలుకల ధోరణిని ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. వైఎస్ జగన్ తిరుమల పర్యటన ఆసక్తి రేపుతోన్న వేళ.. టీటీడీ మాజీ ఛైర్మన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత భూమన కరుణాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.. అసలు వైఎస్ జగన్ ను డిక్లరేషన్ అడిగే హక్కు టీటీడీకి లేదన్నారు. ఐదుసార్లు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన వ్యక్తిని ఎలా అడిగుతారు డిక్లరేషన్ అని నిలదీశారు.. టీటీడీ డిక్లరేషన్ అడిగితే ఈ ప్రభుత్వం పతనం ప్రారంభం అయినట్లే అవుతుందన్నారు.. ఇక, సోనియా గాంధీ డిక్లరేషన్ పెట్టలేదు.. దానికి సాక్షం నేనే అన్నారు.. తిరుమలకు నడిచివెళ్లే అడిగే అధికారం కూడా టీటీడీకి లేదన్నారు.. కానీ, వైఎస్ జగన్ కాలినడకన తిరుమల వెళ్తారని ఎక్కడా చెప్పలేదని స్పష్టం చేశారు.. ఒక భక్తుడిగా వెంకన్న క్షేత్రానికి జగన్ వస్తున్నారు.. దర్శినానికి వస్తుంటే అడుగు అడుగునా ఆటంకం సృష్టిస్తున్నారు.. చంద్రబాబు చెప్పినట్లు పోలీసులు మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులను హౌస్ అరెస్ట్ చేశారు.. నగర వైసీపీ నేతలను, కార్యకర్తలు బెదిరిస్తున్నారు.. భయభ్రాంతులకు గురి చేస్తూ నోటీసులు ఇచ్చారు.. అసలు జగన్ అంటే ఎందుకు చంద్రబాబుకు భయం అని ప్రశ్నించారు.. భగవంతుని పట్ల అంతంతమాత్రమే నమ్మకం ఉన్న సూడో మనుషులు.. జగన్ డిక్లరేషన్ ఇవ్వాలని చేబుతున్నారని భూమన దుయ్యబట్టారు.. హిందూ ధర్మానికి విరుద్ధంగా కూటమి నేతలు వ్యవహరిస్తున్నారు. ఐదు సార్లు సీఎం హోదాలో స్వామివారికి పట్టు వస్త్రాలు జగన్ సమర్పించారని గుర్తుచేశారు.. లడ్డూ ఘటనలో డిఫెన్స్‌లో పడిపోయి ఇలాంటి పనులు చేస్తున్నారని మండిపడ్డారు.. పూజలు కూడా చేయకుండా ఇంటిలోనే ఉండాలని వైసీపీ నేతలను అడ్డుకుంటున్నారు. వైసీపీ నేతలు పూజలు కూడా చేయకూడదా? ఎందుకు మీకు అంతా భయం..? అని నిలదీశారు.. 40 శాతం ఓట్లు సాధించిన జగన్ వెంటా ఎవరు లేరని చెప్పడానికి కూటమి నేతలు ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా చేశారు.. అది జరగని పని.. వ్యక్తిగత రాజకీయాల్లోకి దేవుడిని తీసుకుని రాకండి. చంద్రబాబు ఒకటి చేబితే.. పవన్ కల్యాణ్ మరొకటి చెబుతాడు.. హైందవ ధర్మాన్ని పవన్ ఒక్కడే కాపాడేవాడిలా మాట్లాడుతున్నాడు అంటూ ఎద్దేవా చేశారు..వైఎస్ జగన్ తిరుమల వస్తుంటే ఇప్పుడు పవన్ కల్యాణ్ సన్నాయి నొక్కలు నోక్కుతున్నాడు.. మేమే హిందువులు అన్నట్లుగా బీజేపీ నేతలు మాట్లాడుతు న్నారని భూమన అన్నారు. సనాతన ధర్మం పై మాకు విశ్వాసం ఉంది? చంద్రబాబు స్వయంగా జగన్ రావాలని ఆహ్వానం పంపాలి. జగన్ ను అడ్డుకుంటే సనాతన ధర్మాన్ని వ్యతిరేకించినట్లే.. దీని వెనుక రాజకీయ కుట్ర ఉందన్నారు.. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించిన జగన్ స్వామివారిని దర్శనం చేసుకునే వెళ్తారని స్పష్టం చేశారు.. చంద్రబాబు సైలెంట్ గా ఉండి మిత్ర పక్షాలను, పోలీసులను రెచ్చగొడుతున్నారు. నిన్నటి వరకు లడ్డూతో డైవర్షన్ పాలిటిక్స్ చేశారు.. లడ్డూలో పస తగ్గడంతో ఇప్పుడు డిక్లరేషన్ అంటూ మొదలెట్టారు అంటూ భూమన కరుణాకర్‌రెడ్డి మండిపడ్డారు..


# పోషకాలు మిన్నగా ఉన్న నల్లవరి రకం

### ఖమ్మం రైతులకు లాభాలు తెస్తున్న పంట

ఖమ్మం : మన జీవన విధానంలో మార్పులు వచ్చినట్టే.. ఇప్పుడు సాగులోనూ 'కాలా'నుగుణంగా వచ్చిన ఛేంజ్ ఇది! కాలాబాత్ అనే పిలిచే ఈ వరిని వల్లాపురంలో ఓ ఔత్సాహిక రైతు సాగు చేస్తున్నాడు. వైరా మండలం వల్లపురానికి చెందిన తుమ్మల రాణాప్రతాప్ బ్లాక్ రైస్ సేద్యం చేపట్టారు. బ్లాక్ రైస్‌ను పూర్వ కాలంలో చక్రవర్తులు, వారి కుటుంబ సభ్యులు తినేందుకే ఉపయోగించే వారని ప్రతీతి. అందుకే వీటికి చక్రవర్తుల బియ్యం అనే పేరు వచ్చింది. సాధారణ వరి కంటే బ్లాక్ రైస్ రకానికి చెందిన వరి ఎకరానికి పది నుంచి పదిహేను బస్తాలు మాత్రమే దిగుబడి వస్తుంది. నల్లబియ్యంలో కాలాబట్టి/ మణిపూర్ బ్లాక్/ సుగంధభరితం/ రత్నచోడి/ నవారా నారాయణ కామిటి వంటి రకాలున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీపీటీ 5,204 రకం వరినే రైతులు ఎక్కువగా సాగు చేస్తుంటారు. బీపీటీ సాంబలో గ్లైసిమిక్ ఇండెక్స్ జీఐ వాల్యూ. 51.42 నుంచి 56.5 శాతం రకా న్ని బట్టి ఉంది. ఈ గ్లైసిమిక్ ఇండెక్స్ ఎక్కువ ఉన్న బియ్యం తరచూ తీసుకోవడం వల్ల ఒంట్లో చక్కెర నిల్వలు పెరిగి మధుమేహానికి దారి తీస్తుంది. దీనికి తోడు పని వత్తిడి, వ్యాయామం లేకపోవడం అనేక జబ్బులు వస్తాయి.నల్లబియ్యం వల్ల ఉపయోగాలేంటంటే..వీటిలో యాంటి ఆక్సిడెంట్లు ఎక్కువ. సూక్ష్మ పోషకాలు చాలా ఎక్కువ. చక్కెర తక్కువ మాత్రమే. పీచు పదార్థాలు, యాంటి సయానిక్ యాక్సిడెంట్‌లు ఎక్కువ. విటమిన్ ఈ పుష్కలంగా లభిస్తుంది. మధుమేహాన్ని తగ్గించడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. టైపు–2 షుగర్ ఉన్న వారికి రక్తంలో ఉన్న చక్కెర శాతాన్ని తగ్గిస్తాయి. క్యాన్సర్‌తో పోరాడతాయి. రక్తనాళాలను శుభ్రపరిచి ఆరోగ్యంగా ఉంచుతుంది. ఒంట్లో కొవ్వు పెరగకుండా చూస్తాయి. శరీరంలో పెరిగే అల్జిమర్స్‌ను అడ్డుకుంటాయి. కాలేయ వ్యాధులు, ఫ్యాట్‌లివర్‌ను తగ్గిస్తాయి. బ్లాక్ రైస్ కంటి ఆరోగ్యానికి కూడా దోహదపడతాయి. దీనిలో ఉండే లాటిన్ జీయా క్సిబిన్ హానికరమైన బ్లూలైట్ తరంగాలను కంటిలోపలే అడ్డుకొని కంటి రెటినాను ఆరోగ్యంగా ఉంచుతాయి. కంటిలో ఏర్పడే శుక్లాలను అరికడతాయి.బ్లాక్ రైస్(వరి రకాలు):తుమ్మల రాణాప్రతాప్ వల్లాపురంలోని ఒక ఎకరం విస్తీర్ణంలో ఎస్56, ఎస్58, రక్తశాలి, కృష్ణ వ్రీహి రకాలను సాగు చేస్తున్నారు. గత ఏడాది రాణాప్రతాప్ ఎకరంలో ఈ నాలుగురకాల వంగడాలను సాగు చేసి 15 క్వింటాళ్ల దిగుబడి సాధించారు. కిలో రూ.200 చొప్పున బ్లాక్ రైస్ విత్తనాలు కొనుగోలు చేసి వెదజల్లే పద్ధతి లో సాగు చేశానని, దిగుబడి ఆశాజనకంగా ఉందని వివరించారు. బీపీటీ 5,204 మాదిరిగా ఉండి (సన్నబియ్యం రకం) 120 రోజుల్లో పంట కోతకు వచ్చే డబ్ల్యూజీఎస్ 1246 వంటి మినికిట్ రకాలు వచ్చే వానాకాలం అందుబాటులో ఉండేలా రైతులకు నూతన రకాలను పరిచయం చేస్తున్నారు. కిలో బ్లాక్‌రైస్‌ను రూ.వంద చొప్పున విక్రయిస్తున్నారు. కేవలం వరే కాకుండా అధిక సాంద్రత విధానంలో పత్తి సాగు చేస్తున్నారు.

# ఎప్పటిపని అప్పడే చేయాలి !

తిరుమల : పనిని వాయిదా వేయడం సరికాదు. ఎప్పటి పని అప్పుడే చేయాలి. పని చేయడానికి కార్యాచరణ కూడ ఆముఖ్యమే. రేపటి పనిని నేడు, నేటి పనిని ఇప్పుడే చేయాలని కార్యదీక్ష కలవాళ్లు అనుకుంటారు. అలా చెయ్యడానికి పూనుకొంటారు. అప్పుడే పనులవేగం పెరుగుతుంది. తక్కువ సమయంలో ఎక్కువ పనులు చేయడానికి వీలవుతుంది. మన జీవితకాలంలో ఏమి సాధించామన్నదే జీవన సాఫల్య గణనలోకి వస్తుంది. అంతేతప్ప, ఎన్నాళ్లు జీవించామనేది లెక్కలోకి రాదు.సమయం విలువ తెలిసినవారు క్షణమైనా వ్యర్థం చెయ్యరు. ప్రతి క్షణాన్నీ ఎలా సద్వినియోగం చెయ్యాలో ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకుంటారు. తాము ఎంచుకున్న రంగంలో మానసికంగా, భౌతికంగా నిమగ్నులై ఉంటారు. ఒక రచయిత, కవి, చిత్రకారుడు భౌతికంగా చేసే కృషి కన్నా ఎన్నో రెట్లు మానసికంగా చేసే భావనాత్మక కృషి ఉంటుంది. నిద్రలో మనసులో మథనం జరుగుతూనే ఉంటుంది. వాటిని చెదిరిపోకుండా పదిలపరచుకోగలిగితే అద్భుత సృజనలుగా ఆవిష్కృతమ వుతాయి. బ్రహ్మ సృష్టికర్త అయితే కళాకారుడు, కవి సృజనకారులు. అయితే, దేనికైనా ప్రాతిపదిక పవిత్రంగా ఉండాలి. భావ ప్రసారంలో స్పష్టత ఉండాలి. అప్పుడే అది ఆశించిన ప్రయోజనాన్ని పొందుతుంది.



ఆధ్యాత్మికం

# ఓదెల మల్లిఖార్జున స్వామి దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

## ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థాన అభివృద్ధికి కృషి చేస్తా ఎమ్మెల్యే విజయరమణరావు





**పెద్దపల్లి, సెప్టెంబర్ 28 ( ది క్రైమ్ న్యూస్ ):** పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ. మల్లికార్జున స్వామి దేవాలయంలోని మదనపు పోచమ్మ ఆలయం చుట్టూ దాతల సహకారంతో నిర్మిస్తున్న ప్రహరీ గోడకు శనివారం రోజున స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు శంకుస్థాపనచేశారు. ముందుగా ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకి అర్చకులు, ధర్మకర్త, మరియు మండలి చైర్మన్, మండలి సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రహరీ గోడ నిర్మాణ దాతలను ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించారు. ధర్మకర్త మండలి సభ్యులు ఎమ్మెల్యే విజయరమణ రావు ని గజమాలతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద పుణ్యక్షేత్రం ఓదెల శ్రీ. మల్లికార్జున స్వామి దేవాలయ అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లి వారి సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. తమ ఇంటి కులం దైవం కూడా మల్లిఖార్జున స్వామీ వారే అనే ఎమ్మెల్యే తెలిపారు. ఓదెల నుంచి పెగడపల్లి అలాగే ఓదెల మల్లన్న ఆలయం మీదుగా రూ. 16 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదన పంపించామని త్వరలోనే ఉత్తర్వులు వెలుపడతాయన్నారు. ఆలయం చుట్టూ డబుల్ రోడ్డు నిర్మించి సెంట్రల్ లైట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధికి ముందుకు వస్తున్న దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా దాతలు ముందుకు వచ్చి ఆలయ తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓదెల మల్లికార్జున స్వామి ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ వారు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు, మల్లిఖార్జున స్వామి వారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయాలి

## మోదీ జన్మదినం సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న బిజెపి రాంగుండం ఇంచార్జి సంధ్యారాణి

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని రామగుండం బిజెపి ఇంచార్జి కందుల సంధ్యారాణి పిలుపునిచ్చారు. ఆపద సమయంలో రక్తం దొరక్క మరణాలు సంభవించడం దురదృష్టకరమని భారతీయ జనతా పార్టీ రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి ఆవేదన వ్యక్తం చేశారు. భారత ప్రధాని నరేంద్రమోదీ పుట్టినరోజు సందర్భంగా చేపడుతున్న సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా శనివారం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో కార్యకర్తలు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ, జాతీయపార్టీ పిలుపు మేరకు అన్ని రాష్ట్రాలలోని అసెంబ్లి నియోజకవర్గస్థాయిలో యువమోర్చా, అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువకులు రక్తదానం చేయకపోవడం వల్ల తలసేమియా, ప్రసవ, గుండె సంబంధిత వ్యాధుల వారికి, ప్రమాదాల సమయంలో అధిక రక్తస్రావం జరిగే పేషెంట్లకి రక్తం లభించక విలువైన ప్రాణాలుపోవడం దురదృష్టకరమన్నారు. రక్తదానం చేయడంవల్ల రోగులకు మేలు చేసిన వారవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. రెడ్ క్రాస్ సౌజన్యంతో రక్తదాన శిబిరం నిర్వహించడం సంతోషకరమని సంధ్యారాణి అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి, తంగెడ రాజేశ్వరరావు, క్యాతం వెంకటరమణ, పోల్సాని సంపత్ రావు, ఒల్లె తిరుపతి, మండల అధ్యక్షులు కారంగుల శ్రీనివాస్, కోదాటి రమణారావు, ఎర్రోళ్ల శ్రీకాంత్, ముంజ రాజేంద్రప్రసాద్, వేల్పుల రమేష్, పూదరి హరీష్ పటేల్, వినయ్, గాదాసి సతీష్, హరీష్, అంజి, తదితరులు పాల్గొన్నారు.



# వీధి కుక్కలకు, పెంపుడు కుక్కలకు ఎప్పటికప్పుడు రేబిస్ నిరోధక టీకాలు ఇవ్వాలి

## - రేకొండ జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ జేరిపోతుల శ్రీనివాస్

**చిగురుమామిడి,(ది క్రైమ్ న్యూస్):** ప్రపంచ రేబిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో పశు వైద్య ఉప కేంద్రం నందు జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ (%జీూూ% ) జేరిపోతుల శ్రీనివాస్ పెంపుడు శునకాలకు రేబీస్ నిరోధక టీకాలను వేశారు. ఈ సందర్భంగా జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ జేరిపోతుల శ్రీనివాస్ మాట్లాడుతూ... వీధి కుక్కలకు, పెంపుడు కుక్కలకు ఎప్పటికప్పుడు రేబీస్ నిరోధక టీకాలు ఇవ్వాలని సూచించారు. వ్యాధితో ఉన్న కుక్క నోటిలోని సొంగలో వ్యాధికారక వైరస్ ఉంటుందని, కుక్క కరచినపుడు పంటి గాటు ద్వారా ఈ వైరస్ వ్యాపిస్తుందన్నారు. ఇది నాడి వ్యవస్థ మీద పనిచేసి పక్షవాతం కలిగించే ప్రమాదం ఉందని...ఊపిరి ఆడక, గుటక పడక మరణిస్తారన్నారు. నీరు తాగాలంటే భయమేస్తుందని, దీనిని హైడ్రోఫోబియాగా గుర్తించి, కరిచిన 10రోజులనుండి కొన్ని నెలలు తర్వాత లక్షణాలు కనిపించేలోపే ముందుజాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. వ్యాధితో ఉన్న కుక్కలు పిచ్చి పిచ్చిగా తిరుగుతూ అడ్డం వచ్చే అన్ని పశువులు, మనుషులను కరుస్తూ ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా వైరస్ ఉన్న కుక్కలు మనల్ని కరచినప్పుడు.. అదే సమయంలో మన శరీరంపై ఏదైనా గాయాలు ఉన్నప్పుడు.. వాటి మీద కుక్కలు నాలుకతో నాకినప్పుడు మన బాడీలోకి ఈ వైరస్ ప్రవేశిస్తుంది. అలాగే ఇతర జంతువుల నుండి కూడా ఈ వైరస్ సోకే అవకాశం ఎక్కువగా ఉంది. అయితే నూటికి 99 శాతం కేవలం కుక్కల ద్వారా మాత్రమే ఈ వ్యాధి సోకుతుంది. అయితే కుక్క కరిచిన ప్రతిసారీ ఈ వ్యాధి రాదు. కేవలం ఏ కుక్కలో అయితే రేబీస్ వైరస్ ఉంటుందో అప్పుడే మనకు సోకుతుందని అన్నారు. రేబీస్ వైరస్ ఉన్న కుక్క కరిచినప్పుడు మనం తగిన సమయంలో వ్యాక్సిన్ తీసుకోకపోతే.. మన గొంతులోని అవయవాలు పెరాలిసిస్ బారిన పడి పని చేయవు. కాబట్టి కుక్క కరిచిన వెంటనే వ్యాక్సిన్ వేసుకోవాలి. అలాగే కుక్క కరిచిన చోట మంచి సబ్బుతో వెంటనే శుభ్రంగా కడుక్కోవాలి. మీకు వీలైతే అయోడిన్ సొల్యూషన్ వేసి కడగాలి. ఇలా చేస్తే రేబీస్ బారిన పడకుండా తప్పించుకోవడానికి అవకాశం ఎక్కువగా ఉంటుందని, కొందరు కుక్క కరిచిన ప్రాంతంలో యాసిడ్ వేయడం.. కాల్చడం వంటి పనులు చేస్తారు. అలా చేయడం వల్ల ప్రతికూల ఫలితాలు ఎక్కువగా ఎదురయ్యే ప్రమాదం ఉంది. ముఖ్యంగా మీ చర్మంపై గాయాలను నేరుగా చేతులతో కడగకూడదు. అలాగే గాయం పెద్దగా ఉన్న సమయంలో కుట్లు వేయకూడదు. అవసరమైతే యాంటి సెప్టిక్ లోషన్ రాయాలని, అలాగే టీటీ ఇంజెక్షన్ తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. గ్రామంలోని పెంపుడు కుక్కలకు ఉచిత యాంటీ రెబీస్ టీకాలు వేశారు.



# కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## - సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సిపల్లి రవీందర్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలోని కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సిపెల్లి రవీందర్ డిమాండ్ చేశారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రవీందర్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలుగా నిర్ణయించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న కనీస వేతనాల జీవోలను సవరించి వెంటనే విడుదల చేయాలని, 8 గంటల పని,వారాంతపు సెలవులు ఇవ్వాలని పని భద్రత కల్పించాలని తదితర డిమాండ్స్ తో సోమవారం రోజున పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేపట్టడం జరుగుతుందని అన్నారు. గత పది సంవత్సరాలుగా కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాలు కనీస వేతనాలు పెంచకుండా కాంట్రాక్టు కార్మికులకు ద్రోహం చేశాయని అన్నారు. నేడు కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు కూడా వేతనాలు పెంచకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని తక్కువ ఖర్చుతో ఎక్కువ శ్రమ చేయించు కోవాలని వారి విధానాలే ఇందుకు కారణం అని అన్నారు. కార్మిక వర్గం గతంలో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులకు యజమానులకు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్ లు తెచ్చాయని వాటిని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు చేసి ఉన్న ఉపాధిని కూడా లేకుండా చేస్తున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో పై డిమాండ్స్ తో సెప్టెంబర్ 30న కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమంలో సంఘాలకతీతంగా కాంటాక్ట్ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎస్. వెంకటస్వామి, ఖాజా,నాయకులు సాగర్,నరేష్,నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతా విగ్రహాన్ని ఎట్టుకెళ్లడం శోచనీయం..!

- ఇలాంటి చర్యలు పునరావృతం కాకూడదు
- ఈ చర్యకు పాల్పడిన వారిని గుర్తించాలి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** గ్రామంలోని పాడి పంటలను ప్రజలను సుభిక్షంగా ఉండేలా ఎల్లవేళలా కాపాడే గ్రామ దేవత విగ్రహాన్ని ఎత్తుకెల్లాడం శోచనీయమని ఆ గ్రామంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు అన్నారు. కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామంలో బొడ్రాయి శిల, భూలక్ష్మి విగ్రహాలను ఏర్పాటు చేసి శతాబ్దానికి పైగా కాలమవు తున్నప్పటికి ఇప్పటికి గ్రామ దేవత విగ్రహాన్ని ఎత్తుకెళ్లిన సంఘటన చోటు చేసుకోలేదాన్నారు. గ్రామ ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా గ్రామ దేవత విగ్రహాన్ని అవమాన పర్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా గ్రామంలో గ్రామ దేవతల ఆలయాలు ఉన్నాయని రాబోవు కాలంలో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. ఇది ఆకతాయిల పనా..? లేక ఎవరైనా కావాలని చేసిన పనా..? ఇంకేమైనా కారణాలు ఉన్నాయా..? దీనిపై కమాన్ పూర్ పోలీసులు పరిశోధన చేసి ఈ సంఘటనకు కారకులైన వారిని గుర్తించి చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. త్వరలోనే గ్రామంలో కుల సంఘాల పెద్దలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ ముఖ్యలతో రాజకీయాలకు అతీతంగా ఒక ప్రత్యేక సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకుంటామని వెల్లడించారు. ఈ విలేకర్ల సమావేశంలో జూలపల్లి గ్రామ వివిధ రాజకీయ పార్టీల నాయకులు పోలుదాసరి సాయి కుమార్, చొప్పరి తిరుపతి, బొమ్మగాని అనిల్ గౌడ్, మారబోయిన ముత్యాలు, బర్ల సదానందం, ఎలాబోయిన రామ్మూర్తి, ఇరుగురాల తిరుపతి, ఇరుగురాల కుమార్ లు పాల్గొన్నారు.

# తొర్రూర్ పోలీస్ స్టేషన్ను సందర్శించిన ఎస్పీ

- డయల్ 100 ఫోన్ రాగానే ఘటనా స్థలానికి చేరుకోవాలి..
- జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28(ది క్రైమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ శనివారం తొర్రూర్ సర్కిల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి,పలు కేసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు. డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు .పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ నివారణా చర్యలు చేపట్టాలని తెలిపారు. సైబర్నేరాలబారినపడకుండాఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. 5 అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులను ఒక క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని తెలియజేశారు. వర్టికల్స్ వారీగా అధికారులు మరియు సిబ్బంది తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలని తెలిపారు. అనంతరంఅధికారులుమరియు సిబ్బంది సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ సీఐ జగదీష్, ఎస్.ఐలు ఉపేందర్, రామ్ జీ,ట్రైనీ ఎస్.ఐ కృష్ణ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# జూలపల్లిలో భూలక్ష్మి విగ్రహం చోరీ..!

- పోలీసుల గాలింపులో చెట్ల పొదల్లో లభ్యం
- పునః ప్రతిష్ట చేసిన పంబాల పూజారులు
- ఊరికి అరిష్టం అంటూ ప్రజల ఆందోళన



**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలోని మాజీ సర్పంచ్ బొల్లపెల్లి శంకర్ గౌడ్ ఇంటి ముందు బొడ్రాయి, భూలక్ష్మి విగ్రహాలు కలవు. బొడ్రాయి రాతి శిలతో, కర్రతో చెక్కిన భూలక్ష్మి విగ్రహాన్ని ప్రతిష్టించారు. గత నాలుగేండ్ల క్రితం గ్రామ దేవతల కొలుపు ఉత్సవం నిర్వహించి ఇక్కడ దేవత మూర్థుల విగ్రహాలను నెలకొల్పిన సంగతి తెలిసిందే. గతంలో గ్రామంలో ఎప్పుడు జరగని విధంగా శుక్రవారం రాత్రి భూలక్ష్మి విగ్రహం ప్రతిష్టించిన చోట లేకపోవడాన్ని మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులు గుర్తించారు. భూలక్ష్మి విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ఎట్టుకెళ్ళారని గ్రామంలోని పెద్దలకు మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ సమాచారం తెలియజేశారు. ఈ విషయం గ్రామంలో దావానంలా వ్యాపించడంతో పెద్ద సంఖ్యలో అక్కడి సంఘటన స్థలానికి చేరుకున్నారు. గ్రామ దేవత విగ్రహాన్ని ఎత్తుకెళ్లడం ఊరికే అరిష్టమంటూ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పంభాల పూజారులను గ్రామానికి పిలిపించారు. ఇది ఇలా ఉండగా జూలపల్లి గ్రామంలో భూలక్ష్మి విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్ళారని కమాన్ పూర్ ఎస్. ఐ కొట్టె ప్రసాద్ కు విషయం తెలియజేశారు. ఈ క్రమంలో సంఘటన ప్రదేశానికి చేరుకున్న పోలీసులు సమీప ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టగా సుమారు 20 మీటర్ల దూరంలో గడ్డి వాము ప్రక్కన గల చెట్ల పొదల్లో "భూలక్ష్మి " విగ్రహాన్ని దాచిపెట్టినట్లు గుర్తించారు. విగ్రహం పై ఎట్టుకెళ్లిన వారి వేలి ముద్రలు ఏమైనా లభించే అవకాశం ఉందా అనే విషయం పై పోలీసులు తెలుసుకోగా.. కర్రతో చెక్కబడిన పాత విగ్రహం కావడం వల్ల వేలి ముద్రలు పడే అవకాశం ఉండదని ఉన్నత అధికారులు వెల్లడించారు. గుర్తు తెలియని వ్యక్తులు తీసుకెళ్లిన భూలక్ష్మి విగ్రహం చెట్ల పొదల్లో కనిపించడంతో అక్కడ నుండి పంబాల పూజారులు తీసుకవచ్చి గత ప్రతిష్ట చేసిన ప్రదేశంలోనే తిరిగి పునః ప్రతిష్టాపన కార్యక్రమాన్ని పూజా కార్యక్రమాలతో నిర్వహించారు.

# స్పందన పాఠశాలలో ఎల్లో 'డే' సెలబ్రేషన్స్ ...



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎనిమిదవ కాలనీలోని స్పందన పాఠశాలలో శుక్రవారం నర్సరీ విద్యార్థినీ విద్యార్థులచే ఎల్లో డే వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎల్లో కలర్ ఉండే పండ్లు, కూరగాయలు, వస్తువులు ఒకచోటకు చేర్చి విద్యార్థులకు వాటి యొక్క ఉపయోగాల గురించి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా ఉపాధ్యాయులు వివరించారు. ఇంకా సాంస్కృతిక కార్యక్రమాలు తోపాటు ఆటల పాటలతో ఎంజాయ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సి పాల్ రవీందర్ రావు తో పాటు ఉపాధ్యాయులు వనిత, సునీత సురిజా, సుధారాణి,కృష్ణవేణి, ఆలయ, లక్ష్మి, శ్వేత, అంజలి, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

- **మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ సర్వేక్షన్ 2024 స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పారిశుద్ధ కార్మికులను, సానిటరీ ఇన్స్పెక్టర్లను శాలువలతో పూలమాలతో ఘనంగా సత్కరించి వారికి ప్రశంస పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్, చైర్ పర్సన్ లు మాట్లాడుతూ పట్టణంలోని మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు విధుల పట్ల అవసరమైనటువంటి బూట్లు చేతి గ్లౌజులు, ఆ ఫ్రాన్స్ రాత్రిపూట విధులు నిర్వర్తించే వారికి టార్చిలైట్లు సైతం ఇవ్వడం జరిగిందని దయచేసి అందజేసినటువంటి వస్తువులను విధుల పట్ల ప్రతి ఒక్కరూ ధరించాలని అన్నారు. పారిశుద్ధ కార్మికుల ఆరోగ్యం పట్ల మెగా మెడికల్ క్యాంప్ సైతం నిర్వహించడం జరిగిందని వారి ఆరోగ్యం పట్ల మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ కౌన్సిల్ అనునిత్యం సహా సహకారాలు అందించడం జరుగుతుందని ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు పెద్దపల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ఎంతో ముఖ్యపాత్ర పోషిస్తున్నటువంటి మా కార్మికులను సన్మానించడం ఎంతో గర్వకారణంగా ఉందని అన్నారు. ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నటువంటి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, సిబ్బంది, పారిశుద్ధ కార్మికులకు సానిటరీ ఇన్స్పెక్టర్లకు ప్రత్యేక




ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆకుల వెంకటేష్, ఏఈ సతీష్, టిపిఎస్ వినయ్, జూనియర్ అసిస్టెంట్లు ఆరేపల్లి సురేందర్, దేవానంది రమాకాంత్ సానిటరీ ఇన్స్పెక్టర్లు రామ్మోహన్ రెడ్డి, పులిపాక రాజు, మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# సీఎం అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రం అస్తవ్యస్థం

- **తెలంగాణా ప్రజల చూపు బిజెపి వైపు**
- **టాప్ గేరులో కార్యకర్తల సభ్యత్వ నమోదు**
- **బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు అర్జునరావు**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజాకర్షక పథకాలు వికటించాయని భారతీయ జనతా పార్టీ ఉమ్మడి కరినగర్ జిల్లా మాజీ అధ్యక్షుడు మీసా అర్జునరావు అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని ఎంబి గార్డెన్ లో రెండవ విడత సభ్యత్వ నమోదుపై కార్యకర్తలతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అర్జునరావు మాట్లాడుతూ, హైడ్రా పేరుతో రేవంత్ రెడ్డి పేదప్రజలపై కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజలకు ప్రత్యామ్నాయం చూపించకుండా ఇండ్లను పడగొట్టడం అమానవీయమన్నారు. బడానేతలను, వ్యాపారస్తులను వదిలిపెట్టి పేదవారిపట్ల కర్కషంగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ప్రజల చూపు బిజెపివైపు: ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు చేయడంలో ఘోరంగా విఫలం అయ్యిందని అర్జునరావు విమర్శించారు. దీంతో ప్రజల దృష్టిని మరల్చేందుకు హైడ్రా పేరుతో నాటకాలాడుతున్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన పదినెలల్లోనే పూర్తి వ్యతిరేకతను ఎదురుకొంటోందని, దీంతో ప్రజలు బిజెపి వైపి చూస్తున్నారని పేర్కొన్నారు. టాప్ గేరులో సభ్యత్వ నమోదు: దేశవ్యాప్తంగా బిజెపి నూతన సభ్యత్వ నమోదుకు అనూహ్య స్పందన వస్తోందని, ఇది మోదీ 3.0 పాలనకు నిదర్శనమని అర్జునరావు అభిప్రాయం వ్యక్తం చేశారు. జిల్లాలో సైతం సభ్యత్వ నమోదు జోరుగా సాగుతోందని పెద్దపల్లి పట్టణ, మండల పరిధిలోని 101 బూతులకు గానూ 80 బూతుల్లో సభ్యత్వ నమోదు జరుగుతోందని ఆనందం వ్యక్తంచేశారు. అనంతరం 200 సభ్యత్వాలు చేసిన సీనియర్ నాయకులు బెజ్జంకి దిలీప్ కుమార్, శివంగారి సతీషను సన్మానిచారు. ఈ సమావేశంలో నాయకులు పల్లె సదానందం, పర్శ సమ్మయ్య, తుడి రవీందర్, పెండ్యాల రమేష్, అక్కెపల్లి క్రాంతి కుమార్, పెండ్యాల కరుణాకర్, జంగ చక్రధరరెడ్డి, పెండ్యాల కుమార్, మౌటం నర్సింగ్, పుట్ట రవి, శాతరాజు రమేష్, ఎండి పహీం, మొలుగూరి రాజవీరు, మోర మనోహర్, రేవెల్లి సందీప్, మొండెద్దుల జగన్, శ్రీనివాస్ గౌడ్, మోసం శ్రీధర్, ఉపేందర్, స్వతంత్ర కుమార్, కొమిరిశెట్టి రమేష్, బొంకూరి సాగర్, కనుకుంట్ల స్వామి, మెరుగు రవిందర్, చాట్ల కొండల్, వేల్పుల వెంకటేష్, కాసనగొట్టు విజయ్, మంథని క్రిష్ణ, బండ కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చమ్మ మరణం పట్ల సంతాపం తెలిపి నివాళులర్పించిన ఎం.పి ఈటేల రాజేందర్, కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు





**కూకట్ పల్లి సెప్టెంబర్ 28 (ది క్రైమ్ న్యూస్):** కూకట్‌పల్లి లోని యాదవబస్తీలో నివాసం ఉండే బుచ్చమ్మ అనే మహిళ తన పిల్లలకు ఇచ్చిన ఇళ్లను హైడ్రా కూల్చేస్తారన్న భయంతో శుక్రవారం తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందన్న విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మల్కాజిగిరి నియోజకవర్గ పార్లమెంట్ సభ్యుడు ఈటేల రాజేందర్, బీజేపి కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు లు శనివారం బుచ్చమ్మ నివాసానికి వచ్చి ఆమె పార్థివదేహానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం మాట్లాడుతూ ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని వారికి అండగా తాము ఉంటామని భరోసా ఇచ్చారు. హైడ్రా అనవసరంగా ఒక ఆడబిడ్డ నిండు ప్రాణాన్ని తీసుకుందని, ప్రభుత్వ పనితీరు పేద మధ్యతరగతి ప్రజల విషయంలో కక్షపూరితంగా, నిరంకుశంగా ఉందని, బడాబాబులకు కొమ్ము కాస్తున్నారని, పక్షపాత ధోరణ వహిస్తుందని హైడ్రా పై మండి పడ్డారు. హైడ్రా బాధితులకు తాము అండగా ఉంటామని వారికి న్యాయం జరిగే వరకు?పోరాడుతామని ఈటెల రాజేందర్ తెలిపారు. కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శారద శరన్నవరాత్రి మహెూత్సవాల ఆహ్వాన పోస్టర్ ఆవిష్కరణ...



**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్28(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ పట్టణం కిసాన్ నగర్ లోని పరివార సమేత శ్రీ శ్రీ శ్రీ విజయ దుర్గా దేవి ఆలయంలో శ్రీ శారద శరన్నవరాత్రి ఉత్సవ ఆహ్వానం పేరిట రూపొందించిన పోస్టర్లను వేద పండితులు పురాణం మహేశ్వర శర్మ , దేవాలయ కమిటీ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. అక్టోబర్ 3 నుండి 12వ తేదీ వరకు దేవాలయంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరికి ఆహ్వానం పలుకుతున్నట్టు ఆలయ కమిటీ బాధ్యతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు రామ్ శంకర్, సుధాకర్, ఆకుల నరేష్, ఇసపల్లి మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలి

- వరద ప్రభావిత ప్రాంతాల్లో మరమ్మత్తు పనులు వెంటనే పూర్తి చేయాలి
- వివిధ ఇంజనీరింగ్ విభాగాల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలో వివిధ ఇంజనీరింగ్ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు ప్రాధాన్యత క్రమం ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వివిధ ఇంజనీరింగ్ విభాగాల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై సమీక్షించారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీరాజ్ శాఖ, తెలంగాణ స్టేట్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ క్రింద మన జిల్లాలో చేపట్టిన పనుల , వాటి పురోగతి వివరాలను అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో చివరి దశకు చేరుకున్న అభివృద్ధి పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ వాటిని పూర్తి చేసి ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సూచించారు. వరద ప్రభావితం వల్ల మరమ్మత్తులకు గురైన రోడ్లు, ఇతర మౌలిక వసతుల మరమ్మత్తుల నిమిత్తం మంజూరు చేసిన నిధులను వినియోగించుకొని ఆ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మన జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన టాయిలెట్ల నిర్మాణం, మరమ్మత్తు పనులు వేగవంతంగా పూర్తి కావాలని అన్నారు. ఈ సమావేశంలో టి.ఎస్.ఈ.డబ్ల్యూ.ఐ.సి ఈఈ అనిత, ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబూ, ఈఈ ఆర్, బీ భావ్ సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖని నారాయణ పాఠశాలలో మాస్టర్ ఒరేటర్ కాంటెస్ట్ సీజన్-5 కి రంగం సిద్ధమైంది



గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్): నారాయణ పాఠశాలల జిఎం గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు డిపార్ట్మెంట్ ఆఫ్ సాఫ్ట్ స్కిల్స్ ఆధ్వర్యంలో జరగబోతున్న ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏజిఎం చైతన్య రావు హాజరయ్యి పోస్టర్ లాంచ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏజిఎం చైతన్య రావు మాట్లాడుతూ పోస్టర్ లాంచ్ ఒక ఉల్లాసకరమైన ప్రయాణానికి నాంది పలికింది, ఇక్కడ యువ మనస్సులు వారి స్వర నైపుణ్యాన్ని, ఆలోచనలను వ్యక్తపరుస్తారు అని అన్నారు. ఈ ప్రతిష్టాత్మక పోటీ విద్యార్థులకు వారి స్వరాన్ని కనుగొనడానికి, వారి పబ్లిక్ స్పీకింగ్ నైపుణ్యాలను మెరుగు పరుచుకోవడానికి, నమ్మకమైన సంభాషణ కర్తలుగా మారడానికి వారికి శక్తినిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ జోన్ ప్రిన్సిపల్స్ రజిని, భాస్కర్ రెడ్డి, గట్ల ప్రకాష్, కవిత, జిమెల్, రమ్య, జోనల్ కోఆర్డినేటర్స్ ప్రవీణ్ కుమార్, శ్రావణి, రవళి ప్రియ, ఆర్ ఐ, సత్యం రావు, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ ఇమ్రాన్ పాల్గొన్నారు.

# ఆల్ఫోర్స్ విద్యార్థులకు రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన





**కరీంనగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 28 (ది క్రైమ్ న్యూస్):** అల్ఫోర్స్ ఇ-టెక్నో బాలికల పాఠశాలలోని 8, 9 తరగతి విద్యార్థులకు రోడ్డు భద్రత - వాహన నియంత్రణలు, సూచనలపై అవగాహన పెంపొం దించడానికి జువ్వాడి చొక్కారావు పిల్లల ట్రాఫిక్ పార్కులో శిక్షణా యాత్రను నిర్వహించడం జరిగింది. ఈ సందర్శనలో విద్యార్థులు, రోడ్డు భద్రతా నిబంధనలు,డ్రైవింగ్ లైసెన్స్ పొందే విధానం,వాహనాల నమోదు తెలుసుకున్నారు అంశాలపై విలువైన సమాచారం ప్రత్యక్షంగా ఆర్. టి. ఓ. అధికారులతో జరిగిన సమావేశం ద్వారా వాహన దారులకు, వాహన చోదకులకు రవాణా చట్టాలను అమలు చేయడంలో రోడ్డు నియమాలను క్రమబద్దం చేయడంలో చేసే పాత్రను విద్యార్థులు తెలుసుకున్నారు. ఈ సందర్శన విద్యార్థుల్లో రోడ్డు భద్రతా పరిరక్షణపై అవగాహన పెంపొందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముగిసిన హకథాన్ పోటీలు





**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో గత రెండు రోజులుగా జరుగుతున్న హకథాన్ పోటీలు శనివారం విజయవంతంగా ముగిశాయి. ఇట్టి పోటీల్లో కళాశాలకు చెందిన 84 మంది విద్యార్థులు 14 గ్రూపులుగా విడిపోయి తమ ప్రాజెక్టులకు సంబందించిన ఆలోచనలను జ్యూరీలకు వివరించారు. 20 గంటల పాటు ఏకదాటిగా సాగిన పోటీల్లో విద్యార్థులు ప్రాజెక్టులకు సంబందించిన విలువైన ఆలోచనలను వెల్లడించారు. జాతీయ స్థాయిలో జరిగే స్మార్ట్ ఇండియా హకథాన్ షోటీలకు సన్నద్ధం కావడానికి, విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శించడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని ముగింపు కార్యక్రమంలో పాల్గోన్న ప్రిన్సిపల్ చెరుకు శ్రీధర్రెడ్డి అన్నారు. ఇలాంటి కార్యక్రమాల్లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గోని తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్పిఓసి డాక్టర్ప్ తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జ్యూరీలుగా కె శ్రీనివాస్రావ్, జి శ్రీధర్, వంశీకృష్ణ, రాజు, మహిపాల్, రంజిత్, విద్యార్థుల సమన్వయకర్తలు సందీప్, వివేక్ తదితరులు పాల్గోన్నారు.

# చదువు లోనే కాకుండా క్రీడల్లోను ఉన్నత శిఖరాలని అధిరోహించాలి

- డిపిఎల్-9 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన దుద్దిళ్ళ శ్రీను బాబు







**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** కాటారం మండలం దన్వాడ గ్రామంలో యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీపాద స్మారక డిపిఎల్ - 9 మెగా క్రికెట్ టోర్నమెంట్ నీ శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీను బాబు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని అందుకు వారి తల్లిదండ్రులు కూడా సహకరించాలని శ్రీను బాబు కోరారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగించడమే కాకుండా వ్యక్తిత్వాన్ని పెంపొందిస్థాయని తెలిపారు. యువత చెడు అలవాట్లకి దూరంగా ఉండి చదువు లోనే కాకుండా క్రీడల్లోను ఉన్నత శిఖరాలని అధిరోహించి తమ తల్లిదండ్రులు, మన ప్రాంతం గర్వపడేలా కష్టపడలని సూచించారు. క్రీడల వలన మానసిక ఒత్తిడిని తగ్గించే అవకాశం ఉంది కావున అందరు సాధ్యమైనంత వరకు ఎ క్రీడలో అయిన రోజులో కొంత సమయం కేటాయిస్తే ఆరోగ్యవంతంగా జీవించవచ్చని తెలిపారు.

# పిల్లలందరికీ అవసరమైన పోషకాలు అందించేందుకు పటిష్ట చర్యలు

- ప్రతి బుధవారం అంగన్వాడి కేంద్రాల్లో పోషక లోపం పిల్లల తల్లితండ్రులతో సమావేశం
- పోషక లోపం పిల్లల బాలామృతం ప్లస్ తప్పనిసరిగా అందించాలి
- నందన గార్డెన్స్‌లో నిర్వహించిన పోషణ్ మహా 2024 జిల్లా స్థాయి సమావేశంలో స్థానిక ఎమ్మెల్యేతో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష








**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పిల్లలందరికీ అవసరమైన పోషకాలు అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలోని నందన గార్డెన్స్ లో నిర్వహించిన పోషణ్ మహా 2024 జిల్లా స్థాయి సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి పాల్గొన్నారు. పోషణ్ మహా కార్యక్రమంలో భాగంగా నందన్ గార్డెన్స్ లో నిర్వహించిన గర్భిణులకు శ్రీమంతం, పసిపిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమాల్లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, ప్రతి పిల్లవాడి ఎత్తు, బరువు పరిశీలించి సరైన వివరాలు నమోదు చేయాలని, పోషక లోపాలు ఉన్న పిల్లలకు బాలామృతం తప్పనిసరిగా అందజేయాలని కలెక్టర్ అంగన్ వాడి టీచర్లకు సూచించారు. ప్రతి బుధవారం పోషక లోపం ఉన్న పిల్లల తల్లి తండ్రులతో పిల్లల అందించాల్సిన పోషకాహారం, పాటించాల్సిన శుభ్రత పై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో అనాథ పిల్లలు, సెమీ ఆర్ఫన్ పిల్లల జాబితా ఉంటే సేకరించి సమర్పించాలని అన్నారు. అంగన్ వాడి టీచర్లు చేసే కృషి ప్రతి ఒక్కటి గమనిస్తున్నామని, బాగా పని చేసే వారికీ తప్పనిసరిగా మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే గుడ్ల నాణ్యతను పరిశీలించాలని, నాణ్యత లేని, సైజ్ తక్కువ ఉన్న గుడ్లను తిరస్కరించాలని కలెక్టర్ తెలిపారు. పాలు, పప్పు సరఫరా మొదలగు అంశాలలో ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. గర్భిణీ స్త్రీలకు అనేమియా ఉంటే అవసరమైన పోషకాహారం, మందులు అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అంగన్ వాడి కేంద్రాలను పూర్వ విద్యా కేంద్రాలుగా మారుతున్నాయని, కర దీపిక, ప్రియదర్శిని ప్రకారం పిల్లలకు ఆట పాటలతో బోధన అందించాలని అన్నారు. ప్రతి రోజు అంగన్ వాడి కేంద్రాలలో నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం బోధన జరగాలని అన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలో అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనం నిర్మించేలా అనువైన స్థలం గుర్తించి కేటాయించాలని జిల్లా కలెక్టర్ ను కోరుతున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేసే బాధ్యతను తాను తీసుకుంటున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, పసి పిల్లలకు పౌష్టికాహారం సజావుగా అందజేయాలని అన్నారు. సమాజంలో తల్లిదండ్రులు, గురువులకు అత్యధిక ప్రాధాన్యత ఉంటుందని, పసి పిల్లలకు అంగన్వాడీ టీచర్లకు తొలి గురువులు అవుతారని, ఆ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని విధులు నిర్వహించాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ సభ్యురాలు కే.రేవతి, పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, సిడిపిఓ లు, అంగన్ వాడి టీచర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గార్ల మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన...

## - ఆకస్మిక తనిఖీలు..







**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28(ది క్రైమ్ న్యూస్):** జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాలోని గార్ల మండలంలో శనివారం విస్తృత ఆకస్మిక పర్యటనలు చేశారు. గుంపెళ్లగూడెం, అంగన్వాడి కేంద్రం, మెడికల్ క్యాంపు, గార్ల మండల కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్, జిల్లా పరిషత్ హై స్కూల్, ఎస్సీ బాయ్స్ హాస్టల్, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, పల్లె దవాఖాన, ములకనూరులోని జిల్లా పరిషత్ హై స్కూల్, మండల ప్రజా పరిషత్ హై స్కూల్, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీలకు, బాలింతలకు, పౌష్టిక ఆహారం లోపం కలిగిన పిల్లలకు, పౌష్టిక ఆహారం అందించాలని, షెడ్యూలు ప్రకారం వారికి కావలసిన పౌష్టిక ఆహారాన్ని (న్యూట్రిషన్ ఫుడ్) అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలో సీజనల్ వ్యాధులకు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అందుకు అనుగుణంగా వైద్య క్యాంపులు నిర్వహించాలన్నారు. ఇంటింటి సర్వే నిర్వహించి ఫీవర్ తో బాధపడుతున్న వారి వివరాలు సేకరించి వారికి మందులు అందించాలని, ముందస్తు అవగాహన కల్పించాలని అన్నారు, వసతి గృహాలలో మెనూ ప్రకారం బ్రేక్ ఫాస్ట్ భోజనం అందించాలని సంబంధిత వార్డెన్లు, ప్రిన్సిపల్స్ ,నిత్యం పిల్లలను గమనిస్తూ ఉండాలని, వైద్య ఆరోగ్యశాఖచే వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు నాణ్యమైన, మధ్యాహ్నం భోజనం, త్రాగునీరు, విద్యుత్ అంతరాయం లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు అందించాలన్నారు, మన ఊరు- మనబడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అన్ని పనులను వెంటనే పూర్తి చేయాలి అన్నారు. పాఠశాలల్లోని క్లాస్ రూమ్, వంట గదులను, డైనింగ్ హాల్, తనిఖీ చేసి పరిశుభ్రంగా ఉంచుకోవాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలో వైద్యం, విద్య, ఆరోగ్యం, సానిటేషన్, లపై ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు పక్క ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని, ఈ కార్యక్రమాల నిర్వహణ, పర్యవేక్షణ కోసం జిల్లా స్థాయి అధికారులను మండలాలకు ప్రత్యేక అధికారులుగా నియమించి నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబంధిత వైద్య సిబ్బంది, స్త్రీ సంక్షేమ శాఖ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్స్ తదితరులు ఉన్నారు.

# డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి..

- మీడియా కమిషన్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలి
- డిఎంజెయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్

**మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 28(ది క్రైమ్ న్యూస్):** డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమస్యలు తక్షణమే పరిష్కరించి మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్ డిమాండ్ చేశారు. శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక విశ్రాంతిభవంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జాతీయ నాయకులు చంద శ్రీనివాస్ తో కలిసి మాట్లాడుతూ.. డిజిటల్ మీడియా జర్నలిస్టుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ కార్డు ఇవ్వాలన్నారు. జర్నలిస్టుల సామాజిక భద్రతకై మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. త్వరలో డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా యూనియన్ జిల్లా స్థాయిలో నిర్మాణం చేపడతామన్నారు. ఈ సమావేశంలో డిఎంజేయు జిల్లా నాయకులు మహేష్, మధు, పవన్, శ్రీనివాస్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.



# భూ కబ్జాదారుల ఆక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకోవాలి

- మంథనిమున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్‌కు వినతి పత్రం అందజేసిన ప్రజాసంఘాల నాయకులు





**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** మంథని పట్టణంలో గల శ్రీపాద కాలనీ, పట్టణ శివారులో గల గౌడ్స్, పద్మశాలి సామాజిక వర్గాలకు కేటాయించిన ఫ్లాట్లలో ఎలాంటి పట్టాలు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై సమగ్ర విచారణ జరిపి అక్రమ నిర్మాణాలను కూల్చివేసి నిజమైన నిరుపేదలైన అర్హులైన వారికి స్థలాలు కేటాయించాలని కోరుతూ ఈరోజు మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమ కి, మున్సిపల్ కమిషనర్ మనోహర్ కి సిపిఎం డివిజన్ కార్యదర్శి బూడిద గణేష్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ డిపిటెడ్ ఎంపీ బూడిద తిరుపతి, సిపిఎం డివిజన్ కార్యదర్శి బూడిద గణేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బావు, రవి తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులకు దీటుగా రైతులకు రుణాలు

- చిగురుమామిడి సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి



**చిగురుమామిడి,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల సహకార సంఘం అర్ధ వార్షిక మహాసభను చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి అధ్యక్షతన శనివారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రైతులకు దాదాపుగా 11కోట్ల 50లక్షలు రూపాయలను దీర్ఘ కాలిక,స్వల్ప కాలికఋణాల రూపంలో అందించామని పేర్కొన్నారు. గత యాసంగి సీజన్‌ల్లో ప్యాడిసెంటర్ల ద్వారా 1,40,528.40 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసామన్నారు. రైతులు కోళ్ల పరిశ్రమకు, పాడి పరిశ్రమకు, ఇతర వ్యాపారాలకు ఋణాలు తీసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని సూచించారు. అలాగే రైతులు సంఘం ద్వారా అందించే ఎరువులు, విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సంస్థ ద్వారా గునుకులపల్లిలో నిర్మిస్తున్న పెట్రోల్ బంక్,మండల కేంద్రంలోని కార్యాలయంపైన నిర్మించిన మొదటి అంతస్థు నిర్మాణాలు దాదాపుగా పూర్తయ్యాయని, త్వరలోనే వాటిని ప్రారంభిస్తామని తెలిపారు. రైతులు తీసుకున్న ఋణాలను సకాలంలో చెల్లించి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలని చైర్మన్ రమణారెడ్డి కోరారు. ఈ సమావేశంలో సంఘ ఉపాధ్యక్షులు కరివేద మహేందర్ రెడ్డి,నోడల్ ఆఫీసర్ వనజ, సంఘం డైరెక్టర్లు చాడ శ్రీధర్ రెడ్డి, అందే స్వామి, చిటుమల్ల శ్రీనివాస్, ముద్రకోల రాజయ్య, పోతరవేని శ్రీనివాస్ యాదవ్, పెరాల లక్ష్మి, మాచమల్ల లక్ష్మి, బండి లక్ష్మి, సొసైటీ సీఈఓ నర్సయ్య, సంఘ సభ్యులు, రైతులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నవజాత శిశు యూనిట్‌లో అవసరమైన పరికరాల ఏర్పాటుకు చర్యలు

- మాత శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** నవజాత శిశు యూనిట్ లో అవసరమైన పరికరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఉన్న మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ డైరెక్టర్ అర్చన సురేష్ తొ కలిసి పరిశీలించారు. ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న నవజాతు శిశువుల ప్రత్యేక విభాగాన్ని కలెక్టర్ పరిశీలించారు. నవజాతు శిశువుల సంరక్షణ యూనిట్ లో అవసరమైన పరికరాల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నవజాత శిశువుల సంరక్షణ యూనిట్ లో అవసరమైన 25 నుంచి 30 లక్షల గల పరికరాలను తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూపు సహకారంతో సిఎస్ఆర్ లో భాగంగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రీతి, ప్రాజెక్టు మేనేజర్ మేరీ, నల్ల ఫౌండేషన్ నల్ల మనోహర్ రెడ్డి,జిల్లా సుపరెండెంట్ డా.శ్రీధర్, ఆర్.ఎం.ఓ.డా.రవీందర్, సీనియర్ పిల్లల వైద్యులు డా.వాసుదేవ రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది, పాల్గొన్నారు.

# ఘనంగా వైరా ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు

- మిట్టపల్లి కిరణ్ కుమార్ జన్మదిన వేడుకలు





**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** వైరా ఆర్యవైశ్య మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ జన్మదిన వేడుకను శనివారం ఘనంగా నిర్వహించారు.. వైరాలోని వాసవి కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య పెద్దలు ప్రముఖులు కిరణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా కేకును కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అంతేకాక శాలువాతో సత్కరించారు.. ఈ సందర్భంగా ఆర్యవైశ్య ప్రముఖులు వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ భూమాత కృష్ణమూర్తి తోపాటు పలువురు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు పదవి ఎన్నిక తర్వాత మొట్టమొదటి పుట్టినరోజు కావటం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుందని, ఆర్యవైశ్యుల కోసం వారి అభివృద్ధి కోసం ఉన్నతి కోసం పాటుపడాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందని అందుకు గాను సంపూర్ణ ఆరోగ్యం, మరింత మంచి మనసు కుటుంబా అనుకూల పరిస్థితులు మరింత మెరుగ్గా ఉండాలని వాటన్నింటినీ ఆ భగవంతుడు తప్పక ప్రసాదిస్తాడని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.. ఈ సందర్భంగా మిట్టపల్లి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పెద్దల సూచనలతో సలహాలతో యూత్ సభ్యులంతా కలిసి ఆర్యవైశ్యులకు సేవలందిస్తున్నామని.. ప్రస్తుతం మరింత బాధ్యత నాపై ఉందని నాపై నమ్మకం ఉంచి అధ్యక్షునిగా ఎన్నిక చేసిన వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం పాటుపడతానని పుట్టినరోజున తెలిపారు ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ భూమాత కృష్ణమూర్తి, నూకల ప్రసాద రావు, శ్రీ కోదండ రామాలయ మాజీ చైర్మన్ మిట్టపల్లి సత్యం బాబు, వనమా చిన్ని మిట్టపల్లి రమణ కొల్లా రాంబాబు నూకల వాసు ఎంద్రపూడి శంకర్ గజ్జల కృష్ణమూర్తి కొణతాలపల్లి సుబ్బారావు, చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్రకు సలహాలు ఇవ్వండి: సిఎం చంద్రబాబు

**అమరావతి,(ది క్రైమ్ న్యూస్):** స్వర్ణాంధ్ర సాధనకు ప్రజల నుంచి సూచనలు ఆహ్వానిస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఈమేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. ప్రజలు తమ అభిప్రాయాలు, సూచనలను పంపవచ్చన్నారు. ఇలా చేసిన అనంతరం అభినందనలను ఇ-సర్టిఫికెట్ ద్వారా అందుకోవచ్చని చెప్పారు. 2047 నాటికి మెరుగైన వృద్ధిరేటు సాధనే లక్ష్యమని తెలిపారు. స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 వైపు ప్రయాణాన్ని ప్రారంభించామని చెప్పారు. ఏపీ భవిష్యత్తు రూపకల్పనకు పౌరుల సూచనలు ఆహ్వానిస్తున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు. ప్రతి సూచనను పరిగణనలోకి తీసుకుంటూ సమష్టిగా స్వర్ణాంధ్రను నిర్మించుకుందామన్నారు.

# ఘనంగా విప్లవ వీరుడు భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు

## - భారత స్వాతంత్రోద్యమంలో అత్యంత ప్రభావశీల విప్లవకారుడు భగత్ సింగ్

## - సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్



**బోడుప్పల్ (ది క్రైమ్ న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఇందిరా నగర్ కాలనీలో మేడిపల్లి మండల సిపిఐ పార్టీ ప్రధాన కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117వ, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి రచ్చ కిషన్ మాట్లాడుతూ భగత్ సింగ్ భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ఉద్యమకారుడని ఢిల్లీ వీధుల్లో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్య పరచాడని.విప్లవం వర్ధిల్లాలి అనే నినాదంతో భారత స్వాతంత్రోద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావశీలి విప్లకారుల్లో అతను ఒక షహీద్ భగత్ సింగ్ గా కొనియాడారు.భగత్ సింగ్ హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ పార్టీ స్థాపన సభ్యుల్లో ఒక్కడని భారత్‌లో బ్రిటిష్ పాలనను వ్యతిరేకిస్తూ విప్లమాత్మక ఉద్యమాలను చేపట్టిన కుటుంబంలో జన్మించి హిందుస్థాన్ గణతంత్ర సంఘం హెచ్ ఆర్ ఏ లో ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ అనతి కాలంలోనే ఎంతో ఎత్తుకు ఒక్కడిగా ఎదిగిన అతను హిందుస్థాన్ సామ్యవాద గణతంత్ర సంఘం హెచ్ ఎస్ ఆర్ ఏ గా మార్చాడని, భారత్, బ్రిటన్ రాజకీయ ఖైదీలకు సమాన హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ జైల్లో 64 రోజులు నిరాహార దీక్షలు చేపట్టాడని అన్నారు.లాహోర్ లో పోలీస్ ఆఫీసర్ హత్యలో పాల్గొన్నందుకు భగత్ సింగ్,రాజ్ గుర్,సుఖదేవ్ లను 24 మార్చి 1931 ఉరిశిక్ష విధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి దండు రమేష్,మహిళా సమాఖ్య మండల కార్యదర్శి సి.హెచ్ మాధవి,బి కే ఎం యు మండల కార్యదర్శి కే మహాలక్ష్మి, రైతు సంఘం మండల కార్యదర్శి మాచర్ల కనకయ్య, అధ్యక్షులు ఉప్పల కొమురయ్య, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి జి నాగరాజు, ఇస్తారి, బొందయ్య, పి ఆండాలు, నర్సమ్మ, జయమ్మ, ఆర్టీసీ కార్మికులు భాస్కర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

## - భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి - భగత్ సింగ్‌కి భారత రత్న ప్రకటించాలి

## - కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం 2020 రద్దు చేయాలి

## - భగత్ సింగ్,పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థి, యువత తమ హక్కుల కోసం ఉద్యమించాలి

## - ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్



**బోడుప్పల్ (ది క్రైమ్ న్యూస్):** భగత్ సింగ్,117వ జయంతి సందర్భంగా పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉప్పల్ డిపో ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ పాల్గొని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ భగత్ సింగ్ పంజాబ్ ప్రాంతంలోని ఖత్కర్ కలాన్ అనే గ్రామంలో 1907 సెప్టెంబర్ 28 న కిషన్ సింగ్,విద్యావతి దంపతులకు జన్మించారని, 3 సంవత్సరాల వయసులో తుపాకీ మొక్కలు నాటిన విప్లవ బాలుడని,20 సంవత్సరాల కాలంలోనే బ్రిటిష్ వారిని గడ గడ లాడించాడని, 23 సంవత్సరాల వయసులోనే భారత మాత దాస్య శృంఖలాల నుండి విడిపించడం కోసం ప్రాణ త్యాగం చేసి,ప్రతి భారతీయుడిలో విప్లవాగ్నిని రగిలించిన యోధుడని అన్నారు.భగత్ సింగ్ అంటేనే ఒక మండే అగ్నిగోళం, జ్వలించే నిప్పుకణిక దేశ స్వాతంత్ర్యం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమాలు కొనసాగించి,దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ఉరికొయ్యను ముద్దాడారని అన్నారు.నిరంకుశ బ్రిటిష్ ప్రభుత్వం వారిని ఉరి తీసిందని, ఉరికొయ్య ముందు ఏ మాత్రం భయపడలేదని.ఆ ధైర్యమే ప్రవాహంలా మారి నేటి తరాలకు చేరిందని,భగత్ సింగ్ స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై విద్యార్థి, యువత పోరాడాలని,నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శి చిన్న,ఎండీ అన్వర్, ఉపాధ్యక్షులు హరీష్, అరవింద్, నాయకులు వెంకట్, రాము, బన్నీ, మనోహర్, ఆదర్శ్, శశిధర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

### బిజెపినేత, న్యాయవాది ఏట్టపు కనకయ్య దాతృత్వం...

# సొంత నిధులతో రోడ్డు పనులు



కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 28(ది క్రైమ్ న్యూస్): కరీంనగర్ జిల్లా గంగాధర మండలం చర్లపల్లి గ్రామ రహదారి ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిని, అస్త్యవస్తంగా మారి రాకపోకలకు ఇబ్బంది పరిస్థితులు ఏర్పడడంతో ఆ గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా నాయకుడు, న్యాయవాది ఎట్టపు కనకయ్య తన సొంత ఖర్చులతో రహదారికి మరమ్మతులు చేపట్టి దాతృత్వాన్ని చాటుకున్నారు. గ్రామానికి వెళ్లే రహదారిలోఉన్నగుంతలన్నింటినీ మట్టి పోసి మూసివేసి తాత్కాలిక మరమ్మత్తులను కనకయ్య చేపట్టి, గ్రామప్రజలకు అండగా నిలిచారు.. ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ తమ అభివృద్ధిని ప్రభుత్వం విస్మరించిందని, ఎందరో ఎమ్మెల్యేలు మారిన, తమ ఊరి తలరాత, భవిష్యత్తు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా గ్రామానికి సరైన రవాణా సౌకర్యం లేక నేటికీ ఇబ్బంది పడే పరిస్థితులు ఉన్నాయని, ముఖ్యంగా విద్యార్థులు చదువుకోడానికి ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్న పట్టించుకునే వారు లేకపోవడం బాధాకరమన్నారు. లోగడ ఎన్నికల ముందు కాంగ్రెస్కు చెందిన నాయకులు గ్రామానికి రోడ్డు వేయిస్తామని చెప్పి గెలిచాక ఊరు మొఖం కూడ చూడడం లేదని విమర్శించారు. అందుకే కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తో మాట్లాడి గ్రామానికి కేంద్ర ప్రభుత్వ నిధులు 15 లక్షలుతో కొంతమేర సీసీ రోడ్డు వేయించడం జరిగిందని తెలిపారు. మిగతా రోడ్డు నిర్మాణానికి కోసం, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవ చూపాలని, రాకపోకలు సక్రమంగా చేపట్టడానికి రహదారి నిర్మాణం కోసం తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులందరూ ముక్తకంఠంతో కోరుతున్నారని ఆయన ఈసందర్భంగా తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామస్తులుపుదరి గంగయ్య, ఎటేపు నర్సయ్య, అజయ్ రెడ్డి, తుది శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### మానేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

#### - ముత్తారం ఎస్సై గోపతి నరేష్




**ముత్తారం.సెప్టెంబర్.28.(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ మిడ్ మానేరు నుంచి వస్తున్న నీటిని దృష్టిలో ఉంచుకొని శనివారం రోజున సాయంత్రం లోయర్ మానేరు డ్యామ్ ప్రాజెక్టు గేట్లు ఎత్తి సుమారు 5 వేల క్యూసెక్కుల నీటిని మానేరులో వదలడం జరుగుతుందని కావున మానేరు వాగు పరివాహక ప్రాంతంలోకి పశువులు,గొర్రెలు, మొదలగునవి వెళ్లకుండా మరియు రైతులు, కాపరులు, చేపలు పట్టేవారు మానేరులోకి వెళ్ళవద్దని సూచించారు. మానేరు పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముత్తారం ఎస్సై గోపతి నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్‌లు కేటాయించాలని తహశీల్దార్‌కు వినతి

## - జర్నలిస్టులు కాని వారిని, అనర్హులను వెంటనే తొలగించాలి

**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలో శనివారం అనర్హులైన జర్నలిస్టులకు ఇచ్చిన డబుల్ బెడ్రూంల పై విచారణ జరిపించాలని స్థానిక జర్నలిస్టుల ఆధ్వర్యంలో తాసిల్దార్ గడీల శ్రీనివాస్‌కి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జర్నలిస్టు ప్రతినిధులు సంయుక్తంగా మాట్లాడుతూ కేంద్రంలోని అన్నారం రోడ్డుకు వెళ్లే మార్గంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం సబ్బండ వర్గాలైన పేద ఎస్సీ ఎస్టీ బీసీ మరియు మైనార్టీ వర్గాల ప్రజల కోసం సర్వేనెంబర్ 117లో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించగా అట్టి ఇండ్లను పేద ప్రజలకు ఇవ్వకుండా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అసెంబ్లీ ఎన్నికల ముందు స్థానిక జర్నలిస్టులకు, అర్హత లేని జర్నలిస్టులకు మరియు రెండోసారి డబల్ బెడ్ రూములు పొందిన జర్నలిస్టులకు ఇవ్వడం జరిగిందని పేర్కొంటూ అదేవిధంగా గత కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావు హయాంలో 12 మంది స్థానిక జర్నలిస్టులకు పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్డిఓ కార్యాలయం పక్కన సర్వేనెంబర్ 304 లోజర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వగా అట్టి స్థలాలలో వారు ఇండ్లను నిర్మించుకోవడం జరిగిందని వాటిని వృధాగా వదిలివేయడంతో అక్కడ పిచ్చి మొక్కలతో మరియు దట్టమైన కంప చెట్లతో నిండి ఉన్నాయని వాటిని సద్వినియోగం చేయక వృధాగా వదిలేయడం జరిగిందని గుర్తు చేస్తూ అదే విధంగా గతంలో శ్రీనివాసరావు హయాంలో డబల్ బెడ్రూంలు పొందిన వారే మళ్లీ 117సర్వే నెంబర్‌లో ఆ12 మంది ఉండడం ఎంతవరకు సమంజసమని ఆరోపిస్తూ ఒక వ్యక్తి ప్రభుత్వం నుండి ఒకేసారి లబ్ది పొందడం జరుగుతుంది గాని రెండోసారి కూడా లబ్ధి పొందడం ఏమిటనివాపోయారు. నిజమైన,నిరుపేద జర్నలిస్టులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం మరియు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకుండా మమ్మల్ని పక్కన పెట్టడం బాధాకరమని ఒకాంతు అసహనాన్ని వ్యక్తం చేస్తూ ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి 117 సర్వే నెంబర్ లో అనర్హులైన జర్నలిస్టులు పొందిన డబల్ బెడ్ రూములను గుర్తించి వారిని తొలగించి నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు అట్టి డబుల్ బెడ్ రూమ్లను అప్పగించాలని స్థానిక జర్నలిస్టు ప్రతినిధులు అధికారులను కోరుచున్నారు. ఈకార్యక్రమంలో జర్నలిస్టు ప్రతినిధులు మహమ్మద్ అమీర్, ధరావత్ రాజేందర్,పెండోట కిషన్,దిలీప్,శ్రీనివాస్‌యశ్వంత్,కార్తిక్, ఎజాస్ తదితరులు పాల్గొన్నారు.



# హక్కుల సాధన పోరాటంలో కలసిరండి

## - కాంట్రాక్ట్ డ్రైవర్లకు సిఐటీయు పిలుపు



**యైటింక్లయిన్ కాలని. (క్రైమ్ న్యూస్):** సింగరేణి కాంట్రాక్ట్ డ్రైవర్లందరికీ లాభాల బోనస్ చెల్లించాలని కోరుతూ, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియూ) జిల్లా కమిటీ సభ్యులు ఉల్లి మొగిలి శనివారం రామగుండం రెండవ డివిజన్ ఓసీపీ.3 ప్రాజక్ట్ మేనేజర్ కు వినతిపత్రం అందించారు. సాయంత్రం ప్రాజక్ట్ కు వచ్చిన ఆయన కాంట్రాక్ట్ కన్విన్స్ డ్రైవర్లను వెంట తీసుకుని ప్రాజక్ట్ మేనేజర్ భరత్ కుమార్ ను కలిసి మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్దా కాలంగా కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనాలు పెరిగాక పోగా, వచ్చే జీతంలో సీఎం పిఎఫ్ పేరుతో ఎనిమిది వేల రూపాయలు కట్ చేసుకొని, జీవో ప్రకారం జీతం ఇవ్వకుండా ఓనర్లు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు ఈ తరుణంలో దీపావళి బోనస్ ని యాజమాన్యం ప్రకటించిన విధంగా డ్రైవర్లందరికీ ఐదు వేల రూపాయలు యాజమాన్యమే కార్మికుల అకౌంట్లోకి జమ చేయాలని కోరారు. ఇక కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం కేంద్ర ప్రభుత్వం పెంచినట్లు గ్రూపులలో మెసేజ్ లు వస్తున్నాయని, ఇది తప్పుడు ప్రచారం బిజెపి, బిఎంఎస్ అనుబంధంగా ఉన్న మీడియా కావాలని కార్మికులను అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు ఎటువంటి వేతన జీవోలు కేంద్ర ప్రభుత్వం ఇవ్వలేదు, 2022 జనవరి నుండి ఇవ్వాల్సిన కనీస వేతన జీవోలను కేంద్ర ప్రభుత్వం ఇవ్వకుండా జాప్యం చేస్తున్నదని దుయ్యబట్టారు. ఇప్పుడు వచ్చినది ఆరు నెలలకు ఒకసారి పెరిగే విడిఎ మాత్రమేనని, సింగరేణి ఏరియాలో పనిచేస్తున్న మనకు, అన్ స్కిల్డ్ కు పెరిగిన వేతనం కేవలం ఒక రోజుకు నాలుగు 4 రూపాయలు మాత్రమేనని వివరించారు. ఇది 1-10-24 నుండి రోజుకు వచ్చేది కేవలం 522 రూ. గాను 526/- పెరిగిందన్నారు. మెసేజ్ లో ఉన్న 26,910 అనేది హైదరాబాదులోని హైలీ స్కిల్డ్ వర్కర్ల కు వచ్చే వేతనాన్ని, కొంత మంది కావాలని కనీస వేతనంగా ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రచారాన్ని సింగరేణిలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులు నమ్మవద్దని, సిఐటియు ఇచ్చిన పోరాటాలలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కాంట్రాక్ట్ డ్రైవర్లను కోరారు. ఇక మెమొరాండం అందించిన వారిలో నాయకులు ఉమా శంకర్, ఆశిష్, సమ్మయ్య, అరుణ్, రవితో పాటు డ్రైవర్లు పాల్గొన్నారు.

# నూతన పైపులైను నిర్మాణం జరిగేనా..?

## - రహదారి విస్తరణలో తెగిపోయిన నల్లా కనెక్షన్లు

## - త్వరితగతిన చేపట్టాలని కోరుతున్న గ్రామస్తులు



**చర్ల, (ది క్రైమ్ న్యూస్):** అధికారుల అలసత్వంతో గుత్తేదారులు గ్రామాల్లో ఇష్టారీతిన పైపులైను నిర్మాణం చేపట్టి రహదారి విస్తరణలో వాటిని తొలగించడం పరిపాటిగా మారింది. మండలంలోని లక్ష్మీ కాలనీ పంచాయతీ పరిధిలోని నాయకుల కాలనీలో చేపట్టిన రహదారి విస్తరణ పనుల్లో గ్రామంలోని మంచినీటి పైప్ లైన్ కనెక్షన్లు పూర్తిగా ధ్వంశమయ్యాయి. గతంలో ఈ పైపులైను నిర్మాణం చేపట్టిన వారు అనాలోచిత నిర్ణయాలతో రహదారి మధ్యన ఏర్పాటు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. అనంతరం గ్రామంలో సిసి రహదారి నిర్మాణం చేపట్టడంతో పైప్ లైన్ పూర్తిగా రహదారి మధ్యలోకి వెళ్లిపోయింది. ఇప్పుడు సిసి రహదారికి ఇరువైపులా విస్తరణ పనులు చేపట్టిన గుత్తేదారునికి అడ్డు రావడంతో నల్లా కనెక్షన్లను పూర్తిగా తొలగించడం జరిగింది. దీంతో గ్రామస్తులకు పూర్తిగా మంచినీటి సరఫరా నిలిచిపోయింది. అధికారుల ముందుచూపు పర్యవేక్షణ లేకపోవడంతో ప్రజాధనం దుర్వినియోగం అవుతోందని దీనిపై సంబంధిత అధికారులు స్పందించి నూతన పైప్ లైన్ నిర్మాణం త్వరితగతిన చేపట్టాలని గ్రామస్తులు కోరారు.


# ఉచిత మెగా వైద్య శిబిరాన్ని విజయవంతం చేయండి

## - డాక్టర్ పుల్ల శ్రీనివాస్



**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని శనివారం రోజున పుల్ల ఫ్యామిలీస్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఈనెల 30వ తారీకున కమలాపూర్ నూతన బస్టాండ్ సమీపంలో నిర్వహిస్తున్నట్లు డాక్టర్ పుల్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ పుల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజల కోసం నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు పుల్ల ఫ్యామిలీస్ కృషి చేస్తుందని నైపుణ్యం కలిగిన వైద్యులచే వైద్యం, ఉచిత పరీక్షలు, ఉచితంగానే మందులు కూడా పంపిణీ చేస్తామన్నారు.ఈ పుల్ల ఫ్యామిలీస్ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పుల్ల కొమురయ్య, పుల్ల శ్రీనివాస్, పుల్ల రాజు, పుల్ల అద్భుతరావు, పుల్ల శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఎండి రిజర్వాయర్ నుండి నీటిని విడుదల



**తిమ్మాపూర్ సెప్టెంబర్ 28, (క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ ఎల్ఎండి రిజర్వాయర్ నుండి రెండు గేట్లు ఎత్తి 5200 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసిన ఎస్సారెస్పీ అధికారులు మిడ్మానేరు నుంచి ఎల్ఎండికి 9000 క్యూసెక్కుల నీరు రావడంతో నిండుకుండలా మారిన ఎల్ఎండి జలాశయం.. 10,11నెంబర్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. కాకతీయ కాలువ ద్వారా 3500 క్యూసెక్కులు ఎల్ఎండి గేట్ల ద్వారా 5200 క్యూసెక్కులు, మొత్తం కలిపి దిగువకు 8700 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్టు అధికారులు తెలిపారు..

# దసరా ఉత్సవాల పేరుతో ఎమ్మెల్యే అక్రమ వసూళ్లు

## - మాజీ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్



**తిమ్మాపూర్, సెప్టెంబర్ 28 (క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో శనివారం మీడియా ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడారు.... దసరా పండగ నాడు ఎల్ఎండి లో జరిగే దసరా ఉత్సవాల్లో భాగంగా రామ్ లీలా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాజకీయం చేస్తూ దసరా ఉత్సవాల పేరుతో ఎమ్మెల్యే ఆదేశాలతో వారి అనుచరులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాంలీలా కార్యక్రమం అనేది పార్టీలకు అతీతంగా గత పదేళ్లుగా నిర్వహిస్తున్నాం. కానీ ఏనాడు కూడా రాంలీలా పేరుతో అక్రమ వసూలు చేయలేదని, కేవలం మా స్వంత డబ్బులతో నిర్వహించామన్నారు. కానీ ఈసారి ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి రాంలీలా పేరుతో నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, రియాల్టర్స్, పారిశ్రామికవేత్తలకు బలవంతపు టార్గె ట్లు పెట్టి అక్రమంగా సుమారు కోటి రూపాయలకు పైగా వసూళ్ల చేసేందుకు పథకం రూపొందించి నియో జకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాలో వసూళ్లు చేయాలని నాయకులకు హుకుం జారీ చేయడం ఆవేదన కలిగిస్తుందని అన్నారు. మాట్లాడితే దళిత ఎమ్మెల్యేను దళిత బిడ్డ అని చెప్పుకునే నీవు బల వంతంగా వసూలు చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. దసరా ఉత్సవాలు జరపాల నుకుంటే ఎమ్మెల్యేగా నీవు స్వచ్ఛందంగా సొంత ఖర్చు లతో నిర్వహించాలి, అవసరమైతే మాజీ ఎమ్మెల్యేగా నేను కూడా సగం ఖర్చులు భరిస్తానని, రామ్ లీలా కార్యక్రమానికి నేను 10 లక్షలు ఇస్తా, ఎమ్మెల్యేగా డా. కవ్వంపల్లి కూడా 10లక్షలు ఇస్తే ఇద్దరం కలిసి కార్యక్రమాన్ని స్వచ్ఛందంగా నిర్వహిద్దం సూచించారు. ఎమ్మెల్యే అనుచరుడిగా చలామణి అవుతూ అక్రమ వసూళ్లకు పాల్పడుతూ, కనీసం కన్నతల్లికే అన్నం పెట్టలేని వ్యక్తిని నీ అనుచరుడిగా కొనసాగించడం ఓ ప్రజా ప్రతినిధికి ఎంతవరకు సమంజసం అన్నారు. నిరుపేద, సామాన్య ప్రజలు వారి సమస్యలను విన్నవించేందుకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వస్తే సెన్సార్ వేలిముద్రలు పెట్టడంతో అనేక ఇబ్బం దులు పడుతున్నారు, కష్టాలు చెప్పుకునేదుకు వస్తె లోపలికి అనుమతి లేదు అంటూ నిలిపివేయడం సమాజం కాదన్నారు. అక్రమ వసూళ్లు ఆపక పోతే అవినీతి బాగోతాలపై పక్క ఆధారాలతో ప్రజా క్షేత్రంలో బహిర్గతం చేస్తామన్నారు. ఎల్ఎండి అమరవీరుల స్థూపం నుండి 1000 మంది తో హైదరాబాద్ అమరవీరుల స్థూపం వరకు పాద యాత్రగా వెళ్లి, రాష్ట్ర డిజిపీ, కరీంనగర్ సీపీకి ఫిర్యా దు చేస్తామని హెచ్చరించారు. వారి వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రావుల రమేష్ , నాయకులు ఇనుకొండ జితేందర్ రెడ్డి, కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, బోయిని కొమురయ్య ,పాశం అశోక్ రెడ్డి, మాతంగి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధితో మహిళలు ఆర్థికంగా రాణించాలి

## - కుట్టుమిషన్ అందించిన వినోద్ రెడ్డి..



**పెద్దపల్లి, సెప్టెంబర్28(ది క్రైమ్ న్యూస్ ):** నేటి పోటీ వాతారణంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించడం కష్టమైన విషయమని, మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని విజ్జన్న యువసేన వ్యవస్థాపకులు అల్లం వినోద్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని శాంతినగరుకు చెందిన బండి తిరుమలకు స్వయం ఉపాధి నిమిత్తం శనివారం అల్లం వినోద్ రెడ్డి కుట్టు మిషన్ అందించి చేయూతనిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరుపేదలకు సహాయం అందించడంతో పాటు స్వయం ఉపాధి అందించేందుకు కుట్టు మిషన్ పంపిణి చేసినట్లు పేర్కొన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజ్జన్న పై ఉన్న అభిమానంతో సేవ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెహరాజ్, అహ్మద్, సమ్మక్క పూసల పద్మ, బండారి లత, పోరండ్ల లక్ష్మి, వొళ్లెపు లత, పలువురు మహిళలు పాల్గొన్నారు.

# క్షణికావేశంలో కేసుల పాలు కావద్దు

## - రాజీ మార్గాన్ని ఎంచుకోవాలి
## - పెద్దపల్లి జిల్లా న్యాయమూర్తి డా.హేమంత్ కుమార్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** క్షణికావేశంలో కేసుల పాలు కావొద్దని జిల్లా న్యాయమూర్తి డా. హేమంత్ కుమార్ ప్రజలకు హిత బోధ చేశారు. శనివారం పెద్దపల్లి సీనియర్ కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో ముఖ్య అతిథిగా హాజరైన న్యాయమూర్తి మాట్లాడారు. కక్షిదారులు రాజీ కుదుర్చుకుంటే రాజమార్గం ఏర్పడుతుందని, కేసులు సత్వరమే పరిష్కారమవుతాయని అభిప్రాయపడ్డారు. పంతాలకు పోకుండా రాజీ మార్గాన్నే ఎంచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సీనియర్, జూనియర్ సివిల్ జడ్జీలు, పోలీస్ అధికారులు, న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.

# మరో ప్రాణానికి తప్పిన ప్రమాదం...!

## - తప్పించిన ఇరుగుపొరుగు...




**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** వైరా మదర్ రోడ్‌లో శనివారం తెల్లారుజామున వైరా ఎంఎల్ డిపోలో సేల్స్ ఎగ్జిక్యూటివ్ గా పనిచేస్తున్న చెరుకుపల్లి సీతయ్య విద్యుత్ షాక్ తో మృతి చెందారు.. జరిగిన సంఘటన గూర్చి పలువురుని ది క్రైమ్ న్యూస్ ప్రతినిధి అడుగగా పలు ఆసక్తికర విషయాలను తెలియజేశారు.. మృతుడు సీతయ్య తెల్లవారుజామున తన కుమారుడిని కరాటే క్లాస్ పంపించి వచ్చాడు అనంతరం ఇంటి ఆవరణం ప్రక్కన ఉన్న ఓ దుకాణానికి సంబంధించిన బోర్డును అనుకోకుండా తాకాడు అప్పటికే ఆ బోర్డుకు విద్యుత్ సరఫరా అవుతున్న విషయాన్ని మృతులు సీతయ్య గమనించలేదు.. దీంతో షాక్ గురై కొట్టుకుంటున్నభర్తను చూసి హుటా హుటిన అక్కడకు చేరుకున్న అతని భార్య విద్యుత్ షాక్ గురైన విషయం తెలియక భర్తను పట్టుకో పోగా ఇరుగుపొరుగు ఉన్నవారు షాక్కు గురైన సంగతిని గుర్తించి ఆమెను పక్కకు నెట్టివేశారు.. ఆ సమీపంలో ఉన్న హోటల్లో పనిచేసే వ్యక్తులతో పాటు పలువురు స్థానికులు ఆమెను ప్రాణాపాయం నుండి పక్కకు తప్పించారు లేకపోతే ఒకే సమయంలో ఒకే కుటుంబానికి చెందిన రెండు నిండు ప్రాణాలు గాల్లో కలిసిపోయేవే అని ఉన్న కన్న కొడుకు అనాది అయ్యేవాడే అనే విషయం చర్చకు వచ్చింది.. ఒకసారి జరిగిన సంఘటన గుర్తుకు తెచ్చుకొని వారు బాధ తప్పుడు హృదయానికి లోనయ్యారు.. ఏది ఏమైనా ఎన్నో ఏళ్లుగా వైరాలో నివాసం ఉంటూ ఉన్న చెరుకుమల్లి సీతయ్య మంచి మనిషిగా వివాద రహితుడిగా జీవనం కొనసాగిస్తున్న ఆయన విద్యుత్ షాక్ రూపంలో మృత్యువు అతన్ని కబళించటంతో స్థానికులు బంధువులు ఐఎంఎల్ డిపోలో పనిచేసే వారందరూ అతని మరణం పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నారు.

# హైడ్రా అంటే భద్రత..భరోసా

## హైడ్రాను బూచిగా చూపి తప్పుడు ప్రచారం
## ప్రభుత్వ స్థలాలు, చెరువులు రక్షించుకోవాల్సిందే
## హైడ్రాలాంటి వ్యవస్థ దేశంలో ఎక్కడా లేదు
## కబ్జాల వెనక ఎందరో పెద్దలు ఉన్నారు
## హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించే బాధ్యత హైడ్రాకు ఉందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి ఇళ్లు, విల్లాలు కట్టుకునే హక్కు ఎవరికీ లేదన్నారు. పరిశుభ్రమైన వాతావారణం ఉండాలంటే చెరువులను రక్షించుకోవాల్సి ఉందన్నారు. ఎండి దానకిశోర్‌తో కలసి శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కొన్ని కట్టడాలు కూల్చితే హైడ్రా బాగా పనిచేస్తోందని కితాబు ఇచ్చారు. ఇప్పుడేమో సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అక్రమకట్టడాలను మాత్రమే కూల్చివేశాం. అమీన్‌పూర్‌లో ప్రభుత్వ భూములు పెద్ద ఎత్తున అన్యాక్రాంతం అయ్యాయి. అమీన్‌పూర్‌లో ఒక ఆసుపత్రిపై అధికారులు గతంలో చర్యలు తీసుకున్నా మళ్లీ నిర్మించారు. ఆ ఆసుపత్రిని కూల్చిన సమయంలో అందులో రోగులెవరూ లేరు. వీడియోకూడా రికార్డు చేశాం. ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేశాం.. దాని పక్కన ఉన్న గుడిసెలను కూల్చలేదు. ప్రజలు నివసిస్తున్న భవనాలను ఎక్కడా కూల్చలేదని వివరించారు. ముందస్తు సమాచారం ఇచ్చినా కొందరు ఖాళీ చేయడంలేదు. సరైన సమయం ఇచ్చిన తర్వాతే ఆక్రమణలు కూల్చివేస్తున్నాం. ఇటీవల కూకట్‌పల్లి నల్ల చెరువులో ఆక్రమణలు కూల్చివేశాం. పేదలు, మధ్యతరగతి ప్రజలు చెరువులు ఆక్రమించరు. అక్రమ కట్టడాల వెనుక పెద్దవాళ్లు ఉన్నారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకే ముఖ్యమంత్రి హైడ్రాను తీసుకొచ్చారు. చెరువులు, నాలాలు కబ్జా చేస్తుంటే చూస్తూ ఊరుకోం. ఇప్పుడు కాకపోతే.. ఇంకెప్పుడు చెరువులు నాలాలను కాపాడుకోలేం. పేదలకు ఇబ్బంది చేయాలనేది హైడ్రా అభిమతం కాదు. ఒవైసీ, మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డికికి చెందిన కాలేజీలపై ఫిర్యాదులు వచ్చాయి. విద్యా సంవత్సరం నష్టపోతారనే వాటిపై చర్యలుతీసుకోలేదు. విపత్తు నిర్వహణ, ఆస్తుల పరిరక్షణ హైడ్రా బాధ్యత. హైడ్రాను బూచిగా చూపించి ప్రజలను భయపెడితే భవిష్యత్ తరాలకు నష్టం జరుగుతుంది. చెరువులు, ప్రభుత్వ భూములను ఎవరూ కాపాడలేరు. జన్వాడ ఫామ్‌హౌస్ 111 జీవో పరిధిలో ఉంది. 111 జీవో హైడ్రా పరిధిలోకి రాదని రంగనాథ్ వివరించారు. చెరువులు, నాలాలు కాపాడడమే హైడ్రా లక్ష్యమని వెల్లడించారు. ఆర్టికల్ 21 ప్రకారం.. పరిశుభ్రమైన వాతావరణం రైట్ టూ లైఫ్ ఉద్దేశమన్నారు. హైడ్రా డిజాస్టర్ మేనేజ్మెంట్, ఎసెట్ ప్రొటెస్ట్ ఉద్దేశ్యం.. వాటి పరిరక్షణ మా బాధ్యత అని పేర్కొన్నారు. నదులు, చెరువులు, నాలాలు ప్రజల ఆస్తులేనన్నారు. సోషల్ మీడియాలో హైడ్రాపై తప్పుడు ప్రచారం జరుగుతోందని ఆయన తెలిపారు. కొందరు బలవంతులు అక్రమ కట్టడాల వెనుక ఉన్నారన్నారు. అనధికార ఆస్తులను కూల్చివేశామన్న ఆయన.. ఇప్పటి వరకు 21, 22 ప్రాంతాల్లో కూల్చివేతలు చేశామన్నారు. కొంతమంది దుండిగల్, అమీన్‌పూర్ ప్రాంతంలో నకిలీ పర్మిషన్లు ఇచ్చారు. అలా పర్మిషన్లు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేశామని.. పంచాయతీ సెక్రటరీని సస్పెండ్ చేశామన్నారు. కొంతమంది ఆస్తులు కొనుగోలు చేసే ముందు సరైన విచారణ చేయకుండా కొనుగోలు చేస్తున్నారని.. పంచాయతీ పర్మిషన్లు క్యాన్సిల్ చేసిన తర్వాత కూడా కొందరు నిర్మాణాలు చేపట్టారన్నారు. తప్పులు చేసిన బిల్డర్లపై క్రిమినల్ కేసులు పెడుతున్నామన్నారు. సున్నం చెరువులో వెంకటేష్ అనే వ్యక్తి ఒంటిపై కిరోసిన్ పోసుకున్న వ్యక్తి ట్యాంకర్ల బిజినెస్ చేస్తాడని.. ఒకరోజు ఆదాయం లక్షకు పైనే ఉంటుందన్నారు. ఎఫ్టీఎల్‌లో ప్రజలు నివాసం ఉండే సముదాయాల జోలికి వెళ్లడం లేదన్నారు. కూల్చివేతలకు సంబంధించి సంబంధిత ఇంటి యజమానులకు సమాచారం ఇస్తున్నామన్నారు. బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకోవడం వెనుక వేరే కారణం ఉందన్నారు. హైడ్రా అంటే ఒక భరోసా? హైడ్రాను భూచి, రాక్షసిగా చూపించొద్దని రంగనాథ్ సూచించారు. దేశంలో ఎక్కడా హైడ్రా లాంటి వ్యవస్థ లేదన్నారు. హైడ్రాను భయంగా చూపొద్దు.. హైడ్రా అంటే బాధ్యత, భరోసా అని పేర్కొన్నారు. పర్మిషన్ ఉందని చెబుతోంది తప్పు.. ఒకవేళ పర్మిషన్ చూపినా అవన్నీ తప్పు.. వాటి సమయం ముగిసి ఎంతో కాలం అవుతుందన్నారు.

# కాంగ్రెస్‌లో బిసిలకు పెద్దపీట

## త్వరలోనే కార్యవర్గం కూర్పుపై చర్చిస్తా
## టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** భవిష్యత్‌లో బీసీలకే ఎక్కువ సీట్లు ఇస్తామని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. గాంధీభవన్‌లో మీడియా ప్రతినిధులతో మహేష్ కుమార్ గౌడ్ చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలోనే టీపీసీసీ కార్యకర్గ విస్తరణ చేపడతామని.. డీసీసీ బాధ్యతలు ఎమ్మెల్యేలకు ఇవ్వాలనే ప్రతిపాదన ఉందని వెల్లడించారు. పీసీసీ కార్యకర్గ విస్తరణపై త్వరలోనే ఏఐసీసీ పెద్దలను కలుస్తామని పేర్కొన్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేల చేరికలతో స్థానిక కాంగ్రెస్ నేతలుఇబ్బంది పడుతున్నది వాస్తవమేనని.. కొత్త పాత నేతల మధ్య సమన్వయం కోసం ప్రయత్నిస్తు న్నామని చెప్పారు. మల్లన్న సాగర్ బాధితులకు న్యాయం చేయాలన్న బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు మల్లన్నసాగర్‌బాధితుల కన్నీళ్లు హరీష్ రావుకు కనిపించలేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మల్లన్న సాగర్ నిర్వాసితులను పరామర్శించేందుకు మేము వెళ్తే మమ్మల్ని పోలీసులు అరెస్ట్ చేయలేదా అని నిలదీశారు. మల్లన్న సాగర్ బాధితులకుకాంగ్రెస్‌ప్రభుత్వంఅన్నివిధాలాన్యాయంచేస్తోందన్నారు. హైడ్రా,మూసీ అభివృద్ధితో సామాన్యులకు కొంత ఇబ్బందైనా.. హైదరాబాద్‌మొత్తానికి లాభ జరుగుతుందని స్పష్టం చేశారు.



# "తాజమహల్" "ఎర్రకోట" నమూనాలతో విశేషంగా ఆకట్టకుంటున్న హ్యాండ్లూమ్ హ్యాండిక్రాఫ్ట్స్ ఫన్ ఫేయిర్ ఎగ్జిబిషన్




**కూకట్ పల్లి సెప్టెంబర్ 28 (ది క్రైమ్ న్యూస్):** ఎప్పుడూ కొత్తదనం కోరుకునే నగరవాసులకు ఆహ్లాదంతో పాటు వినోదం అందించాలనే తపనతో కూకట్ పల్లి కేపిహెచ్బి కాలని లోని నెక్సెస్ మాల్ పక్కన, మలేషియా టౌన్ షిప్ ఎదురుగా నూతనంగా ఏర్పాటుచేసిన "వావ్ తాజమహల్ హ్యాండ్లూమ్, హ్యాండిక్రాఫ్ట్స్ ఫన్ ఫియర్ ఎగ్జిబిషన్" ను నిర్వాహకులు రాజారెడ్డి, వెంకట్ రెడ్డి లు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ మహానగరంలో మొదటిసారిగా ఆగ్రా లోని తాజమహల్, ఢిల్లీలోని ఎర్రకోట ముఖద్వారం ల నమూనాతో ఎగ్జిబిషన్ ను ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ చిన్నారులతో పాటు పెద్దలను అమితంగా ఆకట్టుకుంటుందన్నారు. ఇందులో రోబోటిక్ ఎనిమల్స్ తో పాటు 60 రకాల లైవ్ బర్డ్స్ ఏర్పాటు ఈ ఎగ్జిబిషన్ ప్రత్యేకత అన్నారు. ఎగ్జిబిషన్ లో ఇంటిల్లిపాదికి అవసరమయ్యే వస్తువులతో అనేక రకాల స్టాల్స్ ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు రాజిరెడ్డి, వెంకట్ రెడ్డి లు తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ 70 రోజల పాటు నగర వాసులకు ఆహ్లాదాన్ని పంచడం కోసం ఉదయం 11గంటల నుండి రాత్రి 10 గంటల వరకు తెరిచి ఉంటుందని నిర్వాహకులు రాజిరెడ్డి, వెంకట్ రెడ్డి లు తెలిపారు.

# అఖిల భారత పద్మశాలి యువజన విభాగం జిల్లా అధ్యక్షునిగా కృష్ణ ప్రసాద్

## - ప్రధాన కార్యదర్శిగా కందికట్ల ప్రశాంత్
## - నియామక పత్రాలు అందజేసిన జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం




**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్):** హనుమకొండ జిల్లా అఖిలభారత యువజన విభాగం హనుమకొండ జిల్లా అధ్యక్షునిగా కమలాపూర్ మండలంలోని మర్రిపెల్లిగూడెం గ్రామానికి చెందిన పోరండ్ల కృష్ణ ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా పెగడపల్లి గ్రామానికి చెందిన కందికట్ల ప్రశాంత్ ను నియమిస్తూ అఖిలభారత పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం శనివారం నియామక పత్రాలను అందజేశారు. మర్రిపెల్లిగూడెం చేనేత సహకార సంఘం అధ్యక్షునిగా, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ గా పనిచేసిన పోరండ్ల కృష్ణ ప్రసాద్ గత రాజకీయ అనుభవంను దృష్టిలో ఉంచుకొని పద్మశాలి యువజన విభాగాన్ని బలోపేతం చేయడానికి జిల్లా పగ్గాలను అప్పగించడం జరిగింది. నూతనంగా అధ్యక్షునిగా నియమితులైన అధ్యక్షులు కృష్ణ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ కమిటీకి సహకరించిన జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల నరేందర్,రాష్ట్ర కార్యదర్శి తౌటం రవీందర్ , ప్రధాన కార్యదర్శి కేదాసి వెంకటేశ్వర్లు, కమలాపూర్ మండల అధ్యక్షులు బొప్ప శివశంకర్,పోరండ్ల రమేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, పద్మశాలీల సమస్యల సాధన కోసం కుల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామన్నారు.

# గల్లంతైన వ్యక్తి కోరకు నదిలో పోలీసుల గాలింపు




**యైటింక్లయిన్ కాలని. (క్రైమ్ న్యూస్):** గురువారం గోదావరి నదిలో గల్లంతైన సుదర్శి బాలరాజు అనే వ్యక్తి కోరకు గోదావరిఖని ఎసిపి ఎం. రమేష్ ఆదేశాల మేరకు శనివారం గాలింపు చర్యలు చేపట్టినట్లు గోదావరిఖని రెండవ పట్టణ సర్కిల్ ఇన్స్ పెక్టర్ ఎన్. ప్రసాద్ రావు తిలిపారు. గురువారం మధ్యాహ్నం గోదావరి నదిలో స్నేహితులతో స్నానానికి వెళ్లి గల్లంతైన బాలరాజు కోరకు గల్లంతయిన ప్రదేశం సమ్మక్క గద్దెల వద్ద నుండి నదిలో గజ ఈతగాల్లతో వెతికించడం జరిగిందని పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రత్యేకంగా తెప్పించిన స్పీడ్ బోటు తో కూడా నది బ్రిడ్జి వద్ద నుండి సుందిళ్ళ బ్యారేజ్ వరకు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టామన్నారు. కానీ మృతిని జాడ మాత్రం తెలియ రాలేదని, ఎల్లంపల్లి ప్రాజెక్టు గేట్లు ఎత్తి, నీటి ప్రవాహం విడుదల చేయడం వలన నీటి ప్రవాహ వేగానికి దూరంగా కోటుకుపోయి ఉండవచ్చునన్నారు. గాలింపు చర్యల్లో తమ పోలీసులతో పాటు ఫైర్ స్టేషన్ సిబ్బందిసహాయంకూడాతీసుకున్నామన్నారు. అయినప్పటికీ మృతదేహంలభించక పోవడంతో నదిపరివాహక ప్రాంత సమీప పోలీస్ స్టేషన్లకుసమాచారం ఇచ్చామని తెలిపారు. ఇక గాలింపు చర్యల్లో ఎస్ఐలు వెంకటేశ్వర్, ఫరీద్, కానిస్టేబుళ్లు కృష్ణారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, భార్గవ్, రవి, రాజేందర్, రాజయ్య, కిరణ్, కనకయ్య ,రాజ్ కుమార్, ఫైర్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ,సిబ్బంది,గజఈతగాళ్లు,స్పీడ్‌బోర్డ్‌డ్రైవర్ వంశీ పాల్గొన్నట్లు సిఐ వివరించారు.

# విద్యార్థినులు పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలి..

**- కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఉన్న వసతులను సంపూర్ణంగా వినియోగించుకోవాలి - బాలికల చదువు పట్ల సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలి - సుల్తానాబాద్ భూపతి పూర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్ష**



**పెద్దపల్లి, సెప్టెంబర్ -28: ( ది క్రైమ్ న్యూస్ ):** కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చదివే విద్యార్థినులు రాబోయే 10వ తరగతి, ఇంటర్ పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ భూపతి పూర్ లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని పరిశీలించారు.పాఠశాల అడాప్షన్ ప్రోగ్రాం లో భాగంగా ప్రీతి పల్లెపాటి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రఘు వంశీ మెషిన్స్ టూల్స్ ప్రైవేట్ లిమిటెడ్ , తెలంగాణ ఇంపాక్ట్ గ్రూప్ డైరెక్టర్ అర్చన సురేష్ , ప్రాజెక్టు మేనేజర్ మెర్సీ మేరి ఆధ్వర్యంలో కేజీబీవీలో నూతనంగా నిర్మించిన రూ.7 లక్షల విలువైన 10 అదనపు టాయిలెట్లను కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షమాట్లాడుతూ, కేజీబీవీలలో ఉన్న సదుపాయాలను వినియోగించుకుంటూ బాలికలు చదువులో రాణించాలని కలెక్టర్ అన్నారు. బాలికలకు అవసరమైన ఇతర సదుపాయాల కల్పనకు కూడా చర్యలు తీసుకుంటామని, రాబోయే పబ్లిక్ పరీక్షల్లో ప్రతి విద్యార్థిని మెరుగైన ప్రదర్శన కనబడుచాలన్నారు. కేజీబీవీలో ప్రతి విద్యార్థిని పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి ఒక్కరూ మంచి మార్కులతో పాస్ కావాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. కేజీబీవీలలో విద్యార్థులకు ఎప్పటికప్పుడు అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. కేజీబీవీలలో నూతనంగా నిర్మించిన టాయిలెట్లను శుభ్రంగా మెయింటైన్ చేయాలని అన్నారు. నల్ల ఫౌండేషన్ చైర్మన్ నల్ల మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, పాఠశాల అడాప్షన్ కార్యక్రమంలో భాగంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బాలికల సౌకర్యార్థం 10 ఆదనపు టాయిలెట్లను నెలన్నర క్రితం ప్రారంభించి పూర్తి చేశామన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చదివే బాలికలు అందుబాటులో ఉన్న సౌకర్యాలు వినియోగించుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, తల్లిదండ్రులు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రీతి పల్లెపాటి,తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ డైరెక్టర్ అర్చన సురేష్,



ప్రాజెక్టు మేనేజర్ మెర్సి మేరీ, నిర్మాన్ ఆర్గనైజేషన్ సీనియర్ మేనేజర్ మహేష్ కుమార్, జెండర్ అండ్ ఈక్విటీ కోఆర్డినేటర్ కవిత, స్పెషల్ ఆఫీసర్ స్వప్న ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# టీబీజికేఎస్ ఒక మునిగిపోయిన నావ

- పని లేని కొందరు కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం చేస్తున్నారు.
- కాంట్రాక్ట్ కార్మికుల లాభాల బోనస్ వెనక మంత్రి శ్రీధర్ బాబు కృషి మరువలేనిది .
- ఐఎన్టీయూసీలో చేరడానికి కాంగ్రెస్ మంత్రులు చుట్టూ తిరుగుతున్న ముగ్గురు నాయకులు.
- ఐఎన్టీయూసీలో జాయిన్ అయిన 100 మంది కాంట్రాక్ట్ కార్మికులు
- ఓసీపి-టు గేట్ మీటింగ్‌లో కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్



**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి సంస్థ ఆర్.జి-త్రీ ఏరియా ఓసీపి-టు లో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్ కి ముఖ్య అతిథిగా హాజరై న తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం తర్వాత అనేక సభలు పెట్టి సింగరేణికి మేలు చేస్తానని నమ్మవలికిన కెసిఆర్, ఇచ్చిన అనేక హామీలను నిలుపు కోలేక పోయాడని. సింగరేణి సంస్థకు తెలంగాణ ట్రాన్స్ కో, జె న్ కోలు 30 వేల కోట్ల రూపాయల బకాయి పడితే వాటిని చెల్లించటం కోసం చొరవ చూపాల్సింది పోయి, దానిని అడ్డుకొని సింగరేణి నీ దివాలా తియించాడని శ్రీరాంపూర్ లో 2018 సంవత్సరంలో ఆత్మీయ సమ్మేళనం అని పెద్ద మీటింగ్ పెట్టి, సింగరేణికి ఒక రోజు సెలవు ప్రకటించి, బస్సుల ద్వారా కార్మికుల ను రప్పించి, గొప్ప గొప్ప హామీలు ప్రకటించాడు .కానీ ఒకటి కూడా అమలు జరపలేదని తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ అన్నారు. కార్మికులకు 10 వేల కొత్త క్వార్టర్లు కడతానని ఇచ్చిన హామీని తుంగలో తొక్కిన విషయం గుర్తు చేశారు.అంతే కాకుండా రామగుండంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మిస్తానని చెప్పి దానీ గురించి అసలు ఆలోచన చేయలేదని పది కొత్త గనులను ప్రారంభిస్తానని వాటిలో భూగర్భగనులు కూడా ఉంటాయని ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి కొత్తగనులు ప్రారంభించకపోగా ఉన్న గనులు ఎనిమిదింటినీ మూయించాడని 65 వేల కార్మికుల సంఖ్యను 45000 కుదించాడు. సింగరేణినీ అంతర్జాతీయ కంపెనీ చేయిస్తానని , సింగరేణి ద్వారా ఇండోనేషియాలో ఆస్ట్రేలియాలో బొగ్గు గనులు తవ్విస్తానని ప్రగల్భాడు పలికి ఒక్క ఇతర దేశంలో గనులు ప్రారంభించలేదని.కారుణ్య నియామకంలో కరోనా వల్ల మెడికల్ బోర్డు జరగకపోవడం వల్ల ,అనేకమంది వారసులకు వయసు బారు అయింది కాబట్టి వయోపరిమితి 35 నుంచి 40 ఏళ్ళకి పెంచాలని కార్మికులు మొత్తుకుంటే. అది చేస్తానని హామీ ఇచ్చిఆ మాట నిలుపు కొలేదని. కాంగ్రెస్ వచ్చిన నెలల వ్యవధిలో చేశామని చెప్పారు. కార్మికులు సరిహద్దులో సైనికులు లాంటి వారని, వారికి ఇన్కమ్ టాక్స్ నుంచి మినహాయింపు తెస్తానని చెప్పి అసెంబ్లీలో హడావిడి చేశాడు కానీ తర్వాత పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఈ మాయమాటలను కార్మికులు నమ్మలేదు కాబట్టి కెసిఆర్ మోసాన్ని పసిగట్టి మొన్న అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కార్మికులు వారి కుటుంబ సభ్యులకు ఆయనకు గట్టిగా బుద్ధి చెప్పారని. ఓడిపోయిన నెల తిరగకుండానే యూనియన్ పదవులకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లో చేరడానికి మంత్రులు చుట్టూ తిరుగుతున్నారని వారికి కొంచమైనా సిగ్గు ఉండాలని అన్నారు. అంతే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 30 రోజుల్లోనే వారసత్వ ఉద్యోగాలకు వయోపరిమితి 35 నుంచి 40 సంవత్సరాల పెంచుతూ నిర్ణయం తీసుకోవడం జరిగిందని రామగుండంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి నిర్ణయం చేయటం జరిగింది అని అన్నారు. పెండింగ్లో ఉన్న 441 మంది డిపెండెంట్ లకు స్వయంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఉపముఖ్యమంత్రి చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఇది కాక టిఆర్ఎస్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో కొన్ని ఉద్యోగ నియామక పరీక్షలో అక్రమాలు జరగా అటువంటి అక్రమాలు జరగకుండా ఉండేందుకు కంప్యూటర్ బేస్ టెస్ట్ ఆధారంగా 1580 మందిని ఉద్యోగాలకు తీసుకోవడం జరిగిందన సింగరేణి విస్తరణ కోసం ప్రస్తుత థర్బల్ పవర్ ప్లాంట్ లో మరో 800 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయటానికి టెండర్ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని. బి పవర్ హౌస్ ఉన్న ప్రాంతంలో మరో 800 మెగా వాట్ల సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి అంగీకరించడం సింగరేణి సంస్థకు సుస్థిర ఆర్థిక పునాదులు కల్పించడం కోసం సోలార్ పవర్ ను విస్తరించడం జరుగుతుందని. గతంలో కన్నా ఎక్కువ లాభాలు ఇచ్చిన కొందరు పని లేని వారు పని గట్టుకొని కార్మికులను తప్పు దోవ పట్టిస్తున్నారు. కార్మికులు గమనిస్తూన్నారని సింగరేణి అంతర్జాతీయ స్థాయికి చేర్చడానికి ఈ ప్రభుత్వము కృతనిచ్చేయంతో ముందుకు పోతున్న తరుణంలో పనిగట్టుకొనికార్మికులను అనవసరంగా రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవద్దని హితవు చెబుతున్నాను. అనంతరం ఐఎన్టీయూసీ పై ఆకర్షితులై 100 మంది వివిధ యూనియన్ల నుండి జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ లో జాయిన్ అయ్యారు. ఐఎన్టీయూసీ ఆర్.జి-త్రీ వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, సెంట్రల్ క్యాంపెనింగ్ ఇంఛార్జి వికాస్ కుమార్ యాదవ్ , పిట్ సెక్రెటరీ మనోహర్ నాయకులు రామరావు , కుమార్ , ఓదెలు , కొమురయ్య , కాంట్రాక్ట్ కార్మికుల సంఘం నాయకులు ఉడుత శంకర్, కిరణ్ రెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జెఎన్‌యూకు ఓపెన్ వర్సిటీ భూమి ఇవ్వరాదు

## సిఎం రేవంత్‌కు విద్యావంతుల లేఖ

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి చెందిన భూమిని జవహర్ లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి కేటాయించడం సరికాదంటూ ..సీఎం రేవంత్‌రెడ్డికి తెలంగాణ విద్యావేత్తలు బహిరంగ లేఖ పంపారు. లేఖ రాసిన వారిలో ఎమ్మెల్సీ కోదండరామ్, హరగోపాల్, ఘంటా చక్రపాణి, దొంతి నరసింహరెడ్డి ఉన్నారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి చెందిన భూమినిజవహర్‌లాల్‌నెహ్రూన్‌ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి కేటాయిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నామమాత్రం ఫీజుతో విద్య అందిస్తున్న ఏకైక వర్సిటీ అంబేద్కర్ విశ్వవిద్యాలయంఅనిచెప్పారు. దీన్ని నిలబెట్టుకోవాల్సిన అవసరం అందరిపై ఉందని పేర్కొన్నారు. దీనికి కేటాయించిన భూమిని మరో వర్సిటీకి కేటాయించవద్దని అన్నారు.

# డిసిఎం వ్యాన్ బోల్తా 16 గోవులు మృత్యువాత

**జనగామ(ది క్రైమ్ న్యూస్):** ఆవుల లోడుతో వెళ్తున్న డిసిఎం వ్యాను బోల్తాపడిన సంఘటనలో 16గోవులు మృత్యువాత పడ్డాయి. ఈ ఘటన జనగామ జిల్లా పాలకుర్తి మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వావిలాల శివారులో ఆవుల లోడుతో వెళ్తున్న డిసిఎం వ్యాన్ అదుపు తప్పి బోల్తాపడిన ఘటనలో 16 ఆవులు మృతి చెందాయి. కొన్ని ఆవుల తీవ్రంగా గాయపడ్డాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి సహాయక చర్యలు చేపట్టారు. డిసిఎంను అతివేగంగా నడపడంతోనే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. హైదరాబాద్ నుంచి మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడంతో ఈ ప్రమాదం జరిగిందా? లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# మూసీ నిర్వాసితుల్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం

**మూసీ సుందరీకరణతో మారనున్న భాగ్యనగరం**

**వర్షాకాలంలో వరదలు రాకుండా విస్తరణ**

**ఇప్పటికే ప్రణాళికలు రూపొందించిన ప్రభుత్వం**

**కార్పోరేషన్ ఎండి దానకిశోర్ వెల్లడి**

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** మూసీ నిర్వాసితుల్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ దాన కిషోర్ తెలిపారు. మూసీ సుందరకీరణ అవసరమని, హైదరాబాద్ అభివృద్ధిలో అది ఓ భాగమని అన్నారు. దీనికి అందరూ సహకరించాలని అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలు, నిర్వాసితుల తరలింపు, బాధితుల ఆందోళన తదితర అంశాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.గతంలో మూసీకి వరదలు భారీగా వచ్చేవి, అప్పట్లోనూ నిర్వాసితులను తరలించారు. గతంలో మూసీ సుందరీకరణకు మోక్షగుండం విశ్వేశ్వరయ్య పలు సూచనలు చేశారు. ఇటీవల ఖైరతాబాద్‌లో 20 నిమిషాల్లో 9 సె.మీ కుపైగా వర్షపాతం నమోదైంది. చిన్న వర్షాలకే హైదరాబాద్ ముంపునకు గురవుతోంది. నగరంలో ప్రస్తుతం కోటి జనాభా ఉంది. మూసీ పరివాహక ప్రాంతం మురికికూపంలా మారింది.. దాన్ని మార్చాలి. మూసీకి వరదలు వస్తే ఇబ్బందులు పడేది ప్రజలే. కుచించుకుపోయిన మూసీని విస్తరించడమే మా లక్ష్యం. మూసీ సుందరీకరణ ద్వారా ఉద్యోగ అవకాశాలు వస్తాయి. మూసీ పరిధిలోని ఎమ్మెల్యేలను తీసుకొని క్షేత్ర పర్యటనకు వెళ్తాం. 2030 కల్లా హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థ 250 బిలియన్ డాలర్లకు చేరుతుంది. మూసీలోకి వచ్చే నీటిని శుద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. 2026 జూన్ లోపు మూసీ నదిలో మంచినీరు ప్రవహించాలని సీఎం ఆదేశించారు. నదిలోకి వచ్చే నీటిని శుద్ధి చేసేందుకు రూ.3,800 కోట్లు వ్యయం చేస్తున్నాం. మూసీ రివర్‌ఫ్రంట్ పక్కనే పార్కులు, పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేస్తాం. 55 కి.మీ పొడవైన ఈస్ట్, వెస్ట్ కారిడార్లు నిర్మిస్తాం. దీంతో నగరంలో ట్రాఫిక్ తగ్గుతుంది. 3 నెలల క్రితం మూసీ రివర్ ఫ్రంట్ కార్పొరేషన్ అధికారులు 55 కి.మీ మేర డ్రోన్ సర్వే చేసి దాదాపు 10,600 ఇళ్లు, నిర్మాణాలు.. బఫర్ జోన్, రివర్‌బెడ్‌లో ఉన్నాయని గుర్తించారు. ఏదో ఒక రోజు వారిని ఖాళీ చేయించాల్సిందే. నిర్వాసితుల కోసం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశాం. డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు కేటాయిస్తాం. ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఒక్కో కుటుంబానికి రూ.25లక్షల నుంచి 30లక్షల విలువ చేసే ఇళ్లు ఇస్తున్నాం. నిర్వాసితుల్ని ఎవరినీ బలవంతంగా తరలించలేదు. వారితో సామరస్యంగా మాట్లాడే డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లకు తరలిస్తున్నాం. హైడ్రా అధికారులు చట్టానికి లోబడే పనిచేస్తున్నారు. మూసీ ఆధునికీకరణకు ప్రజలందరూ సహకరించాలని దాన కిషోర్ విజ్ఞప్తి చేశారు. అప్పట్లో మూసీకి భారీ వరదలు వచ్చాయని, గతంలో వరదలతో ప్రాణ నష్టం జరిగిందని తెలిపారు. గతంలోనూ నిర్వాసితులను తరలించారని గుర్తుచేశారు. మూసీ సుందరీకరణకు మోక్షగుండం విశ్వేశ్వరయ్య సూచనలు చేశారని చెప్పారు. హైదరాబాద్ లో ప్రస్తుతం కోటి జనాభా ఉందని, హైదరాబాద్‌కు వరదల ముంపును తగ్గించేందుకే మూసీ ప్రక్షాళన చేయాలని నిర్ణయించినట్లు దానకిషోర్ స్పష్టం చేశారు. మూసీకి వరద పోటెత్తితే ఇబ్బందిపడేది స్థానికంగా ఉండే జనాలేనని చెప్పారు. ప్రముఖ కట్టడాలను పరిరక్షించేందుకు చర్యలు చేపట్టామని, నగరంలో వచ్చే మురికినంతా క్లీన్ చేసే పక్రియ మొదలుపెట్టామని పేర్కొన్నారు. మూసీలో మంచినీరు ప్రవహిస్తే వ్యవసాయం మరింత పెరుగుతుందని,2026 నాటికి మూసీలో మంచినీరు ప్రవహించేలా చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి బాధిత ప్రాంతాల్లో పర్యటిస్తామని దానకిషోర్ చెప్పారు.

# దుమారం రేపుతున్న జగన్ వ్యాఖ్యలు


## హిందూమతం..డిక్లరేషన్‌పై జగన్ అక్కసు

## మండిపడ్డ తెలుగుదేశం మంత్రులు

**అమరావతి,(ది క్రైమ్ న్యూస్):** హిందూమం, తిరుమల డిక్లరేషన్‌పై మాజీ సిఎం, వైకాపా అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర దుమారం చెలరేగుతోంది. జగన్ అహంకారపూరిత వైఖరిని ప్రతి ఒక్కరూ ఖండిస్తున్నారు. 'వాట్ కైండ్ ఆఫ్ కంట్రీ వుయ్ ఆర్ లివింగ్ ఇన్. వాట్ కైండ్ ఆఫ్ సెక్యులరిజమ్ ఈజ్ దిస్. వాట్ కైండ్ ఆఫ్ సెక్యులర్ కంట్రీ వుయ్ ఆర్ లివింగ్ ఇన్. ఇదెక్కడి హిందూత్వం, ఇదెక్కడి హిందూయిజం.' అంటూ ప్రెస్ మీట్ లో జగన్ చేసిన కొన్ని వ్యాఖ్యలు వైరల్ గా మారాయి. ఈ వ్యాఖ్యలను హైలైట్ చేస్తూ టీడీపీ నేతలు కౌంటర్లిస్తున్నారు. మంత్రి నారా లోకేష్ ఇదెక్కడి వితండవాదం అని ట్వీట్ వేశారు. హిందూ మతాన్ని తప్పుబట్టడం అహంకారం అని చెప్పారు. పరమత సహనం, మత సామరస్యం పట్టని జగన్ ది మూర్ఖత్వం అని లోకేష్ విమర్శించారు 'దేశాన్ని తక్కువచేసి కించపరచే ఇదెక్కడి ధిక్కారం..?' అంటూ ట్విట్టర్ ద్వారా ప్రశ్నించారు. జగన్ వ్యాఖ్యలను మరో మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్రంగా ఖండించారు. దేశ సంప్రదాయాలు పాటించకపోగా, ఆ సంప్రదాయాలను బహిరంగంగా కించపరుస్తున్న జగన్ ను వెంటనే దేశం నుంచి బహిష్కరించాలన్నారు. ఎలాంటి దేశంలో బతుకుతు న్నామో.. అంటూ జగన్ చేసిన వ్యాఖ్యల్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఏ మతానికైనా కొన్ని సిద్దాంతాలుంటాయని, వాటిని గౌరవించేవారే మంచి పౌరులు అవుతారన్నారు. మత విశ్వాసాలు, దేశ సంప్రదాయాలను కించపరుస్తూ, జగన్ రాజకీయ లబ్ధి పొందాలనుకోవటం బాధాకరం అని గొట్టిపాటి అన్నారు. ప్రజాస్వామ్యం కల్పించిన అవకాశాలతో అత్యున్నత పదవులు పొంది, వాటిని అడ్డం పెట్టుకుని దేశ సంపదను జగన్ కొల్లగొట్టారని విమర్శించారు. అదే దేశంలో ఉంటూ..ఆ దేశ సంప్రదాయా లను కించపరిచేలా మాట్లాడటం సరికాదన్నారు. తిరుమలకు అన్య మతస్తులు వెళ్తే డిక్లరేషన్ ఇవ్వాలనే నిబంధన పాటించాలని చెప్పే సరికి.. ఏకంగా దేశాన్ని, మత సామరస్యాలను కించపరుస్తున్నారని ఇదెక్కడి ఘోరం అని అన్నారు. దేశమన్నా, ఈ దేశ సంప్రదాయాలన్నా జగన్ కు ఏమాత్రం గౌరవం లేదని.. ఆ విషయాన్ని తనకు తానే బయటపెట్టుకున్నారని చెప్పారు. దేశ సంప్రదాయాలను కించపరిచే జగన్, ఈ దేశంలో మాత్రం ఎందుకుండాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ నిలదీశారు. ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత కూడా జగన్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. ఆఖరి నిమిషంలో తన పర్యటనను రద్దు చేసుకున్న జగన్, పోలీసులు నోటీసులిచ్చారంటూ అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. అసత్యాలతో ఆయన ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారన్నారు. జగన్ పర్యటన సందర్భంగా వైసీపీకి చెందిన ఏఒక్క నాయకుడినైనా పోలీసులు గృహనిర్బంధం చేశారా అని ప్రశ్నించారు. జగన్ ని తిరుమలకు రావద్దని ఎవరూ నోటీసు ఇవ్వలేదని, తిరుమల వెళ్లేందుకు జగన్ కే ఇష్టం లేదని అన్నారు. డిక్లరేషన్ ఇచ్చే ఉద్దేశం లేక జగన్ తన పర్యటన ఆపేసుకున్నారని చెప్పారు. తిరుమలలో ప్రసాదం ఇస్తేనే తినకుండా పక్కన పెట్టేవాళ్లు ఆ ప్రసాదం రుచి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు అనిత. లడ్డూ రుచి గురించి మాట్లాడే అర్హత జగన్ కు లేదని, ఆయన ఏనాడైనా తిరుమల లడ్డూ తిన్నారా అని అడిగారు. డిక్లరేషన్ ఇవ్వాలని అడిగితే, దళితుల అంశాన్ని ముడిపెట్టి అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు అనిత. తన మతం మానవత్వం అని జగన్ అంటున్నారని, ఆయన నోటి వెంట వచ్చిన ఆ మాటతో.. ఆ పదమే సిగ్గు పడుతుందని కౌంటర్ ఇచ్చారు.



# ఎండు కొబ్బరి ముక్క తింటే ఎన్ని లాభాలో తెలుసా..?




## నరాల సమస్యతో బాధపడే వారికి వరంలాంటిది..!

మన దేశంలో ఎండు కొబ్బరిని అందరి ఇళ్లలో వాడుతుంటారు. పూజ నుండి వంట వరకు అన్నింటిలో కొబ్బరిని ఉపయోగిస్తుంటారు. ఎండు కొబ్బరిని అనేక వంటకాల తయారీలో కూడా వాడుతుంటారు. ఇది తినడానికి చాలా రుచిగా కూడా ఉంటాయి. ఎండు కొబ్బరిని ఉపయోగించడం వల్ల ఆహారం రుచి పెరగడమే కాకుండా, దాని వినియోగం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం అంటున్నారు నిపుణులు. ఎండుకొబ్బరిలో ప్రొటీన్లు, విటమిన్లు, ఐరన్, కాల్షియం, మాంగనీస్, సెలీనియం, కాపర్, ఫాస్పరస్, పొటాషియం, మెగ్నీషియం వంటి మూలకాలు ఉంటాయి. అంతే కాకుండా ఎండు కొబ్బరిలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు కూడా ఉన్నాయి. అయితే ఎండు కొబ్బరి తినడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. కాబట్టి ఎండు కొబ్బరి వల్ల కలిగే లాభనష్టాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. రుచి కోసం ఎండు కొబ్బరి తినడం వల్ల మనకు అనేక ప్రయోజనాలు లభిస్తుండగా, ఏదైనా తీపి లేదా కూరగాయలలో ఎండు కొబ్బరిని కలుపుకుంటే, దాని రుచి మరింత పెరుగుతుంది. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల రోగనిరోధక వ్యవస్థ బలపడుతుంది. అనేక ఇతర వ్యాధులు కూడా నయమవుతాయి. ఇందులో ఉండే గుణాలు దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనం కలిగించడమే కాకుండా శరీరంలోని కొలెస్ట్రాల్ ను కూడా సులభంగా తగ్గిస్తాయి. కాబట్టి తరచుగా అనారోగ్య సమస్యలతో బాధపడేవారు తప్పకుండా ఎండుకొబ్బరిని ఆహారంలో తీసుకోవాలి. ఎండు కొబ్బరి తినడం వల్ల మన మెదడుకు పదును పెట్టడంతోపాటు జ్ఞాపకశక్తి పెరుగుతుంది. అదే సమయంలో మన హృదయాన్ని బలపరుస్తుంది. కొబ్బరిని పొడి లేదా తడి రూపంలో తినడం వల్ల మన జుట్టుకు చాలా మేలు జరుగుతుంది. ఎండు కొబ్బరిని తినడం వల్ల మన జుట్టు రాలడం ఆగిపోతుంది. క్రమంగా కొత్త జుట్టు పెరిగేలా చేస్తుంది. పైగా మీ కేశాలు నల్లటి రంగులో నిగనిగలాడుతుంది. అంతేకాదు.. ఎముకలకు కూడా మేలు చేస్తుంది. ఎండు కొబ్బరి తినడం వల్ల మన ఎముకలకు బలం చేకూరడంతో పాటు వాటిలోని పగుళ్ల శబ్దం కూడా ఆగుతుంది. ఎండు కొబ్బరి తినడం తలనొప్పితో బాధపడేవారికి చాలా మేలు చేస్తుంది. ఎండు కొబ్బరి తింటే మన శరీరానికి బలం చేకూరుతుంది. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల రక్తహీనత సమస్య నుండి ఉపశమనం లభిస్తుంది. ఎందుకంటే ఎండు కొబ్బరిలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. అందువల్ల, మీరు ఎండు కొబ్బరిని తీసుకుంటే, అది శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచుతుంది. దీని వల్ల రక్తం లేకపోవడం పోతుంది. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఎందుకంటే ఎండు కొబ్బరిలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. అందువల్ల, మీరు ఎండు కొబ్బరిని తీసుకుంటే, అది మీ రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. దీని వల్ల మీరు ఎలాంటి వైరల్ ఇన్ఫెక్షన్‌ను చాలా వరకు నివారించవచ్చు. ఎండిన కొబ్బరిని తీసుకోవడం గుండెకు చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఎండు కొబ్బరిని రోజూ తీసుకుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే, ఎండు కొబ్బరి శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగ్గా ఉంచడంలో సహాయపడుతుంది. ఎందుకంటే ఇందులో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఎండు కొబ్బరిని ఎక్కువ పరిమాణంలో తీసుకోవడం వల్ల బరువు పెరుగుతారు. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు కొబ్బరిని ఎక్కువ మోతాదులో తినకూడదు. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎందుకంటే ఎండు కొబ్బరిలో చాలా పోషకాలు ఉంటాయి. అందువల్ల, మీరు దీనిని తీసుకుంటే, ఇది రొమ్ము క్యాన్సర్ మరియు ప్రోస్టేట్ క్యాన్సర్ కణాలు ఏర్పడకుండా నిరోధించవచ్చు. ఎండు కొబ్బరిని ఎక్కువ పరిమాణంలో తీసుకోవడం వల్ల కడుపు సంబంధిత సమస్యలు వస్తాయి. మీరు దానిని ఎక్కువగా తీసుకుంటే, వాంతులు, కడుపు నొప్పికి కారణం కావచ్చు. ఎండిన కొబ్బరిని అధికంగా తీసుకోవడం మధుమేహ రోగులకు మంచికాదంటున్నారు. ఎందుకంటే కొబ్బరిలో చాలా చక్కెర ఉంటుంది. కాబట్టి దీన్ని తీసుకోవడం వల్ల షుగర్ లెవల్స్ పెరుగుతాయి.



# కొవ్వే కదా అని లైట్ తీసుకోకండి.. తేడా కొడితే మీ పని అంతేనట.. బీకేర్‌ఫుల్..



కొలెస్ట్రాల్ సమస్య ఇప్పుడు ప్రతీ ఇంట్లో కూడా పట్టిపీడిస్తోంది. అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు ఈ సమస్యకు ప్రధాన కారణం.. బయటి ఆహారం ఎంత ఎక్కువగా తీసుకుంటే అంత చెడ్డ కొలెస్ట్రాల్ ఉంటుంది. ప్రతీరోజూ వ్యాయామం చేయకపోతే ప్రమాదం ఎక్కువ అవుతుంది. అయితే, మీ జీవక్రియ బాగా ఉంటే, కొలెస్ట్రాల్ స్థాయిల గురించి పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కానీ చెడు కొలెస్ట్రాల్ లెవెల్స్ ఒక్కసారిగా పెరిగితే ప్రమాదం కొనితెచ్చున్నట్లే.. చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరిగినప్పుడు, అది రక్తనాళాల్లో పేరుకుపోతుంది. దీని వల్ల రక్తనాళాలు ఇరుకుగా మారి రక్తప్రసరణకు ఆటంకం ఏర్పడుతుంది. ఇది రక్తపోటు, గుండె జబ్బులు ప్రమాదాన్ని పెంచుతుంది. అధిక కొలెస్ట్రాల్ గుండె జబ్బుల ప్రమాదాన్ని రెట్టింపు చేస్తుంది. చెడు కొలెస్ట్రాల్ అధిక స్థాయిలు ఏ సమయంలోనైనా గుండె సమస్యలకు దారితీస్తుంది. కానీ చాలా తక్కువ మందికి అధిక కొలెస్ట్రాల్, దాని ప్రభావాల గురించి తెలుసు.. అందుకే గుండెపోటు, పక్షవాతం లాంటి ప్రమాదకర వ్యాధులకు దూరంగా ఉండాలంటే.. కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గించుకోవాలి. అధిక కొలెస్ట్రాల్ లక్షణాలు: కొలెస్ట్రాల్ స్థాయి పెరిగినప్పుడు, హృదయ స్పందన రేటు పెరుగుతుంది. కొంచెం గట్టిగా నడిచినా, మెట్లు ఎక్కినా ఊపిరి పీల్చుకునేందుకు ఆయాసంతో ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఇలాంటి సమయంలో చాలా మందికి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. కళ్ల కింద ఉబ్బడం కొలెస్ట్రాల్ లక్షణం. కొన్నిసార్లు పసుపు రంగు మచ్చల్లాంటివి కళ్ళపై కనిపిస్తాయి. ఇది హై కొలెస్ట్రాల్ లక్షణం కూడా కొలెస్ట్రాల్ స్థాయి పెరిగితే శరీరంలో రక్త ప్రసరణకు ఆటంకం ఏర్పడుతుంది. ఒక్కసారిగా నరాలు మొద్దుబారిపోతాయి. ఆ సమయంలో కాళ్లకు చలనం కూడా అనిపించదు.. ఛాతీ నొప్పి, ఛాతీలో ఒత్తిడి, అసౌకర్యం కొలెస్ట్రాల్ పెరిగిన లక్షణాలు. ధమనులలో కొలెస్ట్రాల్ పేరుకుపోవడం వల్ల అడ్డంకులు ఏర్పడతాయి. దీనివల్ల గుండె జబ్బులు పెరుగుతాయి. కొలెస్ట్రాల్ వల్ల కూడా అధిక రక్తపోటు రావచ్చు. అధిక రక్త కొలెస్ట్రాల్ స్థాయిలు ధమనులపై ఒత్తిడిని కలిగిస్తాయి. దీని కారణంగా, రక్త ప్రసరణ చెదిరిపోతుంది.. రక్తపోటు పెరుగుతుంది. కొలెస్ట్రాల్ వల్ల దృష్టి మసకబారుతుంది. కళ్లు దెబ్బతింటాయి. అందుకే.. ఇలాంటి పరిస్థితిని తెచ్చుకోవద్దంటున్నారు ఆరోగ్య నిపుణులు.. కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకునే మార్గాలు.. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి తినడం, మద్యం త్రాగటం నియంత్రించాలి. వీధి ఆహారాన్ని తరచుగా తినవద్దు. నూనె, కొవ్వు రహిత ఆహారానికి దూరంగా ఉండాలి. కూరగాయలు, ధాన్యాలు, గింజలు, పండ్లు, చేపలు మొదలైన వాటిని ఎక్కువగా తినండి. తినడం, త్రాగడంతో పాటు, క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. తగినంత నిద్ర పొందండి, ఒత్తిడిని తగ్గించుకోండి. ప్రతి 3 నెలలకు రక్త పరీక్ష చేయడం ద్వారా కొలెస్ట్రాల్ స్థాయిలను తనిఖీ చేయండి. ఇవన్నీ కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచుతాయి..

### ఇంత చిన్న వెల్లుల్లి ఏం చేస్తుందనుకుంటే పొరపాటే..! ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఇలా తింటే..

# ఎన్నో రోగాలకు దివ్యౌషధం..!!

అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలిగించే ఆహార పదార్థాలలో వెల్లుల్లి ఒకటి. వెల్లుల్లిలో విటమిన్లు సి, కె, ఫోలేట్, మాంగనీస్, సెలీనియం, ఫైబర్, ఐరన్, కాల్షియం, ఫాస్పరస్, కాపర్, పొటాషియం వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. విటమిన్ సి, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే వెల్లుల్లి రసాన్ని ఉదయాన్నే పరగడుపున తాగితే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో వెల్లుల్లి రసం తాగితే ఎన్నో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చునని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. జీర్ణ సమస్యలు రాకుండా ఉండాలంటే వెల్లుల్లిని ఆహారంలో చేర్చుకోవడం మంచిది. వెల్లుల్లి రసం తాగడం వల్ల పొట్టలోని ఇన్ఫెక్షన్లు, గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు రాకుండా కాపాడుతుంది. జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది. ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలకు చెక్ పెడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో వెల్లుల్లి రసం తాగడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ కూడా అదుపులో ఉంటుంది. వెల్లుల్లిలోని అల్లిసిన్ దీనికి సహాయపడుతుంది. అధిక కొలెస్ట్రాల్ తో బాధపడేవారు ఉదయాన్నే బ్రేక్ ఫాస్ట్ సమయంలో వెల్లుల్లి రసం తాగాలి. ఇది చెడు కొలెస్ట్రాల్‌తో పోరాడి టాక్సిన్స్ ను బయటకు పంపిస్తుంది. వెల్లుల్లి రసం తాగడం వల్ల గుండె ఆరోగ్యానికి మంచిది. రోజూ వెల్లుల్లి రసం తీసుకుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె సంబంధిత వ్యాధులు దూరం అవుతాయి. ఇవి రక్తపోటును తగ్గించడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. వెల్లుల్లి శ్వాసకోశసమస్యలనుండికూడాఉపశమనంకలిగిస్తుంది.వెల్లుల్లిలోఉండే యాంటీబ్యాక్టీరియల్ భాగాలు దీనికి సహాయపడతాయి. ఉదయాన్నే వెల్లుల్లి రసాన్ని తాగడం వల్ల ఇన్ఫెక్షన్లు, వ్యాధులు దూరం అవుతాయి. ఇమ్యూనిటీ పెరుగుతుంది. వెల్లుల్లి కాలేయ ఆరోగ్యానికి కూడా మంచిది. కాలేయం, మూత్రపిండాలు, రక్తప్రవాహానికి అద్భుతమై డిటాక్స్ ఫైయర్ గా పనిచేస్తుంది. మెదడు పనితీరును రక్షిస్తుంది. జ్ఞాపకశక్తి, దృష్టి మెరుగుపరుస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే వెల్లుల్లిని తినడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్‌ల రిస్క్ తగ్గుతుంది. బరువు తగ్గడానికి వెల్లుల్లి రసాన్ని కూడా ఆహారంలో చేర్చుకోవచ్చు. శరీరంలోని అనవసరమైన క్యాలరీలను కరిగించడంలో ఇవి మేలు చేస్తాయి. వెల్లుల్లి రసం బరువును తగ్గించడంలో సహాయపడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు ఉండే వెల్లుల్లి రసం తాగడం వల్ల మెదడు ఆరోగ్యానికి కూడా మంచిది. విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే వెల్లుల్లి రసం తాగడం వల్ల చర్మ ఆరోగ్యానికి కూడా మంచిది. చర్మ ఆరోగ్యానికి కూడా వెల్లుల్లి తోడ్పడుతుంది. మొటిమలను, మంటను తగ్గిస్తుంది.



# ఫ్రిజ్‌లో ఉంచిన ఆహారాన్ని ఎన్ని గంటల తర్వాత తినకూడదు?



బిజీగా ఉన్న నగర జీవితంలో ఆకలితో ఉన్నప్పుడు తాజా ఆహారాన్ని తయారు చేయడం సాధ్యం కాదు. అయితే ఆహారం త్వరగా చెడిపోకుండా ఉండేందుకు, ఎక్కువ సేపు పాడైపోకుండా ఉండేందుకు ఆహారాన్ని తయారు చేసి ఫ్రిజ్‌లో పెట్టే వారు చాలా మందే ఉన్నారు. సమయాన్ని ఆదా చేయడానికి రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేస్తారు. రిఫ్రిజిరేటర్‌లో మిగిలిపోయిన వాటిని నిల్వ చేయడం ఉద్దేశ్యం ఆహారం వృథా కాకుండా నిరోధించడం లేదా సమయాన్ని ఆదా చేయడం. ఫ్రిజ్‌లో ఉంచిన ఆహారం పాడైపోకుండా కాపాడుతుంది. గడ్డకట్టడం ఉద్దేశ్యం ఏమిటంటే, కూరగాయలు, పండ్లు పాడవకుండా నిరోధించడం ద్వారా ఎక్కువ కాలం తాజాగా ఉంచడం. కానీ అన్ని ఆహారాలు ఎక్కువ కాలం ఉండవు. అందుకే రిఫ్రిజిరేటర్‌లో ఉంచిన ఆహారం, పండ్లు, కూరగాయలు ఎంత సమయం తర్వాత తినకూడదో తెలుసుకుందాం. రిఫ్రిజిరేటర్‌లో ఉంచిన వండిన అన్నం 1 రోజులోపు తినాలి. మీరు వండిన ఆహారాన్ని రిఫ్రిజిరేటర్‌లో ఉంచినట్లయితే అది తక్కువ సమయంలో దాని పోషక విలువలను కోల్పోతుంది. అయితే ఆయుర్వేదం ప్రకారం, అన్ని వండిన ఆహారం కేవలం 6 గంటల పాటు పోషకాహారాన్ని అందిస్తుంది. ఆ తర్వాత దానిలోని పోషకాలు కోల్పోతాయి. మీరు గోధుమ రోటీని రిఫ్రిజిరేటర్‌లో ఉంచినట్లయితే, అది రోటీని తయారు చేసిన 12 నుండి 14 గంటలలోపు తినాలి. అలా చేయకపోతే, అందులో ఉన్న పోషకాలు పోతాయి. ఎక్కువసేపు ఫ్రిజ్‌లో ఉంచిన బ్రెడ్‌ను తిన్నట్లయితే మీకు కడుపు నొప్పిని కూడా వస్తుంది మీరు మీ భోజనంలో మిగిలిపోయిన పప్పును చెడిపోకుండా ఉండటానికి మీరు ఫ్రిజ్‌లో ఉంచినట్లయితే, దానిని 2 రోజులలోపు తినండి. రిఫ్రిజిరేటర్‌లో నిల్వ ఉంచిన పప్పును 2 రోజుల తర్వాత తింటే, కడుపులో గ్యాస్ ఉత్పత్తి ప్రారంభమవుతుంది. చాలా సార్లు మనం ఫ్రిజ్‌లో ఒక వారం పాటు పండ్లు, కూరగాయలను నిల్వ చేస్తాము. అయితే ఎక్కువ కాలం పాటు ఫ్రిజ్‌లో ఉంచిన కూరగాయలు, పండ్లు వాటి పోషక విలువలను కోల్పోతాయి. వాటిని తినడం వల్ల మీకు మంచి కంటే హాని ఎక్కువ. కూరగాయలు, పండ్లు కోయకుండా 3 నుండి 4 రోజులు ఉంచవచ్చు. అంతకంటే ఎక్కువ రోజులు ఉంచకూడదని నిపుణులు సూచిస్తున్నారు. మీరు తరిగిన పండ్లను శీతలీకరించినట్లయితే, అది 6 గంటలలోపు తినాలి. లేకుంటే అది మీ అనారోగ్యానికి కారణమవుతుంది. బియ్యం, పప్పు, రోటీ లేదా రోటీ పిండి వంటి ఏదైనా రిఫ్రిజిరేటర్‌లో ఉంచిన తర్వాత అన్ని వస్తువులను పూర్తిగా పాత్రతో కప్పి, వండిన ఆహారాన్ని 24 గంటల్లోపు తినాలి.


# ఈ గింజాలు ఆరోగ్యానికి వరం కంటే ఎక్కువ..! రోజూ తింటే రోగాలు మాయం.. మెరిసే, అందమైన చర్మం మీ సొంతం..!!



జాక్‌ఫ్రూట్ లాగానే జాక్‌ఫ్రూట్ విత్తనాలను తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. జాక్‌ఫ్రూట్ గింజల్లో ఐరన్, కాల్షియం, కాపర్, పొటాషియం వంటి అంశాలు ఉంటాయి. ఇవి అనేక వ్యాధులను నయం చేయడంలో సహాయపడతాయి. జాక్‌ఫ్రూట్ గింజలలో రిబోఫ్లావిన్, థయామిన్ కూడా ఉన్నాయి. ఇవి కళ్ళు, చర్మం, జుట్టుకు మేలు చేస్తాయి. అనేక పోషకాలు పుష్కలంగా ఉన్న పనస గింజలు జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో సహాయపడతాయి. రక్తహీనతను అధిగమించడంలో జాక్‌ఫ్రూట్ గింజలు కూడా ప్రయోజనకరంగా పరిగణించబడతాయి. కావున, జాక్‌ఫ్రూట్ విత్తనాలను ఖచ్చితంగా తినండి. రక్తహీనతను అధిగమించడానికి జాక్‌ఫ్రూట్ విత్తనాలను తీసుకోవడం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే జాక్‌ఫ్రూట్ గింజలు ఇనుముకు మంచి మూలం. జాక్‌ఫ్రూట్ గింజలను తీసుకోవడం వల్ల శరీరంలో ఐరన్ పరిమాణం పెరుగుతుంది. ఇది రక్తహీనతను దూరం చేస్తుంది. జాక్‌ఫ్రూట్ గింజల్లో మంచి మొత్తంలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. జాక్‌ఫ్రూట్ గింజలను తీసుకోవడం కళ్ళకు చాలా ప్రయోజనకరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఎందుకంటే జాక్‌ఫ్రూట్ గింజల్లో విటమిన్ ఎ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అందువల్ల, కంటి చూపును మెరుగుపరచడానికి, మీరు తప్పనిసరిగా జాక్‌ఫ్రూట్ గింజలను తినాలి. రోగ నిరోధక శక్తిని పెంచడంలో జాక్‌ఫ్రూట్ విత్తనాలను తీసుకోవడం చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే జాక్‌ఫ్రూట్ సీడ్స్‌లో యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేసే విటమిన్ సి గుణాలు ఉంటాయి. దీని కారణంగా రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. బూస్ట్ జాక్‌ఫ్రూట్ గింజల్లో కార్బోహైడ్రేట్లు మరియు విటమిన్ బి కాంప్లెక్స్ ఉంటాయి. ఇవి మీ ఆహారాన్ని శక్తిగా మార్చడంలో మరియు ఆరోగ్యకరమైన జీవక్రియను పెంచడంలో సహాయపడతాయి. జాక్‌ఫ్రూట్ గింజలను తీసుకోవడం జీర్ణవ్యవస్థకు చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే జాక్‌ఫ్రూట్ గింజల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. జాక్‌ఫ్రూట్ గింజలను తీసుకోవడం ద్వారా మలబద్ధకం, కడుపు సంబంధిత సమస్యలు నయమవుతాయి.

# మధుమేహుల ఆరోగ్యంపై సబ్జా గింజల మ్యాజిక్..లాభాలు మామూలుగా లేవుగా!!

జీవనశైలి సరిగ్గా లేకపోతే, శరీరంలో అనేక వ్యాధులు రావడం ప్రారంభమవుతాయి. అలసట, అనారోగ్యం ఒక వ్యక్తిని ఒత్తిడికి గురి చేస్తుంది. చెడు ఆహారపు అలవాట్లు, అస్తవ్యస్థమైన జీవనశైలి కారణంగా అనేక రోగాలు ప్రజలను వెంటాడుతున్నాయి. ప్రస్తుతం చాలా మంది ప్రజలు మధుమేహం, మలబద్ధకం వంటి ఆరోగ్య సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు. మధుమేహం రావడం సర్వసాధారణం. నీరు, ఫైబర్ లేకపోవడం వల్ల మలబద్ధకం సమస్య ఏర్పడుతుంది. ఇటువంటి సమస్యలను తగ్గించడానికి లేదా ఉపశమనం పొందడానికి ఇంటి నివారణలు చక్కటి ఫలితాలను ఇస్తాయి. ఆయుర్వేదంలో చాలా ప్రయోజనకరంగా భావించే సబ్జా గింజలతో మధుమేహం, మలబద్ధకాన్ని ఎలా నివారించవచ్చో తెలుసుకుందాం.. మధుమేహం నయం కాదు. అయితే, కొన్ని ఇంటి చిట్కాలు, ఆయుర్వేద ఔషధాలు తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. సబ్జా విత్తనాల్లో ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉన్నాయి. మీరు తరచుగా మలబద్ధకంతో బాధపడుతుంటే, ప్రతిరోజూ సబ్జా గింజలను తినండి. ఇందులో పీచు పుష్కలంగా ఉండి మలబద్ధకాన్ని దూరం చేస్తుంది. మధుమేహంతో బాధపడేవారు సబ్జా గింజలను తీసుకోవచ్చు. వీటిని మీరు తాగే నీళ్లలో నానబెట్టుకుని తాగటం ఉత్తమం. ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగటం వల్ల ఫలితం ఉంటుంది. శరీరంలోని బ్లడ్ షుగర్ లెవెల్‌ను కంట్రోల్‌లో ఉంచడంలో సహాయపడుతుంది. తక్కువ నీరు త్రాగడం, సరైన జీవనశైలి కారణంగా యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ వస్తుంది. సబ్జా గింజలు వీలైనంత ఎక్కువ నీరు త్రాగడమే కాకుండా మూత్రనాళ ఇన్ఫెక్షన్లను కూడా నయం చేస్తాయి.



# దేవర మూవీ చూస్తూ ...అభిమాని హఠాన్మరణం

ఎన్టీఆర్ నటించిన 'దేవర' చిత్రం థియేటర్లలోకి రావడంతో అభిమానులు ఎంతో ఉత్సాహంగా తమ అభిమాన హీరో సినిమా చూసేందుకు థియేటర్ల బాట పట్టారు. అదే విధంగా ఓ అభిమాని కూడా ఎన్టీఆర్ సినిమా చూసేందుకు థియేటర్‌కు వెళ్లాడు. సినిమా చూస్తూ ఎంతో ఎంజాయ్ చేశాడు. ఈలలు, కేకలు వేస్తూ సందడి చేస్తూ ఒక్కసారి కూప్పకూలిపోయాడు. అనుహ్యంగా ఒక్కసారిగా జరిగిన ఓ ఘటనతో థియోటర్లోని ప్రేక్షకులు అవాక్కయ్యారు. ఈ ఘటన కడప జిల్లాలో చోటు చేసుకుంది. నగరంలోని అప్సర థియేటర్‌లో 'దేవర' చిత్రం విడుదల సందర్భంగా అపశృతి చోటు చేసుకుంది. సినిమా చూస్తున్న క్రమంలో ఓ అభిమాని కేకలు వేస్తూ ఒక్కసారిగా కుప్పకూలాడు. వెంటనే అతడిని హుటాహుటిన ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. వ్యక్తిని పరీక్షించిన వైద్యులు అప్పటికే అతడు మృతి చెందినట్లు ధృవీకరించారు. మృతుడు సీకే దీన్నే మండలం జమాల్ పల్లికి చెందిన మస్తాన్ వలిగా గుర్తించారు. ఎంతో ఉత్సాహంగా తమ అభిమాన హీరో జూనియర్ ఎన్టీఆర్ నటించిన 'దేవర' సినిమాను చూసేందుకు వచ్చిన అభిమాని ఇలా హఠాన్మరణం చెందడం అక్కడి వారిని తీవ్రంగా కలిచివేసింది. మస్తాన్ వలి మృతితో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.



# సుదర్శన్ థియేటర్ వద్ద హంగామా

## పటాకులు పేల్చడంతో దేవర కటౌట్ దగ్ధం

భారీ అంచనాల మధ్య ప్రపంచ వ్యాప్తంగా దేవర ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తెలుగు రాష్ట్రాల్లో గత రాత్రి ఒంటి గంటకు ప్రీమియర్ షోలు ప్రారంభమైన ఈ సినిమాకి ప్రేక్షకుల నుంచి మిక్స్‌డ్ రెస్పాన్స్ వస్తోంది. సాధారణంగా స్టార్ హీరోల సినిమా విడుదలైనప్పుడల్లా అభిమానులు థియేటర్ల వద్ద హంగామా చేస్తుంటారు. కానీ వారి మితిమీరిన ఉత్సాహం కొన్నిసార్లు థియేటర్లలో ప్రమాదాలకు దారి తీస్తుంది. ఇలాంటి ఘటనే హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సుదర్శన్ 35 ఎంఎం థియేటర్ వద్ద చోటుచేసుకుంది. దేవర' విడుదల సందర్భంగా థియేటర్ ఆవరణలో అభిమానులు సంబరాలు చేసుకుంటుండగా, ఎన్టీఆర్ కటౌట్‌కు మంటలు అంటుకుని దగ్ధం కావడంతో పాటు కొద్దిసేపటికే మంటలు చుట్టూ భారీగా చెలరేగాయి. అగ్నిమాపక సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడలేదు. కటౌట్‌పై ఉన్న పూలదండల మధ్య పటాకులు కాల్చడంతో మంటలు చెలరేగినట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.




# దేవర సినిమాను వీక్షించిన రాజమౌళి

అరవింద సమేత తరవాత దాదాపు ఆరేళ్లకు ఎన్టీఆర్ నటించిన దేవర సోలో మూవీ కావడంతో ఆయన అభిమానులు ఫుల్ ఖుష్‌లో ఉన్నారు. ఈనేపథ్యంలో సినిమాహాళ్ల వద్ద పండుగ వాతావరణం నెలకొంది. ఇదిలాఉండగా, తాజాగా ఈ చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు రాజమౌళి వీక్షించారు. కుటుంబసభ్యులతో కలిసి బాలానగర్‌లోని మైత్రీ విమల్ థియేటర్‌కు వచ్చిన ఆయన.. అక్కడి సినీప్రియులకు అభివాదం చేశారు. అనంతరం వారితో కలిసి సినిమా చూశారు. దీనికి సంబంధించిన పలు వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. నిర్మాత దిల్‌రాజు, దర్శకుడు అనిల్ రావిపూడి శ్రీరాములు థియేటర్‌లో సినిమా చూశారు. మరోవైపు, చెన్నైలోని ఓ థియేటర్‌లో ఫ్యాన్స్‌తో కలిసి చిత్ర సంగీత దర్శకుడు అనిరుధ్ సినిమా చూశారు. చిత్రంలోని ఫియర్ సాంగ్‌ను ఆలపించి.. ఫ్యాన్స్‌లో జోష్ నింపారు. ఎన్టీఆర్ – కొరటాల శివ కాంబినేషన్‌లో తెరకెక్కిన చిత్రం 'దేవర' యాక్షన్ థ్రిల్లర్ మూవీగా ఇది రూపుదిద్దు కుంది. దేవర, వర అనే పాత్రల్లో ఎన్టీఆర్ నటించారు. శ్రీదేవి కుమార్తె జాన్వీకపూర్ ఈ చిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. సైఫ్ అలీఖాన్ కీలకపాత్ర పోషించారు. అనిరుధ్ స్వరాలు అందించారు. ఎన్టీఆర్ యాక్టింగ్‌కు సినీప్రియులు ఫిదా అవుతున్నారు. అనిరుధ్ మ్యూజిక్, సినిమాటోగ్రఫీ అద్భుతంగా ఉన్నాయని పలువురు కామెంట్స్ చేస్తున్నారు.




# ఓటిటిలోకి వచ్చేసిన భలే ఉన్నాడే మూవీ

ఇటీవల పురుషోత్తముడు, తిరగబడరా సామి అంటూ వరుస చిత్రాలతో పలకరించిన రాజ్ తరుణ్ తాజాగా నటించిన భలే ఉన్నాడే సినిమా పక్షం రోజులకే డిజిటల్ స్ట్రీమింగ్‌కు రెడీ అయింది. సెప్టెంబర్ 13న థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా మంచి పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. గీత సుబ్రహ్మణ్యం' సిరీస్‌తో ట్రెండ్ సృష్టించిన దర్శకుడు శివ సాయి వర్ధన్ ఈ మూవీతో వెండితెరకు పరిచయమయ్యాడు. మనీషా కందుకూర్ హీరోయిన్‌గా నటించగా అభిరామి, హైపర్ ఆది, సింగీతం శ్రీనివాసరావు, లీలా శాంసన్, గోపరాజు రమణ వంటి నటులు కీలక పాత్రల్లో నటించారు. కథ విషయానికి వస్తే.. రాధ (రాజ్‌తరుణ్) వైజాగ్‌లోని ఓ మధ్యతరగతి కుర్రాడు. శారీ డ్రేపర్ (ఫంక్షన్‌లో అమ్మాయిలకు చీర కట్టే వృత్తి) పని చేస్తుంటాడు. తల్లి గౌరి( అభిరామి) బ్యాంక్ ఉద్యోగి. కృష్ణ (మనీషా కంద్కూరు) మోడ్రన్ గర్ల్. ప్రేమ, పెళ్లి విషయాల్లో కొన్ని ఆలోచనలతో ఉంటుంది. అయితే రాధను చూడకుండా, ఎవరో తెలియకుండానే శారీ డ్రేపర్‌గా ఉన్న పరిచయంతో రాధతో ప్రేమలో పడుతుంది. తర్వాత రాధ కూడా ప్రేమలో పడతాడు. ఓ సమయంలో కృష్ణ అవకాశమిచ్చినా రాధ హద్దు మీరకుండా పద్ధతిగా ఉంటాడు. కొంత కాలానికి పెద్దల అంగీకారంతో వీళ్లిద్దరూ పెళ్లికి సిద్ధమై నిశ్చితార్థం జరుగుతున్న సమయంలో కృష్ణ స్నేహితురాలు ఆమెకు ఓ విషయం చెబుతుంది. దీంతో కృష్ణకు రాధ వ్యక్తిత్వంపై అనుమానం ఏర్పడి రాధ సంసారానికి పనికొస్తాడా లేదా అని పరీక్షించడానికి ప్రయత్నం చేస్తుంది. తర్వాత ఏమైంది. పీటల దాకా వచ్చిన పెళ్లి ఎందుకు ఆగింది అనేది మిగతా కథ.



# రకుల్ హిందీ షూటింగ్ రద్దు

కెరటం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది ఢిల్లీ భామ రకుల్ ప్రీత్ సింగ్. హీరోయిన్‌గా వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ సినిమాతో టాలీవుడ్‌లో మంచి బ్రేక్ అందుకుంది. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూ వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా కొనసాగిన ఈ భామ తెలుగు సినిమాలో కనిపించక చాలా కాలమే అవుతుంది. ప్రస్తుతం హిందీ ప్రాజెక్టులపైనే ఫోకస్ పెట్టింది. ఈ భామ అజయ్ దేవ్‌గన్, టబు ప్రధాన పాత్రలు పోషిస్తున్న దే దే ప్యార్ దే 2లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్ర షూటింగ్ కొన్ని రోజులుగా పాటియాలో జరుగుతుంది. అయితే అనుకోకుండా సినిమా షూటింగ్ రద్దయినట్టు ఓ వార్త బయటకు వచ్చింది. తాజా టాక్ ప్రకారం మూడీ డైరెక్టర్ అన్షుల్ శర్మ అస్వస్థతకు లోనవడంతో రెండు రోజులపాటు చిత్రీకరణ నిలిపేసినట్టు తెలుస్తోంది. అన్షుల్ వర్మ డెంగ్యూ అని నిర్ధారణ కాగా.. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నాడని బీటౌన్ సర్కిల్ సమాచారం. అన్షుల్ శర్మ ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా సినిమా మరో నెలపాటు వాయిదా వేసినట్టు తెలుస్తోంది. దే దే ప్యార్ దే 2 షూటింగ్ మళ్లీ నవంబర్‌లో మొదలు కానున్నట్టు ఇన్‌సైడ్ టాక్. రకుల్ ప్రీత్ సింగ్ వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న ఇండియన్ 3 పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది.

# దేవర విడుదలతో ఎన్టీఆర్ జోష్

## అభిమానులకు ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు

ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వం వహించిన చిత్రం 'దేవర'. జాన్వీకపూర్, సైఫ్అలీఖాన్ కీలక పాత్రలు పోషించారు. ఎన్నో అంచనాల మధ్య ఈ చిత్రం శుక్రవారం విడుదలైంది. ఈనేపథ్యంలోనే 'దేవర' రిలీజ్‌ను పురస్కరించుకొని సినీ ప్రియులు, అభిమానులను ఉద్దేశించి ఎక్స్ (ట్విటర్) వేదికగా ఎన్టీఆర్ పోస్ట్ పెట్టారు. తాను ఎంతోకాలం నుంచి ఎదురుచూస్తున్న రోజు వచ్చిందని పేర్కొన్నారు. అభిమానులు చూపించే ప్రేమకు ఎప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు. మా సినిమాపై మీరు చూపిస్తోన్న అభిమానాన్ని చూసి చాలా సంతోషంగా ఉంది. అద్భుతమైన డ్రామా, భావోద్వేగాలతో 'దేవర' తీర్చిదిద్దినందుకు థ్యాంక్యూ కొరటాల శివ. మై బ్రదర్ అనిరుధ్.. నీ మ్యూజిక్‌తో మా ప్రపంచానికి ప్రాణం పోశావు. ఈ చిత్రానికి బలమైన సపోర్ట్‌గా నిలిచిన మా నిర్మాతలు మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె, అద్భుతంగా వర్క్ చేసిన సినిమాటోగ్రాఫర్ రత్నవేలు, సాబు సిరిల్‌తోపాటు టెక్నీషియన్స్ అందరికీ కృతజ్ఞతలు. నా అభిమానుల వేడుకలు చూసి నా మనసు నిండింది. మీ ప్రేమాభిమానాలకు నేను ఎప్పుడూ రుణపడి ఉంటా. నాలానే మీరూ ఈ చిత్రాన్ని ఎంజాయ్ చేయడం చూస్తుంటే సంతోషంగా ఉంది. మీకు మరెంతో వినోదాన్ని అందిస్తానని మాటిస్తున్నా అని ఎన్టీఆర్ పేర్కొన్నారు.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com